

నేటి దినపత్రిక సూర్య



www.suryaa.com | సంపుటి 11 | సంచిక 138

శుక్రవారం | 16 మార్చి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : చతుర్దశి సా.5.40, శతభిషం రా.6.21, వర్జ్యం రా.1.03 నుంచి 2.44 వరకు,
రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు, సూర్యోదయం : ఉ.6.27 గం; సూర్యాస్తమయం: సా. 6.23 గం.

దినకరన్ కొత్త పార్టీ ఏఎంఎంకే



- 'అమ్మ మక్కళ్ మున్నేట్ర కళగం'గా నామకరణం
- రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తా
- ఇకపై రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా ఏఎంఎంకేదే విజయం
- మీడియాతో దినకరన్

వివరాలు 11లో

నగర రోడ్లపై 70 కి.మీ.



- వేగ పరిమితిని పెంచిన కేంద్ర ప్రభుత్వం
- రోడ్ల నాణ్యత బాగున్నందునే
- 50 కిమీ వేగం నుంచి 70 కిమీ వేగానికి పెంపు
- సంతకం చేసిన నితిన్ గడ్కరీ
- రాష్ట్రాలు సవరించుకోవచ్చని వెల్లడి

వివరాలు 11లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



జనాకర్షకం

అన్ని వర్గాలకు ఈటెల రాజేందర్ సమన్యాయం

- బడ్జెట్ మొత్తం రూ. లక్షా 74 వేల 453 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.లక్షా 25 వేల 454 కోట్లు
- క్యాపిటల్ వ్యయం రూ. 33 వేల 369 కోట్లు
- రాష్ట్ర ఆదాయం రూ.73వేల 751 కోట్లు
- కేంద్రం నుంచి వచ్చే ఆదాయం రూ. 29 వేల 41 కోట్లు
- రెవెన్యూ మిగులు రూ.5,520 కోట్లు

- బడ్జెట్ రూ.1,74,453 కోట్లు
- సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట
- వ్యవసాయ అనుబంధానికి భారీ కేటాయింపు
- ప్రతి ఇంటికి సంక్షేమం
- ప్రతి ముఖంలో సంతోషం మా లక్ష్యం
- కొత్తగా మూడు పథకాలు ప్రారంభం
- రైతు పెట్టుబడి, రైతు 'బీమా', బోదకాలు వ్యాధిగ్రస్థులకు నెలకు రూ.వెయ్యి పింఛన్
- నాలుగేళ్ల అభివృద్ధిపై ఏకరవు
- పట్టణ, స్థానిక సంస్థలకు ప్రోత్సాహక నిధులు
- వరుసగా ఐదోసారి ఈటెల బడ్జెట్
- తయారీ రంగంలో వృద్ధి రేటు 7.5 శాతం
- గత ఏడాది తలసరి ఆదాయం రూ.1,75,534
- రైతుల పెట్టుబడి సాయానికి రూ.12 వేల కోట్లు
- రైతుల బీమా కోసం రూ.500 కోట్లు
- వ్యవసాయ యాంత్రీకరణకు రూ.522 కోట్లు
- కోల్డ్ స్టోరేజీ, లింకేజీలకు రూ.132 కోట్లు
- నీటి పారుదల రంగానికి రూ.25 వేల కోట్లు మిషన్ భగీరథకు రూ.1,801 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ. 5,650 కోట్లు
- విద్యా శాఖకు రూ.10,830 కోట్లు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణా ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధికి భారీ ఎత్తున బడ్జెట్‌లో కేటాయింపులు నెరిపింది. ఈ బడ్జెట్లో సంక్షేమ రంగంతో పాటు వ్యవసాయ, విద్య, ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేశారు. గురుకులాలకు అత్యధికంగా నిధులు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమం కోసం భారీగా నిధులు కేటాయించి.. అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని ఈటల స్పష్టం చేశారు. గర్భిణీల సంక్షేమంతో పాటు మహిళా శిశు సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించారు. ముఖ్యంగా వ్యవసాయానుబంధ పరిశ్రమ, మరో పక్క నిరుపేదల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసింది. పేద, బలహీన వర్గాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా ఐదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2018-19ని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ ఇక శాసన మండలిలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ రూ.1,74,453 కోట్లు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని సభలో మంత్రి ఈటల చదివి వినిపించారు. బడ్జెట్ ప్రసంగం పాఠం మొత్తం ఒక గంట 20 నిమిషాల



పాటు కొనసాగింది. ఆర్థిక మంత్రి ఈటల.. ఐదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సీఎం కేసీఆర్ సర్కార్ ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి చివరి బడ్జెట్ ఇదే. ఇది ఎన్నికల బడ్జెట్ కాదని.. ప్రజాకర్షక బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. మా పాలన స్వర్ణయుగం. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో ఎన్నో మైళ్లు ప్రయాణించాం. అణిగారిన స్థితిలో నుంచి అభివృద్ధి వైపు సాగుతున్నాం. నూతన పారిశ్రామిక విధానంతో తయారీ రంగం 6.4శాతం వృద్ధి చెందుతుంది. విద్యుత్ రంగంలో వృద్ధి వల్ల వ్యవసాయం సాగు పెరిగింది. దేశ, విదేశాలకు ఎగుమతి చేసేందుకు మాంస శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణ

మిగతా 6లో



తెలంగాణ రాష్ట్రానికి ఉన్న ఆదాయ వనరులను, రాష్ట్రానికి ఉన్న అవసరాలు, ప్రభుత్వ లక్ష్యాలకు మధ్య పూర్తి సమన్వయం కుదురుస్తూ బడ్జెట్ రూపొందించారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రశంసించారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి ఉపయోగపడేలా ఉందన్నారు.



టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం అబద్దాల పుట్ట అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. ఎన్నికల కోసం ప్రజల్ని మభ్యపెట్టే విధంగా ఉందని అన్నారు. ఈ బడ్జెట్‌లో ఎలాంటి జీవం, సారం లేదన్నారు. అంచనాలకు, కేటాయింపులకు అసలు పొంతనే లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పుడు లెక్కలు, మాయ మాటలతో కూడిన బడ్జెట్ ద్వారా మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్‌నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి విమర్శించారు. కావలిసిన వారికి, కమిషన్‌లు ఇచ్చేవారికే ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించారని ఆరోపించారు.

వెనక్కి తగ్గని విపక్షాలు



- వెనక్కి తగ్గని టీడీపీ, ఇతర పార్టీలు
- పార్లమెంటు ఉభయ సభల స్తంభన
- తొమ్మిదో రోజూ లోక్ సభ వాయిదా
- ప్రత్యేక హోదా కోసం టీడీపీ, వైసీపీ సభ్యుల పట్టు
- వెల్‌లోకి వచ్చి నినాదాలు
- చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్న ప్రభుత్వం
- పట్టించుకోని ప్రతిపక్షాలు
- లోక్ సభ నేటికి వాయిదా

6లో

నేడు కేంద్రంపై అవిశ్వాసం

తీర్మానానికి నోటీసు ఇచ్చిన వైసీపీ


టీడీపీ నుంచి అనూహ్య మద్దతు



- మోడీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చిన వైసీపీ
- నేడే అవిశ్వాస తీర్మానం
- లోక్ సభ జనరల్ సెక్రటరీకి నోటీసు ఇచ్చిన వైసీపీ
- కేంద్రం అవిశ్వాసాన్ని ఎదుర్కోవాల్సిందేనన్న వైవీ సుబ్బారెడ్డి
- పార్లమెంట్ భవనంపైకి ఎక్కి ప్లకార్డులు ప్రదర్శించిన విజయసాయి రెడ్డి
- పార్లమెంటు ఆవరణలో కొనసాగిన వైసీపీ ఎంపీల నిరసన
- ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్




హైదరాబాద్, మేజర్‌న్యూస్ః వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై వైసీపీ ఎంపీలతో లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం పెట్టించారు. ఇదే విషయాన్ని ట్విటర్ ద్వారా వైఎస్ జగన్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం పెట్టింది. ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం ప్రత్యేక హోదా సాధించేందుకు పోరాటం కొనసాగిస్తామని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. అవిశ్వాస తీర్మానం కోసం ఇచ్చిన నోటీసును కూడా ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు కూడగట్టేందుకు ఆయన స్వయంగా లేఖలు కూడా రాశారు. ఈ లేఖలను వైసీపీ ఎంపీలు ఢిల్లీలో పలు రాజకీయ పార్టీల నాయకులను కలిసి అందజేశారు. ప్రత్యేక హోదా సాధన కోసం తమతో కలిసి రావాలని వివిధ రాజకీయ పార్టీలకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామంటూ హామీ ఇచ్చి, ఆ తరువాత ఆ హామీని తుంగలో తొక్కిన మోడీ ప్రభుత్వంపై వైసీపీ అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చింది. ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి లోక్ సభ జనరల్ సెక్రటరీని కలసి



నోటీసులను అందజేశారు. ఏపీకి స్పెషల్ స్టేటస్ ఇస్తామని పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం మాట ఇచ్చిందని, ఆ తరువాత హామీని విస్మరించిందని నోటీసులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, తమ అవిశ్వాస తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సిందేనని అన్నారు. వాస్తవానికి అవిశ్వాస తీర్మానాన్ని ఈ నెల 21న పెట్టాలని గతంలో వైసీపీ భావించింది. అయితే, వ్యూహాత్మకంగా ఆ తేదీని ముందుకు తీసుకువచ్చారు. అవిశ్వాస తీర్మానం విషయంలో టీడీపీ స్పందన కోసమే 21ని నిర్ణయించినట్టు ఇంతకు ముందు వైసీపీ అధినేత జగన్ చెప్పారు. తాజాగా, వైసీపీ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా నిర్ణయించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మద్దతు ఇద్దామని పార్టీ నేతలకు ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్

మిగతా 6లో

సినిమాలతో మార్చలేము



- సినిమాల ద్వారా ఎంత చెప్పినా జనం మారరు
- ప్రజల్లో మార్పు సహజంగా రావాలి
- మార్పు జరగాలంటే ఆలోచన ఉండాలి
- ఓట్ల ద్వారా అడిగేది సామాజిక మార్పు
- కావాలని తప్పు చేయను
- ఎన్నారైలతో పవన్‌కల్యాణ్ సమావేశం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నారైలను జనసేన పార్టీకి నిధుల బ్యాంక్‌గా చూడబోమని, పార్టీ నెట్‌వర్కింగ్‌లో, ఏపీ అభివృద్ధికి ఎన్నారైల సహాయం ఎంతో అవసరమని సినీ నటుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన ప్రవాస తెలుగువారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 1977లో విధించిన అత్యవసర పరిస్థితి నాపై చాలా ప్రభావాన్ని చూపించింది. లోక్ నాయక్ జయ ప్రకాష్ నారాయణ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయన చేసిన పోరాటం నాపై ప్రభావాన్ని చూపించింది. ఆ స్ఫూర్తితోనే సత్యాగ్రాహి అనే సినిమా తీద్దామనుకున్నా. డబ్బులు పెట్టి రెండున్నర గంటలు ఆడే సినిమా తీస్తాం. మరి అది సమాజంపై ప్రభావం చూపిస్తుందా? అని నాకు నేనే ప్రశ్నించుకున్నా. సినిమాల ద్వారా ఎంత చెప్పినా జనం మారరు. మహా అయితే ఆ ప్రభావం ఒకరోజు ఉంటుందేమో. ఆ తర్వాత ఎవరైనా ప్రజా క్షేత్రంలోకి వచ్చి పనిచేయకుండా వారి వ్యక్తిగత జీవితాలను త్యాగం చేయకుండా

మిగతా 6లో

అంతా ఇంతే!



ఇదే సార్ మనకు డబుల్ ఓట్లు కురిపించే పథకం

బాబుది మోసపూరిత వైఖరి

- నాలుగేళ్లుగా ప్రత్యేక హోదా రాకుండా చేశారు
- ఇప్పుడు ప్రజలను మళ్లీ మోసగించడానికి చంద్రబాబు సిద్ధం
- అసెంబ్లీలో చంద్రబాబు మొసలి కన్నీరు
- అప్పుడే రాజీనామాలు చేసి ఉంటే ప్రయోజనం ఉండేది
- 1500 కిలో మీటర్లు దాటిన జగన్ పాదయాత్ర
- లక్ష్యంలో సగం దూరాన్ని దాటేసిన జగన్
- ప్రత్యేకంగా కేక్ కట్ చేయించిన పార్టీ శ్రేణులు
- జగన్ పాదయాత్ర 103వ రోజున వెల్లువెత్తిన వైసీపీ అభిమానులు, ప్రజలు



పొన్నూరు: ప్రజాసంకల్ప యాత్ర పేరిట విపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్ర గురువారం నాటికి 113వ రోజుకు చేరింది. ఆయన నిర్వహిస్తున్న పాదయాత్ర గుంటూరు జిల్లాలోని పొన్నూరు నియోజకవర్గంలో జరుగుతోంది. పొన్నూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జగన్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా అంశంలో చంద్రబాబు నాయుడు మోసపూరిత వైఖరిని అవలంభిస్తున్నారని అన్నారు. నాలుగేళ్లుగా ప్రత్యేకహోదా రాకుండా చేసి, ఇప్పుడు ప్రజలను మళ్లీ మోసగించడానికి చంద్రబాబు నాయుడు కొత్త నాటకానికి తెరతీశారని జగన్ అన్నారు. అసెంబ్లీలో చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. ఏపీకి ప్రత్యేకహోదా ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం 2016లోనే చెప్పిందని, అప్పుడే రాజీనామాలు చేసి ఉంటే ప్రయోజనం ఉండేదని జగన్ అన్నారు. కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర 1,500 కిలోమీటర్ల మైలురాయిని దాటేసింది. మొత్తం మూడు వేల కిలోమీటర్ల సుదీర్ఘ లక్ష్యంతో చేపట్టిన ఈ పాదయాత్రలో జగన్ దాదాపు సగం దూరాన్ని దాటేసినట్టు

మిగతా 6లో

కేసీఆర్‌ను గద్దె దించుతాం

- తెలంగాణ సమాజమంటే గిట్టని సీఎం కేసీఆర్
- గజ్వేల్‌లో పర్యటించినందుకు నాపై కక్ష కట్టారు
- దానికి కారణమే బహిష్కరణ అన్న కోమటిరెడ్డి
- పార్టీ మారాలంటూ ఒత్తిళ్లు తెచ్చిన టీఆర్ఎస్ నేతలు
- మారనన్నందుకే ఈ బహిష్కరణ వేటు
- చివరి వరకూ కాంగ్రెస్‌లోనే కొనసాగుతానన్న సంపత్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః టీఆర్ ఎస్ సర్కార్‌ను గద్దె దింపే వరకు తమ పోరాటం ఆగదని, ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, కొమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు అన్నారు. అకారణంగా తమ శాసనసభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటు, అసెంబ్లీ నుంచి 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గాంధీభవన్‌లో కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్‌లు చేపట్టిన 48 గంటల ప్రజాస్వామ్య పరిరక్షన నిరాహార దీక్ష గురువారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు

మిగతా 6లో

వైద్య రంగం అభివృద్ధికి రూ.7,375కోట్లు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన అనంతరం సమగ్ర ప్రణాళికతో వ్యవహరించడం వల్ల ప్రజారోగ్య వ్యవస్థ ఎంతో మెరుగపడిందని ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో రూ.7,375కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి తెలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను విస్తృత పరచడానికి, సౌకర్యాలను మెరుగుపర్చడానికి అనేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గతంలో ప్రభుత్వ వైద్యశాలల మీద తీవ్రమైన నిర్లక్ష్యం చూపించడంతో ప్రజలు వాటిపై నమ్మకం కోల్పోయారని చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వైద్యం మీద ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్దరించే విధంగా కృషి చేసిందని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వరకు అన్ని ప్రభుత్వ వైద్య శాలలకు నేరుగా నిధులు అందిస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రులల్లో బెడ్ల సంఖ్యను బట్టి నిధులను కేటాయించి, నేరుగా ఆసుపత్రులకే విడుదల చేస్తున్నదని చెప్పారు. మందుల కొనుగోలుకు నిధులను రెట్టింపు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 ప్రభుత్వ ఆసుపత్రులల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి, ఉచితంగా డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అలాగే 22 ప్రభుత్వ ఆసుపత్రులల్లో ఐసీయూలు, 12 చోట్ల క్యాన్సర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ మోటార్ సైకిల్ సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రంలో నిరుపేద గర్భిణీ స్త్రీలు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమ్మ ఒడి అనే పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక సదుపాయాలున్న 102 వాహనం వారికి సేవలందిస్తున్నట్లు చెప్పారు. గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం రూ.561కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. కేసీఆర్ కిట్ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి ఈటెల చెప్పారు.



బడ్జెట్ హైలైట్స్



- బడ్జెట్ మొత్తం రూ.లక్షా 74వేల 453కోట్లు...
- రెవిన్యూ వ్యయం రూ.లక్షా 25వేల 454కోట్లు
- క్యాపిటల్ వ్యయం రూ.33వేల 369కోట్లు
- రాష్ట్ర ఆదాయం రూ.73వేల 751కోట్లు
- కేంద్రం నుంచి వచ్చే ఆదాయం రూ.29వేల 41కోట్లు
- రెవిన్యూ మిగులు రూ.5,520కోట్లు
- ఈ ఏడాది వృద్ధి రేటు 10.4గా ఉంటుందని అంచానా
- తయారీ రంగంలో వృద్ధి రేటు 7.5శాతం
- గత ఏడాది తలసరి ఆదాయం రూ.1,75,534

వ్యవసాయం



రైతుపెట్టుబడి సాయం 2018-19 నుంచి ప్రారంభం. ఎకరానికి రూ.8000 పెట్టుబడి సాయం

- రైతు సమన్వయ సమితీల ఏర్పాటు
- 100 రోజుల్లోనే భూరికార్డుల ప్రక్షాళన పూర్తి
- త్వరలో ధరణి వెబ్‌సైట్ ఆవిష్కరణ
- రైతుల పెట్టుబడి సాయానికి రూ.12వేల కోట్లు
- రైతులబీమాకోసం రూ.500కోట్లు
- వ్యవసాయ యాంత్రీకరణకు రూ.522కోట్లు
- కోల్డ్ స్టోరేజీ, లింకేజీలకు రూ.132కోట్లు
- బిందు, తుంపర సేద్యానికి రూ.150కోట్లు
- పాలీ గ్రీన్ హౌస్‌కు రూ.120కోట్లు

నీటిపారుదల/విద్యుత్ రంగం



- నీటి పారుదల రంగానికి రూ.25వేల కోట్లు
- మిషన్ భగీరథకు రూ.1,801కోట్లు
- విద్యుత్‌శాఖకు రూ.5,650కోట్లు
- విద్యుత్ రంగంలో అనూహ్య ప్రగతి సాధించాం
- గత జనవరి నుంచి 24గంటల విద్యుత్ ఇస్తున్నాం

విద్యారంగం



- విద్యాశాఖకు రూ.10,830కోట్లు
- గురుకుల పాఠశాలలకు రూ.2,828కోట్లు
- ఇప్పటి వరకు 80,048 ఉద్యోగాలను భర్తీ చేశాం
- 27,588 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

సంక్షేమ రంగం



- మహిళా శిశు సంక్షేమానికి రూ.1,799కోట్లు
- షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ పథకాలకు రూ.1450కోట్లు
- డబుల్ బెడ్ రూం.ఇళ్లకు రూ.2,643కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.2,946కోట్లు
- ఆసరా పెన్షన్లకు రూ.5000కోట్లు
- ఎస్సీల అభివృద్ధికి రూ.16వేల 753కోట్లు
- ఎస్టీలకు రూ.9000కోట్లు
- దళితులకు భూపంపిణీకి రూ.1,469కోట్లు
- మైనార్టీల సంక్షేమానికి రూ.2000కోట్లు
- రజకుల ఫెడరేషన్‌కు రూ.200కోట్లు
- నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.250కోట్లు
- బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.100కోట్లు
- జర్నలిస్టుల సంక్షేమానికి రూ.75 కోట్లు
- న్యాయవాదుల సంక్షేమానికి రూ.100కోట్లు



- బీసీ సంక్షేమానికి రూ.5,920 కోట్లు
- ఎస్సీల సంక్షేమానికి రూ.12,603కోట్లు
- ఎస్టీల సంక్షేమానికి రూ.8,063 కోట్లు
- గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం రూ.561కోట్లు
- ఎంబీసీ సంక్షేమానికి రూ.1000కోట్లు

బీసీ సబ్-ప్లాన్ హుష్ కాక్

• కేసీఆర్ మాటలు నీటి మూటలేనా? • 5వ వార్షిక బడ్జెట్‌లోనూ బీసీల ఉప ప్రణాళిక పై ఊసెత్తని ప్రభుత్వం • ఎన్నికలకు ముందే గులాబీ దళపతి ఇచ్చిన హామీ • నాలుగేళ్లు గడిచినా ఆచరణకు నోచుకోని వైనం • బీసీల సంక్షేమానికి అర కొర నిధులే కేటాయింపు • ఎస్సీల ప్రగతి నిధికి రూ. 16,453 కోట్లు... సంక్షేమ కోసం రూ. 12,709 కోట్లు • ఎస్టీల ప్రగతి నిధికి రూ. 9,693 కోట్లు... సంక్షేమానికి రూ. 8,063 కోట్లు • మైనారిటీల సంక్షేమానికి రూ.2000 కోట్లు కేటాయింపు • గత ఏడాది బీసీల సంక్షేమానికి కేటాయించింది రూ.5,070కోట్లే • రూ.1,75,534 కోట్ల బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.5,920కోట్లేనా? • ఎంబీసీలకు గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.1000 కోట్లే ఖర్చు చేయని ప్రభుత్వం • ఈ బడ్జెట్‌లోనూ మరో వెయ్యి కోట్లు నిధుల కేటాయింపులు • ప్రభుత్వ తీరుపై బీసీల కన్నెర్ర





హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5వ వార్షిక బడ్జెట్‌లోనూ.. బీసీల సబ్-ప్లాన్‌కు మొండిచేయి చూపింది. ఈ పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌లో తమ సామాజిక వర్గానికి న్యాయం దక్కుతుందని ఆశించిన బడుగులకు చివరకు నిరాశే మిగిలింది. బీసీ సబ్-ప్లాన్‌తోనే వారి సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని.. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీల అభివృద్ధికి అత్యధిక నిధులతో ఉప ప్రణాళిక ఏర్పాటు చేస్తామని గులాబీ దళపతి కేసీఆర్ హామీ ఇచ్చి దాదాపు నాలుగేళ్లు గడుస్తున్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గత నాలుగు వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లోనూ జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు లేవని బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం.. అదే తరహాలో బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో ఎందుకు కేటాయింపులు లేవని ప్రశ్నిస్తున్నారు. జనాభాలో అత్యధిక శాతం గల బీసీలకు గత ఏడాది ప్రవేశపెట్టిన రూ.1,54,734 కోట్ల బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.5070 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.1,75,534 కోట్లలో బీసీల సంక్షేమానికి రూ.5,920కోట్లు మాత్రమే కేటాయించింది. బీసీల సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో అదనంగా రూ.850కోట్లు పెంచి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. అలాగే ఎంబీసీల అభివృద్ధికి గత బడ్జెట్‌లో రూ.1000కోట్లు కేటాయించినా...అందులో ఇప్పటి వరకు ఒక్క పైసా ఖర్చు చేయలేదు. ఈ బడ్జెట్‌లోనూ ఎంబీసీలకు మరో రూ.1000కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఎంబీసీలలో ఏ ఏ కులాలు ఉన్నాయో.. ఇంతవరకు ప్రభుత్వం స్పష్టం చేయలేదు. దీంతో అత్యంత వెనుకబడిన వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. రాష్ట్రంలోని12 బీసీ కుల ఫెడరేషన్లలో నాయీబ్రాహ్మణులకు రూ.250కోట్లు, రజక ఫెడరేషన్‌కు రూ.200కోట్లు కేటాయించిన ప్రభుత్వం మిగిలిన ఫెడరేషన్లకూ ఒక్క పైసా కేటాయించలేదు. గత బడ్జెట్ కేటాయింపుల్లోనూ రజక, నాయీ ఫెడరేషన్లకు కేటాయించిన నిధులను సైతం పూర్తిస్థాయిలో ఖర్చు చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. అలాగే విశ్వకర్మ, వడ్డెర, మేదర ఫెడరేషన్లకు చేయూత నిస్తామన్న ప్రభుత్వం.. బడ్జెట్‌లో కేటాయింపుల్లో మొండిచేయి చూపింది. ఎస్సీల ప్రగతి నిధికి రూ. 16,453 కోట్లు కేటాయించిన ప్రభుత్వం..వారి సంక్షేమ కోసం మరో రూ. 12,709 కోట్లు కేటాయించింది. అలాగే ఎస్టీల ప్రగతి నిధికి రూ. 9,693 కోట్లు, సంక్షేమం కోసం రూ. 8,063 కోట్లు కేటాయించింది. దళితులకు భూపంపిణీ కోసం రూ. 1,469 కోట్లు ప్రతిపాదించింది. మైనారిటీ సంక్షేమానికి రూ.2000కోట్లు కేటాయించింది. బీసీ కులాల అభివృద్ధే ద్యేయంగా చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, ఆచరణలో అందుకు భిన్నంగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పేదల అభివృద్ధికి 'దిక్సూచి' బడ్జెట్!

• ఆ వర్గ బిడ్డగా బీసీల ఉన్నతికి ఆలోచన
• పేదప్రజల పక్షపాతి సర్కార్
• ఓట్లు, ఎన్నికలకోసం బడ్జెట్ పెట్టలె
• ప్రజాభివృద్ధికి ప్రాధాన్యత
• కేంద్ర నిధులపై పెదవి విరుపు
• ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర బడ్జెట్‌పై ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని, బడ్జెట్‌లో ప్రతి వర్గానికి 'వాటా'గా కేటాయింపులు జరిపామని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం శాసనసభ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బడ్జెట్ కేటాయింపులపై విపులంగా వివరించారు. ఎన్నికల కోసమో ఓట్ల కోసమే బడ్జెట్‌లో కేటాయింపులు జరపలేదని, నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. 2018-19బడ్జెట్ కసరత్తు రెండు మాసాల నుంచి జరిపినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపులు, ఆర్థిక ప్రగతి తదితరాలపై పూర్తి అధ్యయనం చేసిన తర్వాత సమగ్ర బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కూలంకశంగా చర్చించి, బడ్జెట్‌పై ప్రజలకు విశ్వాసం కలిగే విధంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరాలపై పూర్తిస్థాయిలో బేరీజు వేసుకొని, కేంద్ర ప్రభుత్వ వృద్ధి బేరీజు వేసుకొని ఈ ఏడాది ఆదాయంపై స్పష్టత వచ్చిందని, దీంతో ప్రభుత్వ పాధాన్యతలో ప్రియార్టీశాఖలకు కేటాయింపులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ఎఫ్ఆర్‌బీ ఎంతో అన్ని వర్గాలకు, రంగాల అభ్యున్నతి కోసం ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. గతానికి భిన్నంగా సంక్షేమానికి ప్రధాన ప్రాధాన్యత ఇచ్చామ న్నారు. వృద్యాప్యంలో నా అనేవాళ్లు లేని వారికోసం 'ఆసరా' అందిస్తున్నదన్నారు. అణగారిన వర్గాలకు ప్రభు త్వం అండగా ఉంటుందన్న భరోసాను ప్రజల్లో కలిగిస్తున్నామన్నారు. ఆర్థిక ప్రగతిలో దేశానికన్నా మిన్నగా ఉన్నామన్నారు. బడ్జెట్ అంటే మా డబ్బు అనే విశ్వాసం ప్రజల్లో కలిగించామని, ఇది సర్కార్ విజయమన్నారు. ఏ కుటుంబానికి ఆ కుటుంబం..ఆపద వస్తే తండ్రిల్లాగా ప్రభుత్వం ఉందన్న స్థాయికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్ర స్వంత ఆదాయం సైతం గణనీయంగా 22.84శాతానికి పెరిగిందన్నారు. జీఎస్టీ, పెద్దనోట్లు రద్దు అయిన తర్వాత కూడా తలసారి ఆదాయం సైతం పెరిగిందన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి, దాని అనుబంధ రంగాలకు 26శాతం కేటాయింపులు చేసినట్లు తెలిపారు. తెలంగాణ బడ్జెట్‌లో నిర్దిష్ట కేటాయింపులు దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఈటెల తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోగా పూర్తి చేసేందుకు నీటిపారుదల రంగానికి రూ.25వేల కోట్లు కేటాయించామని, దీనితో పాటు వివిధ ఆర్థిక సంస్థల నుంచి సైతం రుణాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి రైతులు ఉత్పత్తి చేసిన ప్రతి పంట గిట్టుబాటు ధర రాకుంటే రైతు సమన్వయ సమితులచే కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. బీసీ కులాల్లో రెండు రకాలుగా విడదీసి సర్వీసు, ఉత్పత్తి రంగాలకు రూ.5,920కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

అప్పు చేస్తేనే అభివృద్ధి: అప్పు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని మంత్రి ఈటెల తెలిపారు. ప్రైవేట్ కంపెనీలు సైతం రుణాలు తీసుకోకుండా ముందుకు వెళ్లవన్నారు. రుణాలపై కేంద్రానికి ఉన్న స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండదన్నారు. నిబంధన మేరకు ఎఫ్ఆర్‌బీఎం, జీఎస్‌డీపీ అనుగుణంగా రుణాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 75లక్షల కుటుంబాలకు మేలు చేసేందుకు రూ.5లక్షల బీమా పథకాన్ని ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1.80లక్షల కోట్లు రుణాలు తీసుకున్నామని, ఇందుకుగాను ఏటా రూ.11వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు ఓ ప్రశ్నకు మంత్రి తెలిపారు. ఈ ఏడాది రూ.29వేల కోట్ల రుణం తీసుకునేందుకు వీలుందని స్పష్టం చేశారు. బీసీలకు సబ్‌ప్లాన్ వల్ల లాభమా? నష్టమా? అని ఆ వర్గ బిడ్డగా ఆలోచించి నిధులు కేటాయించినట్లు తెలిపారు. బీసీల అభ్యున్నతికోసం భారీగా నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అయితే కళ్యాణలక్ష్మీ, పెట్టుబడి పథకం, ఫీజు రీయింబర్స్‌మెంట్, వ్యవసాయ పరికరాలు సబ్సిడీ పథకాలలో సైతం ఆ వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కనీస వేతన చట్టాన్ని గత ప్రభుత్వాలు అమలు చేయలేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అంగన్‌వాడీ, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా, ప్రభుత్వ కళాశాలల్లో పార్ట్‌టైం లెక్చరర్లు, హోంగార్డులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్స్ ఉద్యోగులకు జీతాలు పెంచామని, దీంతో ప్రభుత్వం ఏటా వెయ్యికోట్లు భరిస్తుందన్నారు.

కేంద్రం కేటాయింపులపై పెదవి విరుపు:

కేంద్ర కేటాయింపులపై మంత్రి ఈటెల పెదవి విరిచారు. కేంద్రం నుంచి హక్కుగా వచ్చే నిధులను మాత్రమే బడ్జెట్‌లో పేర్కొన్నామన్నారు. నీతి అయోగ్ మిషన్ భగీరథ, కాకతీయకు రూ.19,400కోట్లు కేటాయించాలని సిపారస్సు చేసినా కేటాయింపులు నెరపలేదని, తాను కూడా ప్రతి మంత్రిని కలిసి రాష్ట్రానికి కేటాయింపులు చేయాలని కోరినా కేటాయించలేదంటూ కేంద్ర నిధులు 'దింపుడుకళ్లెం'గా ఉందని వాటిపై ఆశ పెట్టుకోలేదన్నారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు, కార్యదర్శి శివశంకర్, ఆర్థికశాఖ సలహాదారు జీఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎంపీలు చెప్పింది సరికాదు

రైల్వే శాఖ మంత్రి పియూష్ గోయల్



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : విశాఖ రైల్వేజోన్ అంశం పరిశీలనలో ఉందని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. రైల్వేజోన్ కోసం తనను కలవడానికి వచ్చిన టీడీపీ ఎంపీలకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదనడం సరికాదన్నారు. టీడీపీ ఎంపీలు అపాయింట్‌మెంట్ కోరినట్లు తనకు సమాచారం లేదన్నారు. ప్రతి మంగళవారం సాయంత్రం 4 నుంచి 6 వరకు విజ్ఞాపనపత్రాలు స్వీకరిస్తానని, ఆ రోజు పార్లమెంట్ వ్యవహారాల మంత్రి ఫోన్ చేయడంతో వెళ్లానని పీయూష్ గోయల్ తెలిపారు.

రైల్వే జోన్‌పై రైల్వే మంత్రి స్పందన : ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం హామీల్లోఒకటైన విశాఖ రైల్వే జోన్ అంశంపై ఇటీవల కేంద్ర హోం శాఖ కార్యదర్శి స్పందిస్తూ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీకి రైల్వే జోన్ సాధ్యం కాదని తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. కానీ గురువారం ఆనూహ్యంగా కేంద్ర రైల్వే శాఖా మంత్రి పీయూష్ గోయల్ రైల్వే జోన్ అంశం పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతామని, ఆ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామనిచెప్పారు. విభజన చట్టంలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఎక్కడా లేదని.. కేవలం పరిశీలించాలని మాత్రమే ఉందని చెప్పారు. ఇప్పటికే ఈ అంశంపై పలు సందర్భాల్లో తాను సమాధానమిచ్చానన్నారు. కాంగ్రెస్ దీన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు.

వారు వచ్చినట్లు సమాచారం లేదు : తాను తెలుగుదేశం పార్టీ ఎంపీలను కలవలేదని మీడియాలో కథనాలు వచ్చాయని, తాను ప్రతి మంగళవారం సాయంత్రం 4 గంటల నంచి 6 గంటల వరకూ ఎంపీలను కలుస్తానని, వాళ్లు ఇచ్చే విజ్ఞాపనలు స్వీకరిస్తానని పీయూష్ స్పష్టం చేశారు. టీడీపీ ఎంపీలు తన అపాయింట్‌మెంట్ కోరినట్లు గానీ, తన కార్యాలయానికి వచ్చినట్లు కానీ తనకు సమాచారం లేదని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.

బడ్జెట్ అసాధారణం: మంత్రి కేటీఆర్




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఆర్థికమంత్రి ఈటెల రాజేందర్ ఇవాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అసాధారణమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కీలక రంగాలకు ఆర్థికమంత్రి తన బడ్జెట్ లో కీలక కేటాయింపులు చేశారన్నారు. 2018-19 బడ్జెట్‌పై మంత్రి కేటీఆర్ ఇవాళ తన ట్విట్టర్‌లో కొన్ని అంశాలను షేర్ చేశారు. వ్యవసాయ పెట్టుబడి కోసం 12 వేల కోట్లు కేటాయించారన్నారు. రైతు లక్ష్మి కోసం మరో 8 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి గణనీయంగా పెరుగుతోందన్నారు. 2013-14లో 5.4%, 2014-15 లో 6.8%, 2015-16లో 8.6%, 2016-17లో 10.1%, 2017-18 లో 10.4% ఉందన్నారు. జాతీయ జీడీపీ కేవలం 6.6 శాతం మాత్రమే ఉందన్నారు. రైతుల సంక్షేమం కోసం మంత్రి ఈటెల మరో విశిష్టమైన కేటాయింపులు చేశారన్నారు. రైతు బీమా కోసం 5 లక్షల ఇన్సూరెన్స్ కవర్ కోసం రూ.500 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. రైతు పనిముట్ల కోసం కూడా భారీగా నిధులు ఇచ్చినట్లు చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వం 13934 ట్రాక్టర్లు, 31274 పనిముట్లు, 26179 స్ప్రేయర్లకు 50 నుంచి 95 శాతం సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇక నుంచి రైస్ ట్రాన్స్‌ప్లాంటర్లను కూడా ఇవ్వనున్నట్లు మంత్రి కేటీఆర్ చెప్పారు. కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు 25 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. చేనేతకు 1200 కోట్లు కేటాయించినట్లు కేటీఆర్ ట్వీట్ చేశారు.

సంక్షేమ రంగానికి నిధుల వరద



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బడ్జెట్ కేటాయింపుల్లో సంక్షేమ రంగానికి మంచి ప్రాధాన్యం దక్కింది. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ నిధులు కేటాయించారు. మహిళా శిశు సంక్షేమానికి రూ.1,799కోట్లు, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ పథకాలకు రూ.1450 కోట్లు, డబుల్ బెడ్ రూం.ఇళ్లకు రూ.2,643కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.2,946కోట్లు, ఆసరా పెన్షన్లకు రూ.5000కోట్లు, ఎస్సీల అభివృద్ధికి రూ.16వేల 753కోట్లు, ఎస్టీలకు రూ.9000కోట్లు పైనే, దళితులకు భూపంపిణీకి రూ.1,469కోట్లు, మైనార్టీల సంక్షేమానికి రూ.2000కోట్లు, రజకుల ఫెడరేషన్‌కు రూ.200కోట్లు, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.250కోట్లు, బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.100కోట్లు, జర్నలిస్టుల సంక్షేమానికి రూ.75కోట్లు, న్యాయవాదుల సంక్షేమానికి రూ.100కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.5,920 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ.12,603కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.8,063 కోట్లు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం రూ.561కోట్లు, ఎంబీసీ సంక్షేమానికి రూ.1000కోట్లు కేటాయించింది.

జర్నలిస్టుల సంక్షేమానికి రూ.75 కోట్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం పట్ల శ్రద్ధ పెట్టిన ప్రభుత్వం.. జర్నలిస్టుల సంక్షేమంపై కూడా అదే స్థాయిలో శ్రద్ధ చూపింది. ఈ బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి రూ. 75 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రూ. 130 కోట్ల నిధిని సమకూర్చింది ప్రభుత్వం. ఈ నిధి ద్వారా అకాల మరణానికి గురైన జర్నలిస్టుల కుటుంబానికి లక్ష రూపాయాల ఎక్స్‌గ్రేషియాతో పాటు, ప్రతి నెలా జీవనభృతిని కల్పిస్తుంది. అలాగే న్యాయవాదుల సంక్షేమానికి రూ. 100 కోట్లు, బ్రహ్మణుల సంక్షేమానికి రూ. 100 కోట్లు కేటాయించారు. ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ. 1000 కోట్లు, రజకుల ఫెడరేషన్‌కు రూ. 200 కోట్లు, నాయిబ్రహ్మణుల ఫెడరేషన్‌కు రూ. 250 కోట్లు, బీసీల అభివృద్ధికి రూ. 5,920 కోట్లు కేటాయించారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పెద్దపీట

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర బడ్జెట్‌లో అణగారిన వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రత్యేక ప్రగతి నిధిని ఏర్పాటు చేసింది. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో అత్యధికంగా నిధులను కేటాయించింది. ఈ బడ్జెట్‌లో ఎస్సీల ప్రగతి నిధికి రూ. 16,453 కోట్లు, ఎస్టీల ప్రగతి నిధికి రూ. 9,693 కోట్లు ప్రతిపాదించింది. అదే విధంగా ఎస్సీల సంక్షేమ కోసం రూ. 12,709 కోట్లు, ఎస్టీల సంక్షేమం కోసం రూ. 8,063 కోట్లు కేటాయించారు. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ కోసం రూ. 1,469 కోట్లు ప్రతిపాదించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 45 నెలల సమయంలో 4,939 మంది దళితులకు 12,745 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎస్సీల కోసం 104, ఎస్టీల కోసం 53 గురుకుల పాఠశాలలు స్థాపించారు. ఎస్సీ, ఎస్టీ అమ్మాయిలు పడుతున్న అవస్థలు గమనించిన ప్రభుత్వం, వారి కోసం పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కాలేజీలకు ఏర్పాటు చేసింది.

తెలంగాణ బడ్జెట్ అబద్ధాల పుట్ట : డాక్టర్ కె.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం అబద్దాల పుట్ట అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. ఎన్నికల కోసం ప్రజల్ని మభ్యపెట్టే విధంగా ఉందని అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో ఎలాంటి జీవం.. సారం లేదన్నారు. బడ్జెట్ అంచనాలకు, కేటాయింపులకు అసలు పొంతనే లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు భిన్నంగా బడ్జెట్ రూపకల్పన చేశాచరని ఆయన దుయ్యబట్టారు. ఎస్సీల సంక్షేమానికి ఐదేళ్లలో రూ.50వేల కోట్లని, ప్రతి ఏటా రూ.10వేల కోట్లు కేటాయిస్తామన్న కేసీఆర్..ఈ ఐదేళ్లలో కేటాయించిన నిధులు..ఖర్చు చేసింది ఎంత అని ప్రశ్నించారు. ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులు, సబ్‌ప్లాన్ నిధుల ఖర్చు గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం దారుణమన్నారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి రూ. 289 కోట్లు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఐటీ(ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో తెలంగాణ దూసుకుపోతుందని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఐటీ విధానంతో ఎన్నో ప్రపంచ అగ్రశ్రేణి ఐటీ సంస్థలు తమ కార్యకలాపాలను హైదరాబాద్‌కు విస్తరించాయని తెలిపారు. ఈ బడ్జెట్‌లో ఐటీ రంగానికి రూ. 289 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గూగుల్, డిలాయిట్, ఫేస్‌బుక్, కాగ్నిజెంట్, ఒరాకిల్, ఆపిల్, సేల్స్‌ఫోర్స్, అడోబ్ వంటి ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ రాష్ట్రం వరుసగా మూడేళ్ల పాటు జాతీయ సగటును మించిందని తెలిపారు. గతేడాది జాతీయ సగటు వృద్ధి శాతం పది శాతమైతే, తెలంగాణ రాష్ట్రం 13.85 శాతం వృద్ధి సాధించిందని స్పష్టం చేశారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మంలలో ఐటీ హబ్ విస్తరణకు ప్రభుత్వం ముమ్మరంగా కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో, గ్రామీణ ప్రాంతాలలో కూడా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి సంస్థలను, బీపీవో సంస్థల స్థాపనను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జనగామ, కరీంనగర్, ఖమ్మంలలో కొన్ని సాఫ్ట్‌వేర్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయని మంత్రి చెప్పారు.

టీ హబ్‌తో దాదాపు 200 స్టార్టప్ కంపెనీలు ప్రేరణ పొందాయన్నారు. ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు సందర్భంగా చేసిన వాగ్దానం మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున రాష్ట్ర ప్రభుత్వం వీ-హబ్‌ని ఆవిష్కరించిందని మంత్రి చెప్పారు. మహిళల ఆవిష్కరణలను వెన్నుతట్టి ప్రోత్సహించేందుకు వీ-హబ్ పని చేస్తుందన్నారు. వీ-హబ్‌కు ప్రారంభ పెట్టుబడిగా రూ. 15 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.



బడ్జెట్ హైలైట్స్



గ్రామీణం / పట్టణం / పరిశ్రమలు

- పంచాయతీ రాజ్,
- గ్రామీణాభివృద్ధిశాఖకు రూ. 15,563 కోట్లు
- పట్టణాభివృద్ధికి రూ. 1,000కోట్లు
- స్థానిక సంస్థలకు రూ. 1500కోట్లు
- వరంగల్‌కు రూ. 300కోట్లు
- జీహెచ్ఎంసీకి రూ. 300కోట్లు



- సాంస్కృతిక రంగం రూ. 58కోట్లు
- చేనేత టెక్స్‌టైల్స్‌కు రూ. 1200 కోట్లు
- పరిశ్రమలు, వాణిజ్యం రంగం రూ. 1281కోట్లు
- ఆర్అండ్‌బీశాఖకు రూ. 5,575కోట్లు
- స్థానిక సంస్థలకు రూ. 1500 కోట్లు
- వైద్య ఆరోగ్యశాఖకు రూ. 7375కోట్లు
- పరిశ్రమల రంగానికి రూ. 1,286
- ఐటీ పరిశ్రమకు రూ. 289కోట్లు

దేవాలయాలు



- యాదాద్రికి రూ. 250కోట్లు
- భద్రాచల ఆలయ అభివృద్ధికి 100కోట్లు
- బాసర ఆలయానికి రూ. 50కోట్లు, .
  దర్మపురి ఆలయానికి రూ. 50కోట్లు

ఇతరాలు

- కొత్త కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాల నిర్మాణానికి రూ. 500 కోట్లు
- ఉద్యోగులు, జర్నలిస్టులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం అందిస్తున్నాం



- ఓపీ సేవలకోసం వెల్‌నెస్ సెంటర్లు తీసుకొచ్చాం
- హోంగార్డుల వేతనం రూ. 9వేల నుంచి రూ. 20వేలకు పెంచాం
- ఐటీలో గణనీయమైన పురోగతి సాధించాం
- గూగుల్, ఫేస్‌బుక్ వంటి దిగ్గజ సంస్థలు హైదరాబాద్



నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి
- ఐటీలో మహిళలను ప్రోత్సహించేందుకు ఇటీవలె వీహబ్ ప్రారంభించాం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తెలంగాణది ప్రథమ స్థానం
- టీఎస్ ఐపాస్ చట్టం ద్వారా 15 రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతులు
- కేసీఆర్ కిట్ ద్వారా ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాల



సంఖ్య 51శాతం పెరిగింది
- తండాలు, ఆదివాసీ గూడేలను పంచాయితీలుగా మారుస్తున్నాం



బడ్జెట్‌లో 'సాగు'కు పెద్దపీట

- పంట పెట్టుబడికి 12 వేల కోట్లు కేటాయింపు
- రికార్డు సమయంలో భూరికార్డుల ప్రక్షాళన
- 1,61,000 మంది రైతులతో సమన్వయ సమితి ఏర్పాటు
- ప్రభుత్వానికి, రైతుకు వారధి సమన్వయ సమితులే
- వ్యవసాయరంగ సమస్యల పరిష్కారం • పంటకు గిట్టుబాటు ధరకు సమన్వయసమితులు కృషి
- యాంత్రీకరణకు ప్రోత్సాహం సబ్సిడీపై పరికరాల అందజేత
- తుంపర సేద్యం, పాలీహౌస్, గ్రీన్‌హౌస్ సేద్యానికి చేయూత
- రాష్ట్ర ఆర్థికమంత్రి ఈటల రాజేందర్





హైదరాబాద్, మేజర్‌న్యూస్: బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రాష్ట్ర ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ పెద్దపీట వేశారు. రైతులకు పంటపెట్టుబడి పథకానికి బడ్జెట్‌లో 12 వేల కోట్ల రూ.లను కేటాయించారు. రెండు పంటలకు కలిపి ఏటా ఎనిమిది వేల రూ.ల ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్క రైతుకు చేయనున్నట్లు వెల్లడించారు. భూరికార్డుల ప్రక్షాళన కోసం ధరణి వెబ్‌సైట్ ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లు వ్యవసాయరంగ సంక్షేమమే లక్ష్యంగా తీసుకున్న నిర్ణయాలను సభకు ఈటల వివరించారు. మొదట 35, 29, 944 మంది రైతులకు 16, 124 కోట్ల రూ.లతో పంట రుణాలను మాఫీ చేసినట్లుగా వివరించారు. సమైక్య రాష్ట్రంలో అనుసరించిన విధానాల వల్ల తెలంగాణ వ్యవసాయరంగం సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్న ఆయన, దాన్ని పునరుజ్జీవం చేసేం దుకు సర్కార్ చర్యలు చేపట్టిందన్నారు. సాగునీరు, పెట్టుబడి, గిట్టుబాటు ధరలను ప్రభుత్వం కల్పించినప్పుడే రైతు కష్టాలు తీరుతాయన్న ఈటల, ఒకవైపు ప్రభుత్వం శరవేగంగా ప్రాజెక్టులను పూర్తి చేస్తూనే, మరొక వైపు చెరువులను పునరుద్ధరించడం ద్వారా సాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. పెట్టుబడి సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం వినూత్నమైన, ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నదని మంత్రి వివరించారు. రైతుకు పంటసమయంలో పెట్టుబడి అనేది కీలకమన్న ఆయన, వ్యవసాయపెట్టుబడికోసం రైతులు అప్పులపాలవుతున్నారన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచేవిధంగా 2018-19 ఏడాది నుంచి ఎకరాకు నాలుగువేల చొప్పున, రెండు విడుతల్లో ప్రతి రైతుకు ఎనిమిది వేల రూ.ల ఆర్థికసహాయాన్ని చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసేందుకు బడ్జెట్‌లో 12వేల కోట్ల రూ.లు ప్రతిపాదిస్తున్నట్లు ఈటల రాజేందర్ తెలిపారు. రైతు పెట్టుబడి సహాయం అందించడానికి భూరికార్డుల ప్రక్షాళన చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 10, 823 గ్రామాల్లోని భూరికార్డులను, రెవిన్యూశాఖకు చెందిన 1, 507 బృందాలు, 72, 13, 111 ఖాతాలను పరిశీలించి కావాల్సిన మార్పులు చేశారన్నారు. రాత్రింభవళ్లు శ్రమించి కేవలం 100 రోజుల్లోనే భూరికార్డుల ప్రక్షాళన చేయడం జరిగిందన్నారు. 96 శాతం భూరికార్డులు వివాదరహితమని తేల్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ సులభతరం చేయాలని నిర్ణయించినట్లు ఈటల తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలే లేని మండలాల్లో భూముల రిజిస్ట్రేషన్ చేసే బాధ్యతలను మండల రెవిన్యూ అధికారులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేయడం జరిగిందన్న ఈటల, రాష్ట్ర వ్యాప్తంగా 1,61,000 మంది రైతులు సభ్యులుగా చేరారన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రైతు సమన్వయ సమితి ప్రతినిధులతోపాటు, వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయరంగ నిపుణులు సభ్యత్వాన్ని కలిగి ఉంటారని తెలిపారు. ప్రభుత్వానికి, రైతులకు మధ్య సమన్వయ సమితి అనుసంధానకర్తగా పనిచేస్తుందని చెప్పారు. వ్యవసాయరంగ సమస్యల పరిష్కారానికి, పండినపంటకు మద్దతు ధరకు సమితిలు కృషి చేస్తాయన్నారు. మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించనిపక్షంలో స్వయంగా సమితులే రంగంలోకి దిగి కొనుగోలు చేస్తాయన్నారు. పంట కొనుగోలుకు ప్రభుత్వం పూచిదారుగా ఉండి, తగిన నిధులు సమకూరుస్తుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతు బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఈటల రాజేందర్ ప్రకటించారు. కుటుంబ పెద్దయిన రైతు ఆకస్మాత్తుగా మృతి చెందితే ఆకుటుంబం రోడ్డుపైకి రాకుడదన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ పథకానికి 500 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. దీనిద్వారా ప్రతి రైతుకు ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సాహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ యంత్రాల కొనుగోలుపై 50 నుంచి 95 శాతం మేర సబ్సిడీ ద్వారా ఇప్పటి వరకు 13,934 ట్రాకర్లు, 31చ274 ట్రాక్టర్లు బిగించే సేద్య పరికరాలు, 4, 7100 తార్పాలిన్లు,, 26,179 స్ప్రేయర్లు పంపిణీ చేసినట్లుగా వివరించారు. వీటితోపాటు నాట్లు వేసే మిషన్లను కూడా సబ్సిడీ ధరల్లో అందించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. బిందు తుంపర సేద్యం ప్రస్తుతం 14 లక్షల ఎకరాల్లో జరుగుతున్నదని, మరో 29 లక్షల ఎకరాలను మైక్రో ఇరిగేషన్ కిందకు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈటల తెలిపారు. బిందుసేద్యం చేస్తున్న చిన్న, సన్నకారు, బీసీ రైతులకు పరికరాల కొనుగోలుకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీని అందజేస్తున్నట్లు తెలిపారు. పాలీహౌజ్, గ్రీన్‌హౌజ్‌లు ఏర్పాటు చేసుకునే రైతులకు 75 శాతం సబ్సిడీని ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 శాతం సబ్సిడీ మాత్రమే ఇచ్చేవారని, ప్రస్తుతం 75 శాతం సబ్సిడీని అందజేస్తున్నట్లు తెలిపారు. పాలీహౌజ్, గ్రీన్‌హౌజ్ వ్యవసాయం కోసం 120 కోట్ల రూ.లు బడ్జెట్‌లో ప్రతిపాదిస్తున్న ఈటల తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా మార్కెటింగ్ సౌకర్యాన్ని అభివృద్ధి చేస్తున్నామన్న ఆయన, గోదాముల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేవలం నాలుగు లక్షల టన్నుల సామర్థ్యంతో కూడిన గోదాములుండగా, ప్రస్తుతం 22.47 లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు దెబ్బతినకుండా కోల్డ్‌స్టోరేజ్ లింకేజి ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈటల తెలిపారు.

పోలీసుశాఖ ఆధునికీకరణకు చర్యలు

- హోంశాఖకు 5, 790 కోట్ల కేటాయింపులు
- బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి పెద్దపీట
- సీఎం ఆలోచనలకు అనుగుణంగా బడ్జెట్ : ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో పోలీసు శాఖను ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆధునీకరించిందని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం శాంతి భద్రతలను మెరుగుపరిచామని చెప్పారు. ఈ బడ్జెట్‌లో హోంశాఖకు రూ. 5,790 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పోలీసు శాఖలో అవసరమైన సిబ్బంది నియామకాలు జరపడంతో పాటు, కావాల్సిన వాహనాలు, ఆధునిక సాంకేతిక పరికరాలు అందించి ఈ శాఖను పటిష్టపరిచినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 7పోలీసు కమిషనరేట్లతో పాటు 27 కొత్త పోలీసు సబ్ డివిజన్లు, 29 సర్కిళ్లను, 103 పోలీసు స్టేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి పెద్దపీట : వ్యవసాయరంగానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకున్నది. రాజ్యాంగ నిబంధనలు, శాసనసభ నియమావళి ప్రకారం వ్యవసాయరంగానికి ప్రత్యేకంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి వీలు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో సాధారణ బడ్జెట్‌లోనే వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం



నిర్ణయించినట్లుగానే, ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ తన బడ్జెట్‌లో పద్దు పెద్దపీట వేశారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ ప్రత్యేక బడ్జెట్ సాధ్యాసాధ్యాలపై ఆర్థికశాఖ అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి, నిబంధనల ప్రకారం సాధ్యం కాదని తేలడంతో, సాధారణ బడ్జెట్‌లో అంతర్భాగంగానే వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసేవిధంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని ఆర్థికమంత్రికి సూచించారు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకసారి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ ఆచరణలో తలెత్తాయి. కేంద్రం గతంలో రైల్వేకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, మారిన పరిస్థితుల్లో ప్రధాన బడ్జెట్‌లోనే రైల్వేకు కేటాయింపులు చేస్తుండాన్ని ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించారు. రాజ్యాంగపరమైన ఇబ్బందుల వల్ల వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకుంది.

సీఎం ఆలోచనలకు అనుగుణంగా బడ్జెట్ : ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని టీఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ ప్రవేశపెట్టిన 2018-19 వార్షిక బడ్జెట్‌లో బలహీనవర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వరంగల్ తో పాటు, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లకు, పంచాయతీలకు, గ్రామాలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. హైదరాబాద్ లో ఉండే పరిశ్రమల స్థాపన ఇతర జిల్లాలకు విస్తరించాయన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, హాస్టల్ స్కాలర్ షిప్, మెస్ ఛార్జీలు తదితర ఎన్నో సమస్యలు పరిష్కరించుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతోందన్న ఆయన, ఇకపై పెట్టుబడి ఫ్రీగా వచ్చే విధానాన్ని అమలులోకి తీసుకొచ్చిందన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బీమాను కూడా ప్రవేశ పెట్టిందన్నారు. అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా కృషి చేస్తూ, ఈటల ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఎంతో బాగుందన్నారు.

బీసీల సంక్షేమానికి రూ.5,920 కోట్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర జనాభాలో 52శాతం ఉన్న వెనుకబడిన తరగతుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. రాష్ట్రంలోని 450 ప్రీమెట్రిక్ వసతి గృహాలు, 250 కాలేజీ వసతి గృహాల ద్వారా 73,301 మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నట్లు చెప్పారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం క్రింద 7,58,093 మంది విద్యార్థులకు ట్యూషన్, మెయిన్‌టెనెన్స్ ఫీజు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం క్రింద ఆర్థికంగా వెనుకబడి 88,708 మంది విద్యార్థులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నట్లు చెప్పారు. మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో 192 గురుకుల పాఠశాలలు, 19 గురుకుల కళాశాలలు, ఒక మహిళా డిగ్రీ కళాశాల, 40,075 మందికి అద్భు తమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. అందులో 119 గురుకుల పాఠశాలలు, గత ఏడాది జూన్ 12న ప్రారంభించబడి చరిత్ర సృష్టించి నట్లు చెప్పారు. తమ వృత్తుల ద్వారా సమాజానికి సేవ చేస్తున్న నాయీ బ్రాహ్మణులు, రజకులు, మేదరి, వడ్డెర, విశ్వకర్మలు, గౌడ తదితర వృత్తుల వారందరికీ అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిచి, పరికరాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. కనీస గుర్తింపుకు కూడా నోచుకోని అత్యంత వెనుకబాటుకు గురైన ఎంబిసి కులాల సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో రూ. 1000కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. రజకుల ఫెడరేషన్‌కు రూ. 200కోట్లు, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ. 250కోట్లు ఈసారి బడ్జెట్‌లో ప్రతిపాదించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధికై ఈ బడ్జెట్‌లో రూ. 5,920 కోట్లు ప్రతిపాదించారు.

మైనారిటీల సంక్షేమానికి రూ.2000 కోట్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో మైనారిటీలు ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే పేదరికం అనుభవిస్తున్నారని, అందుకోసం వారి అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో రూ. 2000కోట్లు ప్రతిపాదిచినట్లు మంత్రి ఈటెల తెలిపారు. ఎస్సీ, ఎస్టీల సర్వతోముఖాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలన్నీ, మైనారిటీలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. మైనారిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామని, వారి సంక్షేమానికి ఏటా నిధులను పెంచుతున్నట్లు చెప్పారు. ఈసామాజిక వర్గానికి గత నాలుగేళ్లలో 206 గురుకుల విద్యా సంస్థలను ప్రారంభించామని, వీటిలో 47,818 మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందుతున్నట్లు చెప్పారు. ముస్లిం అనాథ పిల్లలకు ఆశ్రయం ఇస్తున్న అనీస్ ఉల్ గుర్బాకు 4300 చదరపు గజాల స్థలం, భవన నిర్మాణానికి రూ. 20కోట్లను కేటాయించినట్లు చెప్పారు. మైనారిటీ యువతకు స్వయం ఉపాధి పథకాలలో సబ్సిడీని 50 నుంచి 80శాతానికి పెంచామని, రంజాన్, క్రిస్మస్ వేడుకలకు ప్రతీ ఏటా 2లక్షల మందికి కొత్త దుస్తుల పంపిణీ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

దేవాలయాల అభివృద్ధికి నిధుల కేటాయింపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: యాదగిరి గుట్ట దేవాలయ ప్రాంత అభివృద్ధి అధికారిక సంస్థ ద్వారా చేపట్టిన ఆలయ, పరిసర ప్రాంతాల పునర్నిర్మాణ, అభివృద్ధి పనులలో ముఖ్యమైనవి ఈ ఏడాది పూర్తి కానున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ. 250కోట్లు కేటాయించింది. అలాగే వేములవాడ దేవాలయ ప్రాంత అధికారిక సంస్థకు రూ. 100కోట్లు ప్రతిపాదించింది. అదే తరహాలో భద్రాచలం అభివృద్ధికి రూ. 100కోట్లు, బాసర, ధర్మపురి దేవాలయ ప్రాంతాల అభివృద్ధికి శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం రూ. 100కోట్లను కేటాయించింది.

పౌల్ట్రీ రంగానికి ప్రోత్సాహం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రంగానికి ప్రోత్సాహాన్ని ప్రకటించింది. హైదరాబాద్ నగర కేంద్రంగా పైల్ట్రీ పరిశ్రమ అభివృద్ధి చెందింది. మన రాష్ట్రంలో ఎగ్ బాస్కెట్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచింది. కోళ్ల దానా ఉత్పత్తిలో, కోడి పిల్లల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కోడి మాంసం ఉత్పత్తిలో దేశంలో రెండవ స్థానంలో పొందింది. పౌల్ట్రీ పరిశ్రమ మీద ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారు. పౌల్ట్రీ అభివృద్ధి వల్ల గుడ్లు, మాంసం వంటి బలమైన ఆహారం సమృద్ధిగా లభిస్తున్నది. కోళ్ల పరిశ్రమకు ప్రభుత్వం సబ్సిడీపై కరెంటును అందిస్తున్నది.

సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి

విద్యుత్ రంగానికి బడ్జెట్‌లో 5, 650 కోట్ల కేటాయింపులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : విద్యుత్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం అనూహ్యమైన ప్రగతిని సాధించినట్లు ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో విద్యుత్ రంగానికి రూ. 5,650 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని, దీని వల్ల వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమస్థానంలో ఉన్నదని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 31 మెగావాట్ల సౌర విద్యుత్ మాత్రమే అందుబాటులో ఉండేదన్న ఆయన, నేడు 3,283 మెగావాట్ల సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఘనతను తెలంగాణ సొంతం చేసుకుందని స్పష్టం చేశారు.

కమిషన్లు ఇచ్చే వారికే బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు : కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పుడు లెక్కలు, మాయ మాటలతో కూడిన బడ్జెట్ ద్వారా మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్‌నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి విమర్శిం చారు. కావలిసిన వారికి, కమిషన్‌లు ఇచ్చేవారికే ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిం చారని ఆరోపిం చారు. తెలంగాణ సమాజాన్ని మోసం చేసేవిధంగా రాష్ట్ర బడ్జెట్ ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం గాంధీ భవన్‌లో రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ అప్పులు తేవడం, అడ్డగోలుగా ఖర్చు చేయడమే సీఎం కేసీఆర్‌కు తెలుసునని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బడి బయట ఉండే విద్యార్థి మాత్రమేనని అన్నారు. సచివాలయానికి రాని కేసీఆర్‌కు పరిపాలనపై ఎన్నటికీ పట్టు దొరకదని అన్నారు.

SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF T.S. LTD.
Operation Circle, Banjara Hills

Tender Extension cum Notice. 10/2017-18

Sealed tenders are invited from various contractors having experiences for (1-2) Supply of LV Epoxy bushing 25KVA-100KVA & 250KVA (3) Shifting of existing HT/LT lines crossing the existing road at road no.45 from Jubilee Hills to Bharathiya Vidhya Bhavan for construction of 4Lane elevated corridor from road no.45, jubilee hills to Durgam Cheruvu under SRDP-phase-III in Erragadda Division (4) Providing 2nd dedicated 11KV Power supply from Chilakalguda Sub-station for NTPC - SRHQ building at Plot No. 6-6-8/32 at Kavadiguda, of Secunderabad Circle (5) Shifting of poles, DTRs etc by laying of UG Cable at road no.45 under SRDP in Banjara Hills Circle of Construction Division (6) Shifting of poles and DTRs location in the middle of road to safer side from janapriya entrance gate on request of EE/Elec./CZ/GHMC in Greenlands Division (7) Supply of Non-Centralized items. (8) Supply of Computer Stationery and Printing Stationery. (Note: S.No.03 to 06 for General Category) The details can also be viewed from the website of www.tssouthernpower.com and www.tender.telangana.gov.in.

Sd/-Superintending Engineer, Operation, Banjara Hills Circle

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పోరేషన్ లిమిటెడ్
ONGC
CIN (సిన్): L74899DL1993GOI054155, రిజిస్టర్ ఆఫీస్: దీనదయాల్ ఊర్జా భవన్, 5, నెల్సన్ మండేలా మార్గ్, వసంత్‌కుంజ్, న్యూ ఢిల్లీ-110070.
వెబ్‌సైట్: https://etender.ongc.co.in

ఓఎన్‌జిసి యొక్క టెండర్ల గురించి నోటిఫికేషన్

టెండర్ నోటీసును ఆహ్వానించడం (NIT) / ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) కు టెండరు అవసరం ఇకమీదట వార్తాపత్రికలలో ప్రచురించబడదు. ఓఎన్‌జిసి టెండరు విచారణ కొఱకు సంబంధించినవారు ఓఎన్‌జిసి టెండరు వెబ్‌సైట్: https://tenders.ongc.co.in మరియు ఈ-టెండరు వెబ్‌సైట్: https://etender.ongc.co.in (ఈ-బిడ్ కొఱకు) మరియు భారతప్రభుత్వ సెంట్రల్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్: https://eprocure.gov.in లలో ప్రచురిస్తుంది.

ఓఎన్‌జిసి టెండర్ల కొఱకు పైన తెలిపిన వెబ్‌సైట్లలో క్రమం తప్పకుండా పరిశీలించమని కోరుతున్నాము

సంపాదకీయం

editpage@suryaa.com

"పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ద్వితీయార్థం ప్రారంభమైన తరువాత గడచిన ఏడు రోజులలో అర్థవంతమైన కార్యక్రమాలు ఏవీ సాగలేదు. ప్రతిపక్షాల నిరసనలతో ఆ కార్యలాపాలు తుడిచిపెట్టుకుపోయాయి. బడ్జెట్‌ను లోక్‌సభ చర్చ ఏమీ లేకుండానే బుధవారం ఆమోదించింది. పార్లమెంట్ సభ్యుల నిరసన ధ్వనుల మధ్యే బడ్జెట్‌పై వోటింగ్ జరిగింది. 21 సవరణలతో పాటు ఈ సంవత్సరపు ఆర్థిక బిల్లును మూజువాణి వోటుతో ఆమోదించడం దేశ పార్లమెంటరీ ప్రక్రియ ఎంతగా క్షీణించిందో సూచిస్తోంది. ఇది గర్హనీయం. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్నే కించపరుస్తోంది. వాస్తవానికి ఇటీవలి సంవత్సరాలలో పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా సాగకపోవడం పరిపాటిగా మారింది. పార్లమెంట్ ఉభయ సభల కార్యక్రమాలకు అంతరాయం కలగజేయడం తమ వాణి వినిపించేలా చేయడానికి అత్యుత్తమ మార్గమని ప్రతిపక్షాలు విశ్వసిస్తున్నాయి. అలా సభా కార్యకలాపాలకు అంతరాయాలు వాటిల్లుతున్నా పూర్వపు లోక్‌సభలు ఆర్థిక బిల్లులో భాగమైన బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించేందుకు ఏదో ఒక విధంగా సమయం లభించేలా చూస్తుండేవి. ఆర్థిక బిల్లు అనేది విధానపరమైన ఒక పత్రం. అంతే కాదు. వివిధ కార్యక్రమాలపై ఖర్చు చేసేందుకు మంత్రిత్వశాఖలు ప్రభుత్వ పద్దులో నుంచి నిధులు తీసుకునేందుకు అది వీలు కల్పిస్తుంది కూడా. కేవలం వాణిజ్య కార్యకలాపాలు లేదా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులపైనే కాకుండా మొత్తం భారతీయులందరిపైనా ప్రభావం చూపే ప్రక్రియ అది. ఏ లోక్‌సభ అయినా ఒక సంవత్సరంలో ఆమోదించే అత్యంత ముఖ్యమైన బిల్లులలో అది ఒకటి. చట్ట రూపకల్పన ప్రక్రియ పట్ల ఎంతగా అలసత్వం ప్రదర్శించవచ్చో సూచించేందుకు లోక్‌సభ ఆ బిల్లునే ఎంచుకోవడం గర్హనీయం."

చర్చ లేకుండా ఆర్థిక బిల్లుకు ఆమోదమా?

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ద్వితీయార్థం ప్రారంభమైన తరువాత గడచిన ఏడు రోజులలో అర్థవంతమైన కార్యక్రమాలు ఏవీ సాగలేదు. ప్రతిపక్షాల నిరసనలతో ఆ కార్యలాపాలు తుడిచిపెట్టుకుపోయాయి. బడ్జెట్‌ను లోక్‌సభ చర్చ ఏమీ లేకుండానే బుధవారం ఆమోదించింది. పార్లమెంట్ సభ్యుల నిరసన ధ్వనుల మధ్యే బడ్జెట్‌పై వోటింగ్ జరిగింది. 21 సవరణలతో పాటు ఈ సంవత్సరపు ఆర్థిక బిల్లును మూజువాణి వోటుతో ఆమోదించడం దేశ పార్లమెంటరీ ప్రక్రియ ఎంతగా క్షీణించిందో సూచిస్తోంది. ఇది గర్హనీయం. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్నే కించపరుస్తోంది.

వాస్తవానికి ఇటీవలి సంవత్సరాలలో పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా సాగకపోవడం పరిపాటిగా మారింది. పార్లమెంట్ ఉభయ సభల కార్యక్రమాలకు అంతరాయం కలగజేయడం తమ వాణి వినిపించేలా చేయడానికి అత్యుత్తమ మార్గమని ప్రతిపక్షాలు విశ్వసిస్తున్నాయి. అలా సభా కార్యకలాపాలకు అంతరాయాలు వాటిల్లుతున్నా పూర్వపు లోక్‌సభలు ఆర్థిక బిల్లులో భాగమైన బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించేందుకు ఏదో ఒక విధంగా సమయం లభించేలా చూస్తుండేవి. ఆర్థిక బిల్లు అనేది విధానపరమైన ఒక పత్రం. అంతే కాదు. వివిధ కార్యక్రమాలపై ఖర్చు చేసేందుకు మంత్రిత్వశాఖలు ప్రభుత్వ పద్దులో నుంచి నిధులు తీసుకునేందుకు అది వీలు కల్పిస్తుంది కూడా. కేవలం వాణిజ్య కార్యకలాపాలు లేదా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులపైనే కాకుండా మొత్తం భారతీయులందరిపైనా ప్రభావం చూపే ప్రక్రియ అది. ఏ లోక్‌సభ అయినా ఒక సంవత్సరంలో ఆమోదించే అత్యంత ముఖ్యమైన బిల్లులలో అది ఒకటి. చట్ట రూపకల్పన ప్రక్రియ పట్ల ఎంతగా అలసత్వం ప్రదర్శించవచ్చో సూచించేందుకు లోక్‌సభ ఆ బిల్లునే ఎంచుకోవడం గర్హనీయం.

ఇందుకు ఎవరిని నిందించాలి? ఈ ఉదంతంలో ప్రతి ఒక్కరూ నిందార్హులే. తాము చర్చను కోరుతున్నట్లుగా జనం దృష్టిలో పడే మార్గాన్నీ ఎంచుకోకుండానే ప్రభుత్వం ఆర్థిక బిల్లును ఆమోదింపచేసుకున్నందుకు నిందార్హమైనది. ప్రతి ఒక్కరి జీవితాలను ప్రభావితం చేసే బిల్లుపై చర్చించడం కన్నా ఆక్షేపణలు వ్యక్తం చేయడమే ప్రధానమని విశ్వసించినందుకు ప్రధాన ప్రతిపక్షం కూడా నిందార్హమైనదే. తమ వ్యక్తిగత సమస్యలను మించి ఆలోచించలేకపోయినందుకు చిన్న చిన్న పార్టీలను సైతం నిందించవలసి ఉంటుంది. నిజమే. కొన్ని పార్టీలు నిరసనలు వ్యక్తం చేశాయి. కాని అవి చర్చకు అవకాశం కల్పించేందుకు అధికార పార్టీ అర్థమనస్కంగా ఎలా ప్రయత్నించిందో ఆ నిరసనల తీరూ అలాగే ఉంది. ఆర్థిక బిల్లుపై చర్చ జరగకపోవడం ఆందోళనకరమన్నది ప్రతిపక్షాలు భావించినట్లు లేదు. ఇక ప్రభుత్వం అయితే చర్చ లేకపోవడమే మహద్భాగ్యమని సంతృప్తి చెందినట్లున్నది. తమ పార్లమెంటరీ విధుల నిర్వహణలో విఫలం కావడమే కాకుండా అన్ని పార్టీల ప్రతినిధులూ తమను తాము కించపరచుకున్నారనే అనాలి. వారు ముందుగా శాసనకర్తలు, ప్రజా ప్రతినిధులు.

తాజాగా పార్లమెంటు బడ్జెట్ మలి విడత సమావేశాల మొదటి రోజే ఉభయ సభలు అట్టుడికిపోయాయి. తెలుగు దేశం సభ్యులు సభలను స్తంభింపజేశారు. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తొలుత సోమవారం ఉదయం 10 గంటలకు పార్లమెంట్‌ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహం వద్ద నినాదాలతో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం లోక్‌సభ, రాజ్యసభల్లో వెల్‌లోకి దూసుకువచ్చి సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇక పార్లమెంట్ సమావేశాల్లో మరొక సారి టీడీపీ ఎంపీలు, వైసీపీ ఎంపీలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. అంతే కాదు తెలంగాణ రాష్ట్ర ఎంపీలు కూడా ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీకి మద్దతు పలికారు. అయితే ఇన్ని ఆందోళనలు, ఇంత పోరాటం చేస్తున్నా, కేంద్రం మరొక సారి ఏపీకి షాకిచ్చింది. సెంటిమెంట్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోలేం.. ఎన్ని ఉద్యమాలు చేసినా హోదా సాధ్యం కాదని తేల్చి చెప్పేసింది. గతంలో ప్రకటించిన ప్యాకేజీ మాత్రమే ఇవ్వగలమని మొండి చేయి చూపించింది. అంతే కాదు. పన్ను రాయితీలు సాధ్యపడే అవకాశాలు లేవని, ఒకవేళ రాయితీ ఇస్తే రేవు తమిళం, మలయాళం సెంటిమెంట్ అంటూ మరొక ప్రాంతం వారు అంటారని వాదించింది. అప్పుడు వారి సెంటిమెంట్ కూడా పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని ప్రభుత్వం అన్నది.

పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు చూసి చాలా కాలం అయింది. ఈ విషయాన్ని స్వయంగా సీనియర్ పార్లమెంటేరియన్ లాల్ కిషన్ అద్వానీయే ఒక సందర్భంలో చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు ఏమాత్రం సక్రమంగా సాగడం లేదని, ఇది ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదని కూడా తన సొంత పార్టీ సభ్యులను పిలిపించుకుని మరీ ఆయన వివరించారు. అయినా పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేదు. పార్లమెంట్‌లో నెలకొన్న ఇటువంటి దుస్థితికి ఏ పార్టీ కూడా బాధ్యతను తప్పించుకోజాలదు. ఎన్‌డిఏకు సారథ్యం వహిస్తున్న బిజెపి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సభ కార్యకలాపాలకు అంతరాయం కలిగించింది. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు సైతం బిజెపి సభ నడిచేట్లు చూసేందుకు నానా తంటాలు పడుతోంది. ఇక కాంగ్రెస్ అయితే ప్రభుత్వంలో ఉన్నప్పుడు అప్రజాస్వామిక పద్ధతులను అనుసరించావంటూ బిజెపిని నిందించింది. కాని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు అవే ఎత్తుగడలను అనుసరిస్తోంది.

మరొక వైపు అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, జాతీయ, అంతర్జాతీయ కార్పొరేట్ కూటముల రహస్య అజెండాల కారణంగా రాజకీయ పార్టీ వ్యవస్థలు భ్రష్టు పట్టాయి. పర్యవసానంగానే చట్ట సభలు స్వార్థపూరిత రాజకీయ యుద్ధ భూములుగా మారిపోతున్నాయి. సమస్యలపై ప్రజా ఉద్యమాలను చేపట్టకుండా, వాటిపై చట్ట సభల్లో మాత్రం గందరగోళం సృష్టించే పార్టీల ఆచరణ ఆక్షేపణీయం. ప్రజలను ప్రేక్షకులుగా మార్చి చట్ట సభలను పోరాట వేదికలుగా మార్చడం సరి కాదు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రజా వ్యతిరేక బిల్లులను చట్ట సభల్లో పోరాటాల ద్వారా కాక, ప్రజా ఉద్యమాల ద్వారా నిలువరించడంపై రాజకీయ పక్షాలు దృష్టి పెట్టిన నాడు సభల్లో గందరగోళాలు ఉపశమించే అవకాశం ఉంది. ఏమైనా బుధవారం పరిణామాలు లోక్‌సభను, పార్లమెంటరీ ప్రక్రియనే కాకుండా అసలు ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిష్ఠనే దిగజార్చాయి. రాజకీయాలకు అతీతంగా పాలన సాగవలసిన తరుణం ఇదే.

మోడీ-షా ద్వయానికి చెక్ పెట్టిన సిద్దరామయ్య

వంకాయలపాటి రాంబాబు, సూర్య, హైదరాబాద్

- బిజెపి చూపిన బాటలో నడుస్తున్న కన్నడ సిఎం
- సిద్ధూ వ్యూహంతో చీలిన లింగాయత్ సమాజం
- వీరశైవులంతా కాంగ్రెస్ పంచన చేరుతున్న వైనం
- రానున్న ఎన్నికలలో తెలుగువారి ప్రభావం ఖాయం
- ఆంధ్రాకుఅన్యాయంతో బిజెపిని నిలదీస్తున్న జనం



ఉత్తర ప్రదేశ్‌లోని మోడీ-షా ద్వయం అమలు పరచిన ఎలక్షన్;ప్ ఇంజనీరింగ్ విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగిన కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య వారిబాటలోనే భారతీయ జనతాపార్టీ ఓటు బ్యాంకు అయిన లింగాయత్‌వర్గంలో ఓట్లకు బీటలు వేసేందుకు బాటలు వేసారు. లింగాయత్ సమాజాన్ని వీరశైవుల పేరిట నిట్టనిలుగా చీల్చి, మోడీ షా ద్వయాన్ని ఖంగుతినిపించారు. ఎన్నికల గోదాలోతానేమిటో నిరూపించుకున్నారు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్తం కర్నాటకలో తనకు జరిగిన ఓటు బ్యాంకు గండీకి మాచికలు వేసి పూడ్చుకునేందుకే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నది. లింగాయత్ సమాజం సిద్దు పుణ్యమా అని రెండుగా చీలి వీర శైవులు కాంగ్రెస్ పంచన చేరటంతోనే భిజెపికున్న కొద్దిపాటి విజయావకాశాలను గండికొట్టినట్లు అయ్యింది.

ఉత్తర కర్నాటకం, హైదరాబాద్-కర్నాటకలోని 9 జిల్లాలోని మెజారిటీ ఓట్లున్న వీరశైవులు బాహాటంగానే సిద్దరామయ్యకు మద్దతు పలుకుతూ బిజెపి నుంచి పక్కకు తప్పుకున్నట్లు కనిపిస్తోంది. గత 10 నెలలు కాలంగా కర్నాటక నీటి పారుదల శాఖామంత్రి బి పాటిల్ ఆధ్వర్యంలో నూటికి పైగా ధర్నాలు, బహిరంగ సభలు జరిపి, తాము లింగాయత్‌లం కామని, తమను ప్రత్యేక జాతిగా గుర్తించాలని ఎలుగెత్తి చాటి, తమ సామాజిక, రాజకీయ ఉనికిని చాటుకున్నారు. ఇదే అవకాశంగా తీసుకున్న సిదూదవర్గం, వారికి రాజకీయంగా మద్దతు తెలిపి, వారిని రాజకీయంగా తమవైపుకు తిప్పుకోవటంలో కృతకృత్యులయ్యారనే చెప్పకతప్పదు. ఈ తరహా సామాజిక రీ-ఇంజనీరింగ్ 2014 ఎన్నికల తరువాత బిజెపి అగ్రనాయకత్వానికి జరిగిన పెద్ద దెబ్బగా పరిగణించవచ్చు. బహుశా ఈ ఏకైక సమస్యే, బిజెపికి ఉన్న అవకాశాలను రానున్న ఎన్నికలలో దెబ్బతీయటం ఖాయంగా కనిపిస్తోంది.

గ్రామీణ పట్టణ ప్రాంతాల పరంగా రెండు పార్టీల ఓటింగ్ సరళిని ఓ సారి పరిశీలించినట్టయితే, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ మంచి పట్టు సాధించగలిగిటనట్లు స్పష్టమవుతోంది. ఇక నగరాల విషయానికి వస్తే, బెంగళూరు, బెళగాం, హుబ్లీ నగరాలలో కొంత ముందంజలో భారతీయ జనతా పార్టీ ఉన్నట్లు స్పష్టమవుతోంది.

ఒకప్పటి బిజెపి కంచుకోటలయిన బళ్లారీతో సహా ఆ జిల్లా అంతటా కాంగ్రెస్ పవనాలే వీచేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గాలి జనార్ధన రెడ్డి ప్రాబల్యం ఉన్న బళ్లారి జిల్లాలో బిజెపికి, ఆ పార్టీకి ఇటీవలే దెబ్బ తగిలింది. 9 మంది శాసనసభ్యులు ఈ ప్రాంతంలో బిజెపికి ఉండగా, వీరిలో శాసనసభ్యుడు ఆనంద్ సింగ్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిపోయారు. దీంతో బళ్లారిలో కాంగ్రెస్ హవా వీచేందుకు పూర్తి ఆస్కారం ఏర్పడింది. హైదరాబాద్ కర్నాటక ప్రాంతంలోని బీదర్ జిల్లాలోని శక్తివంతమైన నాయకుడు కన్నడ ముక్కల పక్ష పార్టీ వ్యవస్థాపకుడుఅశోక్ ఖేనీ కూడా తన పార్టీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, కాంగ్రెస్‌లో చేరిపోవటంతో ఆ పార్టీకి మరింత బలం చేకూరినట్లయ్యింది.

బీదర్, గుల్బర్గా, రాయచూర్, చిత్రదుర్గ, మండ్య, భాగత్ కోటలో మెజారిటీ ఓట్లు, సీట్లు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అలాగే గదగ్, కొప్పల్, ద్రాణగిరి, చిత్రదుర్గ, మండ్య, మైసూరు, హసన్, నంజనగాడ ప్రాంతాలలో ఈ సారి కూడా కాంగ్రెస్‌కు ఎదురుఉండకపోవచ్చు. ఇక బిజెపి విషయంకొస్తే, బెంగళూరు, బెళగాం, హుబ్లి నగరాలతో పాటు షిమోగా, ఉత్తర, దక్షిణ కన్నడ జిల్లాలోంఎ ఆ పార్టీకి కొమ్ముగాసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలోని బిజెపి వర్గ పోరుతో సతమతమవుతోంది. దీనిని నిలువరించగలిగితే కొంత మేర ఓట్లు దక్కించుకునే ఆస్కారం ఉందని సొంత పార్టీ నేతలే చెప్తున్నారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీలోనూ వర్గపోరు లేకపోలేదు. అయితే ఇవన్నీ రాష్టమంత్రి డి. శివకుమార్ మీద కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ ఆగ్రనాయకత్వం జరిపించిన సిబిఐ, ఇడి దాడుల దరిమిలా కాంగ్రెస్‌లో ఐక మత్యానికి బాగానే సహకరించాయి. దీంతో పార్టీలోని విభేదాలు దాదాపు సమసిపోయినట్లేనని ఆ పార్టీ వర్గాలు చెపుతున్నాయి. రానున్న ఎన్నికల నాటికి ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం నిలబెట్టుకోవటం కాంగ్రెస్‌కు పెద్ద కష్టం కాకపోవచ్చు.

ఇక ఈ ఎన్నికలలో తెలుగువారి ప్రభావం అధికంగా ఉండే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బెంగళూరు నగరంలోని 17 నియోజక వర్గాలలో పార్టీల గెలుపు ఓటమిని నిర్దేశించగల స్థాయిలో తెలుగువారున్నారనటంలో అతిశయోక్తి కాదు. అలాగే బళ్లారి, హొస్పేట్, సింధనూరు, గంగావతి, మాన్వి, గదగ్, రాయచూర్ జిల్లాలలోని దాదాపు 27 నియోజకవర్గాలలో కూడా ఎన్నిక ఫలితాలని శాసించే సంఖ్యలో తెలుగువారు ఉండటం విశేషం. ముఖ్యంగా బళ్లారి, సింధనూరు, గంగావతి జిల్లాలోని చాలా మంది తెలుగు వారు గత ఎన్నికలలో బిజెపికి ఓటు బ్యాంకుగా ఉన్నారు. వీరంతా తమ సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందన్న ఆగ్రహం వారిలో వ్యక్తమవుతోంది.

ఈ క్రమంలో బిజెపిపై తెలుగువారి కోసం కాంగ్రెస్‌కు వరంగా మారే ఆస్కారం కనిపిస్తోంది. గత ఎన్నికలలో బిజెపికి పడిన తెలుగువారి ఓట్లు ఈ సారి గంపగుత్తగా హస్తం పార్టీకి పడనున్నట్లు అక్కడి వర్గాలు ఆసాభావం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా తమని వంచించిన బిజెపి అగ్రనాయకత్వంపై పగదీర్చుకునే అవకాశం తెలుగు ప్రజలకు అందివచ్చినట్లు గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి ఇది మంచి అవకాశంగా కనిపిస్తోంది. తెలివిగా పావులు కదిపి, కర్నాటకలోని ఈ ప్రాంతాలలోని తెలుగువారిని ఉత్తేజపరిచి, తెలుగురాష్ట్రాలకు బిజెపి చేసిన నష్టాన్ని వారికి స్పష్టంగా వివరించగలిగితే భారతీయ జనతా పార్టీ ఆశలు గాలిలోనే గల్లంతు అయ్యే అవకాశాలు ఖాయంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఇదే విషయంపై సామాజిక మీడియాలో బిజెపికి వ్యతిరేకంగా కనిపిస్తున్న వ్యాఖ్యానాలు ఇక్కడి తెలుగువారిపై తీవ్ర ప్రభావం చూపే ఆస్కారం కనిపిస్తోంది.

తెలుగుదేశం పార్టీ ఈ తరహా వ్యూహాలకు దిగే ఆస్కారం ఉందని, కన్నడ నాట తెలుగువారిని ప్రభావితం చేసేందు యత్నం చేసేలా ఉందని గమనించిన భారతీయ జనతా పార్టీ ఆగ్రనాయకత్వం ఇప్పటికే ఈ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్‌కి చెందిన పలువురు అద్దె నేతలను రంగంలోకి దించింది. ఈ ప్రాంతాలలో కాంగ్రెస్ నుంచి కమలం తీర్థం అందుకున్న ఓ నాయకురాలు ఇందుకు సంబంధించిన బాధ్యతలు అందుకుని, ప్రచారాన్ని ప్రారంభించడం విశేషం. అయితే భాజపాకు అనుకూలంగా ఆమె ప్రచారాన్ని వ్యతిరేకించడంతో పాటు తెలుగువారు ఆమెకు, బిజెపి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తుంటంతో ఆ పార్టీ వర్గాలకు ఏం చేయాలో పాలుపోవటం లేదని సమాచారం అందుతోంది.

ఇక గోరఖ్‌పూర్, పూల్పురు, ఆరారియా ఉప ఎన్నికలలో చతికిల్ల బడిన భారతీయ జనతా పార్టీ, ప్రధాని మోడీ వ్యతిరేకత, అమిత్ షా ఏకపక్ష నిర్ణయాలు కన్నడ నాట పాగా వేయాలన్న వారి ఆశలన్నీ అడియాసలే అయ్యేలా కనిపిస్తోంది. ఏతావాతా కన్నడ నాట కాంగ్రెస్ పార్టీ 140కి పైగా సీట్లు సాధించి అధికారాన్ని నిలబెట్టుకునే ఆవకాశాలు ఎక్కువగా ఉండటం కమలనాథులను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. రానున్న ఎన్నికలలో అధికారం అందుకోవాలన్న గంపెడాశతో ఉన్న భారతీయ జనతాపార్టీ 50-55 స్థానాలు మాత్రమే గెలుచుకునే అవకాశాలున్నట్లు ఓ అంచనా.

ఏది ఏమైనా కర్నాటక అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2019లో జరగనున్న సాధారణ ఎన్నికల చిత్రపటాన్ని మార్చే అవకాశాలున్న నేపథ్యంలో బిజెపియేతర ప్రభుత్వాలు ఏర్పాటు జరిగే ఆస్కారం ఉంది.

'హోదా' ఇవ్వకుంటే కమలం రెక్కలు విరగడం ఖాయం

రాజశేఖర్ ఎల్, ఒంగోలు

- అదుగో ఇదిగో అని నమ్మించి మోసం చేసిన బిజెపి
- పార్లమెంటు సాక్షిగా ఏర్పడిన చట్టం తుంగలోకి
- ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదని ప్రధాని మోడీ
- జనం ముక్త కంఠంతో కోరుతున్నా పట్టని పాలకుడు
- ప్యాకేజీ నిధులు ఇవ్వకుండా తాత్సారం ఎందుకు?




మొండి వాడు రాజుకన్నా బలవంతుడు అన్నది సామెత, కానీ ఈ దేశంలో రాజే మొండి వాడు అయితే? పరిస్థితి ఎపి హోదా సమస్య చెప్పకనే చెపుతోంది. 14వ ఆర్థిక సంఘంసిఫార్సు కుంటిసాకుగా చూపిప్రత్యేక హోదా లేదని ఒక్క ముక్కలోతేల్చి 5 కోట్ల ఆంధ్రుల ఆశలపై బిజెపి నీళ్ళ కురిపించింది. 2014 లో అప్పటి ప్రధాని మన్మోహన్ 5 ఏళ్ల హోదా ఇస్తున్నట్లు ప్రకటించగా, ప్రతిపక్షంలోని బిజెపి నేతలు కాదు కూడదని ఏకంగా 10 సంవత్సరాలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేసిన మాట గాలికొదిలేసి...తిరిగి జనంపై ఎదురుదాడి చేస్తున్నారు.

2010లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక హోదాతో 11వ రాష్ట్రం ఉత్తరాఖండ్ ఏర్పడిన నాటికి అక్కడ అధికారంలో ఉన్నది బిజెపి ప్రభుత్వం అన్నది గమనార్హం. రాపీ 2014లో పార్లమెంటులో ఆంధ్ర రాష్ట్ర విభజన ఆమోదం జరిగినప్పుడు రాష్ట్రానికి ఏమి ఇస్తామన్నారో తెలిసినా, తాము చిన్న రాష్ట్రాలకు అనుకూలం అనినొక్కి వక్కాణించేబిజెపిఆంధ్ర రాష్ట్రం పట్ల వ్యవహరిస్తున్న తీరుఅసమంజసం. దీనికి తోడు మండుతున్న వుండు మీద కారం చల్లి, బాధ పడొద్దని ఓదార్చినట్లు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చేస్తున్న వ్యాఖ్య లు తెలుగువారిని మరింత బాధిస్తున్నాయి. ఎన్నెన్నో చట్టాలు, రాజ్యాంగాన్ని సైతం మార్చేసుకున్న ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వటంపై కేంద్రం తలుచుకుంటే ఎందుకు సాధ్యం కాదు? దేశంలోని 11 రాష్ట్రాలు(అస్సాం, మణిపూర్, మిజోరం, మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కాశ్మీర్) గడ్గిల్ ముఖర్జీ సూత్రాన్ని అనుసరించి ప్రత్యేక హోదా పొంది రాష్ట్రంలో అమలు చేసే పథకాల ఖర్చులో 90% నిధులు కేంద్రం నుంచి పొందుతుండటంతో ఆ రాష్ట్రాలు తమ ఆర్థిక స్థితులను తొందరగా మెరుగుపరుచుకోవటం సాధ్యమవుతోంది.

కాని హోదా అదుగో, ఇదిగో అని ఊరిస్తూవచ్చిన బిజెపి, ప్రత్యేక హోదా లేదని తేల్చి చెప్పింది. చివరికి నిరాశే మిగిలింది. సాక్ష్యాత్తూ ఉప రాష్ట్రపతే మన తెలుగు వాడు అయినా మనకి న్యాయం జరగకపోవటం బాధాకరం. పార్లమెంటు సాక్షిగా జరిగిన విభజన చట్టం లో ఉన్నది, చెప్పినది అమలు చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నవుడు తెలుగుదేశం పార్టీ ఎంపి లు రాజీనామా చేసి కేంద్రం పై ఒత్తిడి తీసుకువస్తుంటే, మరో ప్రక్క వైసిపి అవిశ్వాస తీర్మానం అంటు ఒత్తిడి తేవటానికి ప్రయత్నిస్తోంది. రాష్టరలో ఏ చర్చా కార్యక్రమం గమనించినా, వాదనలు వేరైనా, వెళ్ళాలని సూచించే దారులలో భేదం ఉన్నా, అనుసరించాల్సిన విధానం వేరైనా, అందరి గమ్యం మాత్రం 'ప్రత్యేక హోదా'నే. విచిత్రమేమిటంటే ప్రత్యేక హోదా కోరుతూ కేంద్రంలోని టిడిపి మంత్రులు రాజీనామా చేయగానే, ఇటు రాష్ట్రంలోని బిజెపి మంత్రులు .రాష్ట్ర కేబినేట్ నుంచి వైదొలగాలన్న నిర్ణయం వెనుక ఆంతర్యం వారికే ఎరుక. ఆంధ్రులప్రత్యేక హోదా డిమాండ్ న్యాయమనిపించలేదో ఏమో.

ఆంధ్రప్రదేశ్‌తో పాటు బీహార్, జార్ఖండ్, ఒడిషా, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలు కూడా తమకు ప్రత్యేక కేటగిరీ హోదాఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. వీటిలో బీహార్, జార్ఖండ్, ఒడిషా వెనుకబడిన రాష్ట్రాలు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదాఇచ్చిన పక్షంలోవిభజించ బడిన రాష్ట్రాలైనజార్ఖండ్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలుకూడా ప్రత్యేక హోదాకోసం గట్టి పట్టు పట్టవచ్చని బహుశా కేంద్రం భావిస్తూ ఉండవచ్చు. కానీ,ప్రభుత్వమే ఇచ్చిన ప్రత్యేక హోదా వాగ్దానాన్ని నిలువుకోక పోవటం ఎంతమాత్రం సమర్ధనీయం కాదు. నాకేంటి నష్టం? అన్న రీతిలో అధికార బిజెపి వ్యవహరించటం తెలుగు వాడి మనోభావాలను దారుణంగా దెబ్బ తీస్తోంది. 2014లో ఆంధ్ర ప్రజల కోపానికి గురైన కాంగ్రెస్ పార్టీ పరిస్థితిఎంత దారుణంగా మారిందో అందరికీ తెలుసు. తెలుగు ఓటరును అంత తక్కువ అంచనా వేసి, వారి మనోభావాల మీద, అభివృఎద్ధి మీద దెబ్బ తీసే వారు ఎవరైనా తెలుగు వాడి ఆగ్రహానికి గురికాక తప్పదు, సమయం వచ్చినప్పుడు అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

దిశ మారిన ఋతు 'పవనం'



అప్పుడప్పుడూ వాయుగుండాలు దిశ మారుతుంటాయి. విశాఖ తీరం దాటుతుందని భావిస్తే దారి మార్చి కళింగపట్నం తీరం దాటేస్తుంది. వాతావరణ శాఖ తెల్లమొగం వేస్తుంది.

నిన్న పవన్ ప్రసంగంలో ట్విస్టులు ఎవరూ ఊహించనివి. గత నాలుగేళ్లుగా ఆయన నడక చూస్తున్న వాళ్ళు, ఈసారి కూడా ఎప్పటి లాగే అలానే ఉండొచ్చు అనుకున్నారు. ఢిల్లీని నిలదీసి, ఎంపీల్ని కొందర్ని కడిగేసి, ప్రతిపక్షాన్ని చెరిగేసి, అధికార పక్షం దగ్గరకు చేరేసరికి, మొహమాట పడి , బలహీన పడిపోతుంది పవన ప్రభావం అనుకున్నారు. అందరి అంచనాల్ని తల్లక్రిందులు చేస్తూ ఈ సారి అధికారిక పక్షం పైనే కేంద్రీకృఎతమైంది. ఉరుముల్లేని పిడుగులు, వడగళ్ళు .. ఒకటేమిటి అన్నీ ఒక్కుమ్మడిగా ముంచేసినట్టే. అయితే రాజకీయ యుద్ధాల్ని, వాటి వ్యూహాల్ని పక్కకు పెట్టినా పవన్ 'ప్రత్యేక హోదా'కోసం కేంద్రంతో పోరాడుతానని చెప్పారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానన్నారు. రాష్ట్రం తరువున ప్రత్యేక హోదా కోసం మరో బలమైన గొంతు కలవడం ముదావహం.

వైకాపా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టబోతోంది. తెదేపా తన ధోరణిలో అదే అంశంపై పోరాడుతోం ది. ఇప్పుడు పవన్ కూడా అదే లక్ష్యం కోసం జత కలవడం రాష్ట్రానికి మంచిదే. రాష్ట్రంలో విభజన హామీల అమలు, ప్రత్యేక హోదా కోసం ప్రజల ఆరాటాన్ని ఈ పోరాటాలు ప్రతిబింబిస్తాయి. కేంద్రానికి తాను జవాబు చెప్పక తప్పని స్థితిని కల్పించడానికి దోహదపడతాయి.

-డా. డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీపురం. విజయనగరం జిల్లా

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e

చరిత్రలో ఈరోజు

మార్చి 16

జననాలు

1901: పొట్టి శ్రీరాములు, ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ ఆమరణ నిరాహారదీక్ష చేసిన అమరజీవి

1917: ఆవుల సాంబశివరావు, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,

1928: ఉష్రశీ, రేడియో వ్యాఖ్యాత మరియు సాహిత్య రచయిత

మరణాలు

1935: జాన్ జేమ్స్ రికర్డ్ మెక్లియాడ్, నోబెల్ బహుమతి పొందిన శాస్త్రవేత్త


1968: సముద్రాల రాఘవాచార్య, నేపథ్యగాయకుడు

1993: శ్రీరంగం గోపాలరత్నం, ఆకాశవాణిలో సంగీత గాయకురాలు.

ఉషశ్రీ


ఉష్రశీ మార్చి 16, 1928న జన్మించి, సెప్టెంబరు 7, 1990న మరణించారు. అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఉష్రశీ ఆకాశవాణి విజయవాడ కేద్రంలో అనేక సంవత్సరాలు పనిచేశాడు. ఆ కాలంలో ఆయన నిర్వహించిన ధర్మ సందేహాలు కార్యక్రమము చాలా పేరు పొందినది. ఆ తరువాత వారం వారం రామాయణ మహా భారతాలను ఆకాశవాణి నుండి ప్రవచనం చేశారు. 1973లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉష్రశీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. శ్రోతలు రేడియోల ముందు మూగేవారు. ఈ విధంగా ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాత మరియు సాహిత్య రచయిత. ఉష్రశీ గారు తన రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగునాట అందరికీ సుపరిచితులు.

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు



పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న జన్మించి, 1953 డిసెంబర్ 15న మరణించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు. పొట్టిశ్రీరాములు కార్యదీక్షను చూసి గాంధీజీ ఇలా అన్నాడు: శ్రీరాములు వంటి దీక్షా పరులు మరో పది మంది ఉంటే, ఏడాదిలో స్వాతంత్ర్యం సాధించవచ్చు. మద్రాసులో శ్రీరాములు అమరజీవియైన ఇంటిని ఆయన స్మృతి చిహ్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాపాడుతున్నది. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్రపభ్రుత్వం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించింది. నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారు.

సముద్రాల రాఘవాచార్య (సీనియర్)



సముద్రాల రాఘవాచార్య జూలై 19, 1902న జన్మించి, మార్చి 16, 1968న మరణించాడు. తెలుగు సినిమా పరిశ్రమలో సముద్రాల సీనియర్‌గా ప్రసిద్ధి చెందిన రచయిత, నిర్మాత, దర్శకుడు మరియు నేపథ్యగాయకుడు. ఈయన కుమారుడు సముద్రాల రామానుజాచార్య సముద్రాల జూనియర్‌గా తెలుగు చిత్ర పరిశ్రమ పరిచయము. పి.వి.దాసు నిర్మించిన శశిరేఖా పరిణయం సినిమాకు కొన్ని సన్నివేశాలు వ్రాయడంతో సినీ వ్యాసంగాన్ని ప్రారంభించిన సముద్రాల వందకు పైగా సినిమాలకు స్క్రిప్టులను వ్రాశాడు. ఈయన వినాయకచవితి, భక్త రఘునాథ్, బభ్రువాహన సినిమాలకు దర్శకత్వం కూడా వహించాడు. కనకతార నిర్మాణ సమయంలో బి.యన్.రెడ్డి, హెచ్.ఎం.రెడ్డిలు రోహిణీ పిక్చర్స్ అనే సినీనిర్మాణ సంస్థను స్థాపించి గృహలక్ష్మి సినిమాకు ఇతడిని రచయితగా పెట్టుకున్నారు. తరువాత బి.యన్.రెడ్డి రోహిణి సంస్థనుండి బయటకు వచ్చి వాహినీ సంస్థను స్థాపించాడు. వాహిని సినిమాలకు సముద్రాల ఆస్థాన రచయితగా మారిపోయాడు. ఇతడు దాదాపు 80 చిత్రాలకు పనిచేసి సుమారు 1000 పాటలను రచించాడు.

t p a g e



ప్రపంచంలో అతిపెద్ద పన్నురేటు భారత జీఎస్టీయే

న్యూఢిల్లీ: ప్రపంచ దేశాల్లో అత్యధిక పన్ను రేటు కలిగిన దేశంగా ఇండియా ఉందని వరల్డ్ బ్యాంకు పేర్కొంది. జీఎస్టీ పన్ను విధానం కలిగిన 115 దేశాల పన్ను చెల్లింపుల విధానాలను అధ్యయనం చేసిన తరువాత వరల్డ్ బ్యాంక్ ఈ ప్రకటన చేయడం విశేషం. కాగా, ఏకీకృతపన్ను విధానం పేరిట ప్రతిష్ఠాత్మకంగా ప్రధాని నరేంద్ర మోదీ గత జూలై 1 నుంచి జీఎస్టీని అమలులోకి తెచ్చారు. దీనిపై వరల్డ్ బ్యాంక్ పలు కీలక వ్యాఖ్యలు చేసింది. జీఎస్టీ విధానం చాలా క్లిష్టమైనదని పేర్కొన్న వరల్డ్ బ్యాంక్, ప్రపంచంలో రెండో అతిపెద్ద పన్ను రేటు భారత్ దేనని స్పష్టం చేసింది. జీఎస్టీలో భాగంగా భారత్ లో ప్రస్తుతం ఐదు పన్ను శ్లాబులున్నాయని తెలిపింది. 0 శాతం, 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం పన్ను విధానాలు అమలులో ఉన్నాయని చెప్పింది. ఈ ఐదు శ్లాబులు కాకుండా బంగారానికి ప్రత్యేకంగా 3 శాతం పన్ను విధానం, విలువైన రాళ్లకు 0.25 శాతం పన్ను విధానం అమలులో ఉందని వరల్డ్ బ్యాంక్ తెలిపింది. జీఎస్టీ నుంచి ఆల్కాహాల్, పెట్రోలియం, స్టాంపు డ్యూటీలు, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రిసిటీ డ్యూటీలను మినహాయించారని గుర్తుచేసింది. జీఎస్టీని ప్రపంచ వ్యాప్తంగా అమలు చేస్తున్న దేశాల్లో 49 దేశాలు ఒకే శ్లాబును కలిగి ఉన్నాయని చెప్పింది. మరో 28 దేశాలు రెండు శ్లాబులను కలిగి ఉన్నాయని తెలిపింది. కేవలం భారత్ తో కలిపి ఐదు దేశాలే నాలుగు లేదా అంతకంటే ఎక్కువ జీఎస్టీ శ్లాబులు కలిగి ఉన్నాయని వరల్డ్ బ్యాంక్ వెల్లడించింది.



15-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	33,818.22	ఆరంభం	10,405.45
గరిష్ఠం	34,067.24	గరిష్ఠం	10,418.75
కనిష్ఠం	33,731.63	కనిష్ఠం	10,350.30
ముగింపు	**33,685.54**	ముగింపు	**10,360.15**
మార్పు (పా)	-150.20	మార్పు (పా)	-50.75
మార్పు (శా)	-0.44	మార్పు (శా)	-0.49

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,828.17	-52.00	-0.48
S&P BSE SENSEX Next 50	33,390.84	+27.67	+0.08
S&P BSE 100	10,730.03	-42.13	-0.39
S&P BSE Bharat 22 Index	3,551.01	-17.83	-0.50

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
MMTC	62.10	+10.35	+20.00
JPASSOCIAT	19.15	+2.85	+17.48
CENTRALBK	87.10	+11.75	+15.59
HINDCOPPER	74.20	+8.60	+13.11
FRETAIL	557.90	+44.95	+8.76

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
HDIL	43.05	-1.50	-3.37
CANFINHOME	532.20	-16.95	-3.09
KPRMILL	679.70	-19.30	-2.76
DISHTV	69.25	-1.95	-2.74
IOC	192.15	-5.40	-2.73

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
INDHOTEL	133.00	1033.43	79242167
BAJAJELEC	608.50	168.18	2691940
CENTRALBK	87.10	131.16	15603269
TATAMOTORS	353.05	93.12	2625555
IDBI	78.90	91.48	11733263

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**64.9875**	యూరో	**80.5845**
యన్	**60.9900**	పౌండ్	**90.8265**

పీఎన్‌బీ నుంచి మాత్రమే నకిలీ ఎల్ఓయూలు

● స్పందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ● అన్ని ఎల్ఓయూలనూ పరిశీలించామన్న ఎస్‌బీఐ ● పంజాబ్ నేషనల్ బ్యాంకులో వెలుగు చూసిన మరో కుంభకోణం ● ముంబైలోని ఓ శాఖలో రూ.9.1 కోట్ల మోసం ● చంద్రి పేపర్ అండ్ అలైడ్ ప్రొడక్ట్స్ అధికారుల పాత్ర ● తన వెబ్ సైట్లో వెల్లడించిన సీబీఐ

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో రూ.12వేల కోట్ల కుంభకోణం నేపథ్యంలో లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్స్(ఎల్ఓయూ) జారీ చేయకుండా ప్రభుత్వ రంగ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) నిషేధం విధించింది. ఈ సందర్భంగా ఎల్ఓయూల జారీపై ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) స్పందించింది. పీఎన్‌బీ మినహా ఇంతవరకూ ఏ బ్యాంకులు నకిలీ ఎల్ఓయూలు గానీ, అనధికారిక ఎల్ఓసీలు(లెటర్ ఆఫ్ క్రెడిట్) గానీ ఇవ్వలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంకు సీనియర్ అధికారులు మీడియాకు వెల్లడించారు. అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు తాము జారీ చేసిన ఎల్ఓయూలను పరిశీలించాయి. పీఎన్‌బీ జారీ చేసినవి మినహా మిగతా అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇచ్చిన ఎల్ఓయూలు ధ్రువీకృతమైనవే అని ఎస్‌బీఐ అధికారులు తెలిపారు.

బ్యాంకులు జారీ చేసే ఎల్ఓయూల ద్వారా ఖాతాదారులు విదేశాల్లోని భారతీయ బ్యాంకుల శాఖల నుంచి రుణాలు పొందవచ్చు. అయితే ఇటీవల పీఎన్‌బీలో ఈ అక్రమ ఎల్ఓయూల వ్యవహారం వెలుగుచూసిన విషయం తెలిసిందే. వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఆయన బంధువు మెహుల్ ఛోక్సీ తదితరులు అక్రమంగా బ్యాంకు నుంచి ఎల్ఓయూలు పొంది వేల కోట్ల రూపాయల రుణాలు పొందినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ కుంభకోణం సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో స్పందించిన ఆర్‌బీఐ ఈ తరహా మోసాలు మరోసారి జరగకుండా ఉండేందుకు ఎల్ఓయూల జారీపై నిషేధం విధించింది.

కాగా, రూ.13,000 కోట్ల కుంభకోణంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రభుత్వరంగ పంజాబ్ నేషనల్ బ్యాంకులో మరో



కుంభకోణం వెలుగు చూసింది. ముంబైలోని ఓ శాఖలో 9.1 కోట్ల రూపాయిల కుంభకోణంలో చంద్రి పేపర్ అండ్ అలైడ్ ప్రొడక్ట్స ప్రైవేటు లిమిటెడ్ అధికారుల పాత్ర ఉందని సీబీఐ తన వెబ్ సైట్ లో పేర్కొంది. వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఆయన బంధువు గీతాంజలి జెమ్స్ అధినేత మేహుల్ చోక్సీలు కలసి పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ మోసానికి పాల్పడిన విషయం విదితమే. ముంబై శాఖ నుంచి ఎల్ వోయూలు సంపాదించి రూ.13,000 కోట్ల మేరకు రుణాలు పొంది తిరిగి చెల్లించకుండా విదేశాలకు పరారయ్యారు. ఈ కేసు విషయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మరో ఏడు దేశాలకు బుధవారం లేఖలు రాసింది. ఈ దేశాల్లో నీరవ్ మోదీ, చోక్సీలకు వ్యాపారాలు ఉన్నాయి.

నీరవ్ ఎఫెక్ట్: విల్‌ఫుల్ డిఫాల్టర్లకు చెక్: అతిపెద్ద బ్యాంకింగ్‌స్కాం పీఎన్‌బీ (పంజాబ్ నేషనల్ బ్యాంకు) కుంభకోణం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగుతోంది.. భారీ ఎత్తున బ్యాంకుల నుంచిరుణాలను తీసుకొని విదేశాలకు చెక్కేస్తున్న ఘరానాబాబులకు చెక్ పెట్టేలా కఠిన చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో బ్యాంకు మోసాలకు పాల్పడేవారు దేశం విడిచి వెళ్లిపోకుండా ఆంక్షలు తీసుకురావాలని యోచిస్తోంది.

గతంలో జరిగిన తప్పులు మళ్లీ రిపీట్ కాకూడదనే యోచనలోనే బ్యాంకులకు భారీగా బకాయి బడిన, అక్రమాలకు పాల్పడిన వారికి సంబంధించి ఒక భారీ జాబితాను కూడా తయారుచేసినట్టు సమాచారం. బ్యాంకు రుణాలు ఎగవేయడంతోపాటు, మోసపూరిత లావాదేవీలకు పాల్పడిన కేసుల్లో నిందితులు లేదా ఆ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు ఉన్నారట. పేరు చెప్పడానికి నిరాకరించిన ఓ అధికారి ఈ విషయాలను వెల్లడించారు. ఇలాంటి కేసులకు సంబంధించి మొత్తం 400 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదార్లను గుర్తించిందని తెలిపారు. వీరిలో దాదాపు 91 మంది ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారుల లిస్ట్‌ను తయారు చేసినట్టు వెల్లడించారు. అంతేకాదు వీరు దేశం విడిచి వెళ్లకుండా నిషేధం విధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందట. అయితే దీనిపై ఆర్థికశాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

కాగా వేలకోట్ల రూపాయల ఎగ్గొట్టిన విదేశాలకు పారిపోయిన విజయ్‌మాల్యాను తిరిగి దేశానికి రప్పించేందుకు కేంద్రచేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికీ ఫలించలేదు. దీనికితోడు ఇటీవలి వజ్రాల వ్యాపారి నీరవ్‌మోదీ, మెహుల్ చోక్సీ, రొటోమ్యాక్ కుంభకోణాలు ప్రకంపనలు రేపాయి. ఈ నేపథ్యంలో రూ. 50కోట్లకు పైబడి బ్యాంకు రుణాలు పొందాలంటే ఆ ఖాతాదారులు పాస్‌పోర్టు వివరాలను అందించడం తప్పనిసరని ఇటీవల ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

వారిని దేశం విడిచి వెళ్లనివ్వబోం

● 91 మందితో జాబితా సిద్ధం ● మొత్తం 400 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారులు ● అందరూ రుణాలు ఎగ్గొట్టిన వారే ● వెల్లడించిన ఉన్నతాధికారులు

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం ప్రభావంతో బ్యాంకు మోసాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. మోసాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని యత్నిస్తోంది. ముఖ్యంగా వారు దేశం విడిచి వెళ్లిపోకుండా ఆంక్షలు తీసుకురావాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే దేశం విడిచి పారిపోతారు అని భావిస్తున్న వారి జాబితాను తయారుచేసిందట. వీరంతా బ్యాంకు రుణాలు ఎగ్గొట్టిన, మోసపూరిత లావాదేవీలకు పాల్పడిన కేసుల్లో నిందితులు లేదా ఆ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులే. ఈ మేరకు పేరు చెప్పడానికి నిరాకరించిన ఓ అధికారి ఈ విషయాలను వెల్లడించారు. ఇలాంటి కేసులకు సంబంధించి మొత్తం 400 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదార్లను గుర్తించగా అందులో 91 మందితో ప్రభుత్వం జాబితాను తయారుచేసినట్లు తెలుస్తోంది. వీరు దేశం విడిచి వెళ్లకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఆర్థికశాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా, ఇప్పటికే రూ. 50 కోట్లకు పైబడి బ్యాంకు రుణాలు ఇవ్వాలంటే ఆ ఖాతాదారుల పాస్‌పోర్టు వివరాలను ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. ఒకవేళ ఆ ఖాతాదారులు మోసానికి పాల్పడినట్లు తేలితే సదరు వ్యక్తి పాస్‌పోర్టు వివరాలను బ్యాంకులు విదేశాంగ శాఖకు అందిస్తాయి. అప్పుడు వారు దేశం విడిచి వెళ్లకుండా విదేశాంగ శాఖ నిఘా పెడుతుంది అని సదరు అధికారి తెలిపారు.

వేసవి పర్యటనలపై ఖర్చుకు వెనుకాడని భారతీయులు

KAYAK

ముంబై:ప్రపంచంలో అగ్రగామి ట్రావెల్ సెర్చ్ ఇంజన్ కయాక్ ఇటీవల భారతీయల పర్యటనలపై సర్వే నిర్వహించి ఫలితాలు వెల్ల డించింది. ఈ నేవేదిక ప్రకారం దేశంలోని 45 శాతం ప్రజలు ఈ వేసవిలో లక్ష రూపాయల వరకూ ఖర్చు చేసేందుకు ప్లాన్ చేసుకుంటున్నారని వెల్లడైంది. అలాగే 38శాతం ప్రజలు తమ షాపింగ్, ఫుడ్ ఇతర అవసరాలకన్నా పర్యటనలపై ఖర్చు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని తేలింది. 36 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసు కలిగినవారు పర్యటనలపై అమితమైన మోజు కలిగివున్నారని వెల్లడైంది. 16శాతం భారతీయులు ప్రస్తుత వేసవిలో ఖచ్చితంగా పర్యటించాలని భావిస్తున్నారని తేలింది.అలాగే 16శాతం ప్రజలు ఈ సమ్మర్ పర్యటనల కోసం రూ. 3 లక్షల వరకూ ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సర్వేలో వెల్లడైంది.

అత్యుత్తమ ఫారిన్ ఎక్ఛేంజ్ కంపెనీగా సెంట్రమ్ డైరక్ట్



న్యూఢిల్లీ: తమిళనాడు టూరిజం అవార్డుల మూడవ ఎడిషన్ కార్యక్రమంలో భారతదేశపు అగ్రగామి ఫారిన్ ఎక్ఛేంజ్ కంపెనీ, సెంట్రమ్ గ్రూపులో భాగమైన సెంట్రమ్ డైరక్ట్ లిమిటెడ్ బెస్ట్ ఫారిన్ ఎక్ఛేంజ్ కంపెనీగా అవార్డును తన ఖాతాలో వేసుకుంది. చెన్నైలో మార్చి 14వ తేదీ నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ ప్రాంతీయ డైరక్టర్ సంజయ్ శ్రీవత్స్ చేతుల మీదుగా సెంట్రమ్ డైరక్ట్ రిటెయిల్ విభాగాధిపతి వి ప్రకాశ్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తమిళనాడులో తన వ్యాపార విస్తరణ, ప్రాంతీయ సేవల విస్తరణ, ఆవిష్కరణ - సాంకేతికత, ట్రాక్ రికార్డుల విషయంలో పలు కొలమానాలను అనుసరించుకుంటూ వస్తున్న నేపథ్యంలో సెంట్రమ్ డైరక్ట్ ఈ అవార్డును దక్కించుకుంది. తమిళనాడు టూరిజం అవార్డులు అనేవి రవాణా, టూరిజం పరిశ్రమలో చేసిన సేవలకు గుర్తింపుకు అందిస్తున్న ప్రోత్సాహంగా ఉంది.

భారత వృద్ధి అంచనా 7.3 శాతం

తదుపరి ఆర్థిక సంవత్సరంలో 7.5 శాతం - అంచనా వేసిన క్రెడిట్ రేటింగ్ ఏజన్సీ ఫిచ్

న్యూఢిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరం(2018-19) భారత వృద్ధి రేటు 7.3శాతానికి చేరొచ్చని క్రెడిట్ రేటింగ్ సంస్థ ఫిచ్ అంచనా వేస్తోంది. ఇక ఆ తర్వాత సంవత్సరం అంటే 2019-20లో వృద్ధిరేటు 7.5శాతానికి పెరగొచ్చని భావిస్తోంది. ఈ మేరకు ఫిచ్ తమ గ్లోబల్ ఎకనమిక్ అవుట్‌లుక్ నివేదికలో పేర్కొంది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికైతే 6.5శాతం వరకు ఉండొచ్చని అంచనా వేస్తోంది. 2016లో పెద్దనోట్ల తర్వాత భారత్‌లో నగదు కొరత ఏర్పడినప్పటికీ 2017 జూన్ నాటికి తిరిగి మామూలు స్థితికి వచ్చిందని ఫిచ్ తెలిపింది. ప్రస్తుతం నోట్ల రద్దుకు ముందు నగదు చలామణి ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉందని వెల్లడించింది. ఇక 2017 జులైలో వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) అమలు నేపథ్యంలో ఎదురైన ఇబ్బందులు కూడా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయని తెలిపింది.



గతేడాది అక్టోబర్-డిసెంబరు త్రైమాసికంలో వృద్ధిరేటు 7.2శాతానికి పెరగడమే ఇందుకు నిదర్శనమని పేర్కొంది. ముఖ్యంగా వ్యవసాయం, నిర్మాణం, తయారీ రంగంలో మంచి వృద్ధి నమోదైనట్లు నివేదికలో తెలిపింది. ఇక ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కూడా భారత వృద్ధికి ఊతమిచ్చేలా ఉందని ఫిచ్ అభిప్రాయపడింది. ఇక వచ్చే ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్ల పెంపును ప్రారంభించొచ్చని ఫిచ్ అంచనా వేస్తోంది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 7.3శాతానికి చేరే అవకాశాలున్నాయని ప్రపంచ బ్యాంకు కూడా అంచనా వేసిన విషయం తెలిసిందే. ఫిచ్ నివేదిక ప్రపంచ బ్యాంకు నివేదికకు దగ్గరగా ఉంది.

వాటర్ బేస్‌కు అంతర్జాతీయ గుర్తింపు



హైదరాబాద్: నాణ్యమైన రొయ్యల ఫీడ్ ఉత్పత్తిలో అగ్రగామి సంస్థగా పేరొంది వాటర్ బేస్ లిమిటెడ్ తాజాగా రొయ్యల ఫీడ్ విభాగంలో ఆసియాస్ మోస్ట్ వాల్యుబుల్ బిజినెస్ బ్రాండ్ అవార్డు-2018ను అందుకుంది. సింగపూర్‌లో జరిగిన అసియాన్ బ్రాండ్ అండ్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో ఈ అత్యుత్తమ పురస్కారాన్ని వాటర్‌బేస్ లిమిటెడ్ సీఈవో రమాకాంత్ ఆకుల అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. వాటర్‌బేస్ సంస్థ చరిత్రలో ఇది మరోమైలు రాయి అని పేర్కొన్నారు. భారత్ రొయ్యల ఫీడ్ ఎగుమతిలో వేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. దీనిలో వాటర్‌బేస్ భాగస్వామ్యమైనందుకు ఆనందంగా ఉందన్నారు.

భారత్‌లో కాలుమోపిన ట్రెక్




న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అగ్రగామి సైకిల్ బ్రాండ్‌గా పేరొందిన ట్రెక్ బైస్కిల్ తాజాగా భారతీయ మార్కెట్‌లో కాలుమోపింది. రోడ్లు, పర్వతాలు మొదలైనవాటిపై ప్రయాణించేందుకు అనువైన బైస్కిల్ శ్రేణిని ఆవిష్కరించింది. ఈ నూతన సైకిళ్లను ట్రెక్ ఇండియా కంట్రీ మేనేజర్, జర్మన్ ప్రొఫిషినల్ రోడ్ బైస్కిల్ రేసర్ జెన్స్ వైజెట్ ఆవిష్కరించారు. యుఎస్ఎలోని విస్కాన్సిన్‌లో గల వాటర్‌లూలో 1976లో ఈ ట్రెక్ బైస్కిల్ సంస్థను స్థాపించారు. సంస్థ అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం 100 దేశాలకు తన వ్యాపారాన్ని విస్తరించింది. ఈ సందర్భంగా ట్రెక్ బైస్కిల్ ఇండియా కంట్రీ మేనేజర్ నవనీత్ బంకా మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక సహకారంతో ట్రెక్ సైకిళ్లను రూపొందిస్తుందని తెలిపారు.

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



బెంగళూరు: ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీచైతన్య స్కూల్ నుంచి వంద మంది విద్యార్థులు స్థానం సాధించి చరిత్ర సృష్టించారు. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జడ్జీల సమక్షంలో పోటీని చెన్నై, బెంగళూరులోని స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులు 100 దేశాల పేర్లను, రాజధానులను, మ్యాపులను గుర్తించి ఈ ఘనత సాధించారు. అనంతరం బెంగళూరులోని స్కూల్‌లో ఫలితాలను వెల్లడించారు. ఇంతటి ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ బుక్‌లో స్థానం కలిపించటం గౌరవంగా భావిస్తున్నట్టు జడ్జి రాజేందర్ లుత్రా హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయం వెనుక ఉన్న 'స్టార్ మేవరిక్స్ ఎర్లీ ఎడ్యుకేషన్' ప్రొగ్రాం గురించి శ్రీ చైతన్య అకడెమిక్ డైరెక్టర్ సీమ వివరించారు. ఘనవిజయానిన సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ సిబ్బందికి విద్యాసంస్థల ఛైర్మెన్ బి.యస్. రావు కృతజ్ఞతలు తెలిపారు.

స్పెల్ బీలో గీతాంజలి దేవ్‌శాల ప్రతిభ



హైదరాబాద్: దేశంలో భారీస్థాయిలో నిర్వహించే స్పెల్లింగ్ పోటీ క్లాస్ మేట్ స్పెల్ బీ సీజన్ -10లో ఆన్‌లైన్ సెమీ ఫైనల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. క్లాస్‌మేట్, రేడియో మిర్చి 98.3లు సంయుక్తంగా ఈ పోటీలను మూడు నెలల క్రితం ప్రారంభించాయి. క్లాస్ మేట్ అనేది ఐటీసీ బ్రాండ్‌కు చెందిన నంబర్ వన్ నోట్ బుక్ బ్రాండ్.ఈ సందర్భంగా ఐటీసీ ఎడ్యుకేషన్ అండ్ స్టేషనరీ ప్రొడక్ట్ డివిజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శైలేంద్ర త్యాగి మాట్లాడుతూ క్లాస్ మేట్ విద్యార్థులలోని ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడుతుందన్నారు. అలాగే విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈసారి క్లాస్ మేట్ స్పెల్ బీ పోటీలకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. కాగా ఆన్‌లైన్ టెస్ట్‌లో హైదరాబాద్‌లోని గీంతాంజలి దేవ్‌శాల పాఠశాలకు చెందిన విద్యార్థి మృణాల్ కుట్టేరి విజేతగా నిలిచాడు. మృణాల్ జాతీయ ఫైనల్స్‌లో పాల్గొననున్నాడు.

సిగ్నస్ రేను ప్రవేశపెట్టిన యమహా



న్యూఢిల్లీ: ప్రముఖ వాహన తయారీ సంస్థ ఇండియా యమహా మోటార్ (ఐవైఎం) ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా నెక్స్ట్ జనరేషన్ రియల్ బాయిస్ స్కూటర్‌ను విజయవంతంగా ఆవిష్కరించింది. ఈ నేపథ్యంలో సిగ్నస్ రే-జెడ్ ఆర్ పోర్టు ఫోలియోలో నూతన రంగుల ఎంపికను అందిస్తున్నట్లు ప్రకటించింది. అత్యాధునిక సదుపాయాలతో ఈ వాహనాన్ని మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. ఈ వాహానానికి 4 స్ట్రోక్, ఎస్ఓహెచ్‌సీ, 2 వాల్వ్, 113 సీసీ, బ్లూకోర్ ఇంజన్ మొదలైన హంగులు జతచేర్చినట్లు తెలిపింది. ఈ సందర్భంగా యమహా మోటర్ ఇండియా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ రాయ్ కురియన్ మాట్లాడుతూ గడచిన 2017 వ సంవత్సరంలో సంస్థాగతంగా రికార్డు స్థాయి అభివృద్ధి సాధించామన్నారు.

కొత్త సైబర్ క్రైమ్ ట్యాబ్ న్యాపింగ్

● ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్ ● నిండా మునిగిన ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి ● ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళ ● 7లక్షల డాలర్లు పంపుతానని రూ.6 లక్షల దోపిడీ

న్యూఢిల్లీ: మీరు తరచూ ఫేస్ బుక్ లో విహరిస్తుంటారా? అయితే కాస్తంత జాగ్రత్తగా, తెలివిగా ఉండండి. ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ట్యాబ్ న్యాపింగ్‌కు పాల్పడుతున్నారు. ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి తాజాగా నేరగాళ్ల చేతిలో మోసానికి గురయ్యాడు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

ఢిల్లీలోని మయూర్ విహార్ ప్రాంతానికి చెందిన వ్యాపారికి ఫేస్ బుక్ లో ఓ మహిళ ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి పరిచయం చేసుకుంది. బ్రెజిల్ కు చెందిన ఓ పెద్ద గ్యాస్ కంపెనీలో తనకు పెట్టుబడులు ఉన్నాయని నమ్మబలికింది. ఇద్దరూ వాట్సాప్ లో చాట్ చేసుకున్నారు. ఇద్దరం కలసి వ్యాపారం చేద్దాం. నేను 2.7 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేస్తా అని చెప్పింది. ముందు 7 లక్షల డాలర్లు పంపిస్తానని, ఇందుకు రిజర్వ్ బ్యాంకు నుంచి హామీ కావాలని కహానీ చెప్పింది. డేవిడ్ మార్క్ అనే వ్యక్తిని లైన్లోకి తీసుకొచ్చింది. డేవిడ్ మార్క్ ఢిల్లీకి చెందిన వ్యాపారితో మాట్లాడి బ్రిటన్ నుంచి నగదు పంపేందుకు గాను లావాదేవీ రుసుము చెల్లించాల్సి ఉంటుందని చెప్పాడు. అనంతరం అతడికి ఆర్ బీఐ పేరుతో లింక్ వచ్చింది. అది అచ్చం ఆర్ బీఐ రూపంలో ఉన్న వెబ్ సైట్. ఓ కోడ్, లాగిన్ ఐడీ కూడా ఇచ్చారు. దీంతో అంతా నిజమేనని నమ్మిన ఢిల్లీ వ్యాపారి లావాదేవీ చార్జీల కింద రూ.6 లక్షలను ఆర్ బీఐ ఫేక్ వెబ్ సైట్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేశాడు. అంతే ఆ తర్వాత ఆ సైట్ పనిచేయడం లేదు. దీంతో పోలీసులను ఆశ్రయించాడు. ట్యాబ్ న్యాపింగ్ అంటే ట్యాబ్, కిడ్నాపింగ్ కలయిక అని అర్థం. మాల్వేర్ లను చొప్పించి కీలక సమాచారాన్ని రాబడుతుంటారు.

వాయుసేనలోకి 324 తేజస్ ఫైటర్లు

న్యూఢిల్లీ: 324 తేజస్ ఫైటర్ జెట్లను వాయుసేనలోకి ప్రవేశపెట్టేందుకు భారతీయ వాయుసేన(ఐఏఎఫ్) అంగీకారం తెలిపింది. దీంతో ఎంతోకాలంగా యుద్ధ విమానాల స్క్వాడ్రన్ల కొరతతో ఇబ్బందిపడుతున్న వాయుసేనకు ఊరట లభించనుంది. దాదాపు మూడు దశాబ్దాల పాటుగా అభివృద్ధి దశలో ఉన్న తేజస్ ఫైటర్ జెట్లు అనుకున్న స్థాయి సాంకేతికతతో సిద్ధం కాలేదు.

దాదాపు రూ. 75 వేల కోట్లతో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్) నుంచి 123 తేజస్ మార్క్ 1ఏ జెట్లను కొనుగోలు చేసేందుకు ఐఏఎఫ్ ఒప్పందం కుదుర్చుకుంది. మిగిలిన 201 జెట్లను తేజస్ మార్క్-2 సిద్ధమైన తర్వాత తీసుకుంటామని తెలిపింది. తేజస్ మార్క్ 2ను శత్రుదుర్భేద్యంగా తీర్చిదిద్దాలని ఐఏఎఫ్ డిమాండ్ చేస్తోంది.


డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీవో), ఎరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఏడీఏ), హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్)లు సంయుక్తంగా తేజస్ మార్క్ 2 అభివృద్ధిపై దృష్టిసారించాయి. ప్రపంచస్థాయి ఫైటర్‌గా తేజస్ మార్క్ 2ను రూపొందిస్తే 18 స్క్వాడ్రన్ల తేజస్‌లను తయారు చేసుకోవాలని ఐఏఎఫ్ భావిస్తున్నట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

తేజస్ గంటకు 350-400 కిలోమీటర్ల రేడియస్‌లో మాత్రమే ప్రభావాన్ని



చూపుతోంది. అదే సమయంలో తనతో పాటు కేవలం 3 టన్నుల బరువైన ఆయుధాలను మోసుకెళ్తోంది. మిగిలిన ప్రపంచ దేశాల వద్ద ఉన్న సింగిల్ జెట్ ఫైటర్లు అన్ని తేజస్ కంటే మెరుగ్గా ఉన్నాయి. స్వీడన్ సింగిల్ ఇంజన్ జెట్ ఫైటర్ గ్రిపెన్-ఈ తేజస్‌కు మూడు రెట్ల సామర్థ్యాన్ని కలిగివుంది. గతేడాది జులైలో రెండు తేజస్ ఫైటర్లు ఐఏఎఫ్‌లో చేరిన విషయం తెలిసిందే. వీటి స్క్వాడ్రన్‌కు ఫ్లయింగ్ డాగర్స్ 45 అని పేరు పెట్టారు. 2018-2020ల మధ్య ఈ స్క్వాడ్రన్‌లో పూర్తి స్థాయిలో తేజస్ ఫైటర్లు చేరుతాయి.

సౌరశక్తితో శీతల గదులు: ఐస్‌మేక్



హైదరాబాద్: కూలింగ్ సొల్యూషన్స్ ఎక్విప్‌మెంట్‌లో సుప్రసిద్ధ తయారీ, సరఫరాదారు ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (ఐస్‌మేక్) ఆర్థికంగా అందుబాటు ధరలోని సౌరశక్తియుత కోల్డ్ స్టోరేజీ యూనిట్‌ను మారుమూల ప్రాంతాల్లోని రైతుల కోసం ఆవిష్కరించింది. సరైన నిల్వ ఉష్ణోగ్రత, మౌలిక వసతులు, తగినంత విద్యుత్ సరఫరా అందుబాటులోలేని చోట్ల ఇవి ఉపయోగపడతాయి. ఈ పర్యావరణ అనుకూలమైన, ఇంధన సమర్థత కలిగిన సోలార్ కోల్డ్‌రూమ్‌లకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన రైతుల నుంచి చక్కటి స్పందన లభిస్తుందని కంపెనీ అంచనా వేస్తుంది. ఈ సందర్భంగా ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ సీఎండీ చంద్రకాంత్ పీ పటేల్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని సమూలంగా మార్చడంతో పాటుగా రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదష్టికి అనుగుణంగా ఐస్ మేక్ విజయవంతంగా తమ మొట్టమొదటి పోర్టబల్ సోలార్ ఆధారిత కోల్డ్ స్టోరేజీ రూమ్‌ను ఆవిష్కరించిందన్నారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
16 మార్చి 2018

వెనక్కి తగ్గని టీడీపీ, ఇతర పార్టీలు

- పార్లమెంటు ఉభయ సభల స్తంభన
- తొమ్మిదో రోజూ లోక్ సభ వాయిదా
- ప్రత్యేక హోదా కోసం టీడీపీ, వైసీపీ సభ్యుల పట్టు
- వెల్‌లోకి వచ్చి నినాదాలు
- చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్న ప్రభుత్వం

న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా విషయమై టీడీపీ ఎంపీలు గురువారం కూడా పార్లమెంటు ఉభయ సభలను స్తంభింపజేశారు. ఉదయం లోక్ సభ ప్రారంభమైన తరువాత ప్రత్యేక హోదా ఇవ్వాలనే డిమాండ్‌తో టీడీపీ ఎంపీలు వెల్‌లోకి వచ్చి ప్లకార్డులతో డిమాండ్ చేశారు. టీడీపీకి ఇతర పార్టీలు సైతం వివిధ అంశాల్లో జత కలవడంతో వరుసగా తొమ్మిదో రోజూ సభా కార్యకలాపాలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. ఉదయం సభా కార్యకలాపాలు మొదలైన తరువాత స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టారు. ఇంతలోనే వివిధ పార్టీల సభ్యులు ప్లకార్డులతో తమ సీట్లలో నుంచి లేచి వెల్‌లోకి వచ్చి నినాదాలు అందుకున్నారు. సభ సజావుగా నడిచేందుకు కాంగ్రెస్ సహా అన్ని పార్టీల సభ్యులు వెళ్లి తమ సీట్లలో కూర్చోవాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత కుమార్ కోరారు. పీఎన్‌బీ స్కామ్, కావేరీ నీటి నిర్వహణ బోర్డు, ఏపీకి ప్రత్యేక హోదా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు మంత్రి ప్రకటన చేశారు. అయినప్పటికీ సభ్యులు శాంతించలేదు. దీనితో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన తరువాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. అటు రాజ్యసభ కూడా ప్రతిపక్షాల నిరసనలు, ఆందోళనలతో స్తంభించింది. మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి ఏపీకి ప్రత్యేక హోదాపై చేసిన ప్రకటనతో కాంగ్రెస్ సభ్యులు ఆందోళనకు దిగారు. టీడీపీ, వైసీపీ సభ్యులు ప్రత్యేక హోదా కోసం, టీఆర్ఎస్ ఎంపీ లు రిజర్వేషన్ల పెంపు డిమాండ్‌తో వెల్‌లోకి దూసుకువచ్చి నినాదాలు అందుకున్నారు. దీంతో సభాధ్యక్ష స్థానంలో ఉన్న ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.



అధికారం శాశ్వతం కాదు !

కేసీఆర్ కోసం దేశ ప్రజలు ఎదురుచూపు

మంత్రి కేటీఆర్....



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అధికారం అనేది శాశ్వతం కాదని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కే తారక రామారావు అన్నారు. ఇదే విషయాన్ని స్పష్టమైన సందేశంగా ఢిల్లీ ప్రభుత్వానికి యూపీ పంపించిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో రెండు లోకసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ ఆయన గురువారం ట్వీట్ చేశారు. ఏదీ శాశ్వతం కాదని మరోసారి ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల ద్వారా స్పష్టమైందని కేటీఆర్ అన్నారు. రాజకీయాల్లో జాతీయ పార్టీల పాత్ర తగ్గిపోయిందన్న కేటీఆర్... ఆఖరికి జాతీయ పార్టీలకు డిపాజిట్లు కూడా రాని పరిస్థితి తలెత్తిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అధికార బీజేపీకి ఉప ఎన్నికల్లో ఊహించని పరాజయం ఎదురైన విషయం తెలిసిందే.

వచ్చే సార్వత్రిక ఎన్నికలకు యూపీలో రిహార్సల్‌గా భావించిన ఎన్నికల్లో కమలదళానికి కోలుకోలేని దెబ్బతగిలింది. 30 ఏళ్లుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న గోరఖ్‌పూర్ పార్లమెంటు స్థానంతోపాటు, ఫుల్పూర్ ఎంపీ సీటుకు జరిగిన ఎన్నికల్లో ఎస్పీ–బీఎస్పీ కూటమి అఖండ విజయం సాధించింది. 20 ఏళ్లుగా ఉప్పు నిప్పుగా ఉన్న సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)లు చివరి నిమిషంలో ఒప్పందం చేసుకొని బీజేపీని ఓడించాయి. ఈ నేపథ్యంలో ఒక జాతీయ పార్టీ అయిన బీజేపీకి ఇదికోలుకోలేని దెబ్బ అని సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ మంత్రి కేటీఆర్ కూడా స్పందించారు.

జాతీయ పార్టీలకు కాలం చెల్లింది....

కేసీఆర్ ఎజెండానే జాతీయ ఎజెండా కానుందని ఐటీశాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు. పది పార్టీలతో కూటమి కట్టే ప్రయత్నం తాము చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. గుజరాత్ సీఎంగా మోదీ...తన నమూనా పేరుతో ఎలా జాతీయ రాజకీయాలకు వెళ్లారో, తెలంగాణ నమూనాతో సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాలకు వెళతారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో కేటీఆర్ మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు.

యూపీ, బీహార్ ఉపఎన్నికల ఫలితాలు కేసీఆర్ ఆలోచన ధోరణిని ప్రజలు సమర్థిస్తున్నట్లుగా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తే ప్రజలు పట్టించుకొనే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ నాయకులది అధికార ఆరాటమేనన్న సంగతి ప్రజలకు తెలిసిపోయిందన్నారు. హరీశ్‌రావు




ప్రజల ఆశయాల కోసమే ఆనాడు శాసనసభలో నిరసన వ్యక్తం చేశారన్నారు. ప్రజల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుంటే అధికారం కోసం కాంగ్రెస్ అనవసరసే రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. జాతీయ రాజకీయాలపై కేటీఆర్ స్పందిస్తూ.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ సాధించి కేసీఆర్ ఋణం తీర్చుకున్నారని, భారత పౌరుడిగా కొత్త ఫ్రంట్ ఏర్పాటు చేసి భారతమాత ఋణం కూడా తీర్చుకుంటారని పేర్కొన్నారు. ఇప్పటికే దేశం యావత్తు తెలంగాణ వైపు చూస్తోందన్నారు. కేసీఆర్ సరికొత్త రాజకీయాలకు దేశం యావత్తూ స్పందిస్తోందని చెప్పారు.

సామాన్య ప్రజలకు ఏం కావాలో అదే కేసీఆర్ అజెండాగా ఉంటుందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ,కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ తగిలిందని.. యూపీలో సమాజ్‌వాది పార్టీ గెలుపుతో ప్రజలు ప్రాంతీయ పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారని స్పష్టమైందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు ఇకపై నమ్మే స్థితిలో లేరన్నారు.

కొత్త ఫ్రంట్ ఏర్పాటు కావాలని ప్రజలు దేశవ్యాప్తంగా ప్రజలంతా ఎదురు చూస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

అవసరాలు, లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ : సీఎం కేసీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి ఉన్న ఆదాయ వనరు లను, రాష్ట్రానికి ఉన్న అవసరాలు, ప్రభుత్వ లక్ష్యాలకు మధ్య పూర్తి సమన్వయం కుదురుస్తూ బడ్జెట్ రూపొందించారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రశంసించారు. 2018–19 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి ఉపయోగపడేలా ఉందన్నారు.

పూర్తి సమతు ల్యంతో బడ్జెట్ ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళి కలు సమర్థంగా అమలు చేసే విధంగా వార్షిక ఆర్థిక ప్రణాళిక రూపొందించిన ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక సలహాదారు జీఆర్ రెడ్డిని సీఎం కేసీఆర్ అభినందించారు. ఎక్కువ శాతం ఆధారపడిన వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు ప్రతిపాదించడం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు.

అలా అయితే ప్రజలంతా మోడీతో ప్రేమగా ఉంటారు



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఢిల్లీలో టీడీపీ ఎంపీల నిరసనలహోరు కొనసాగుతోంది. విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళనకు దిగారు. మరోవైపు ఎంపీ శివప్రసాద్ రోజుకొక వేషదారణతో పార్లమెంట్ ఆవరణలో తన నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ ముస్లిం వేషంతో నిరసన తెలిపారు. అల్లాను తాము కోరుకునేది సుఖం, ప్రేమ, గౌరవం, అభివృద్ధి ఇవ్వమని కోరుతున్నామని అన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోదీని కూడా కోరుతున్నామని శివప్రసాద్ అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చి, విభజన హామీలు నెరవేర్చితే ప్రజలంతా మోదీతో ప్రేమగా ఉంటారని అన్నారు. తాము గౌరవంగా ఉంటామని, అభివృద్ధి చెందుతామని ప్రార్థిస్తుంటే తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే పవన్ కల్యాణ్ లాంటి వ్యక్తులను తీసుకువచ్చి తమపై నిందులు వేయిస్తారా? అంటూ ఆయన మండిపడ్డారు. ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోకి వస్తున్న లోకేష్ బాబుపై నిందలు వస్తారా? అంటూ ధ్వజమెత్తారు. అల్లా మిమ్మల్ని చూసుకుంటాడని, మోడీ ఇచ్చిన మాట నెరవేర్చకపోవడం నీచమైన పని అని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

సినిమాలతో మార్చలేము

ఇతరులు ప్రభావితం కావడానికి అవకాశం లేదు. ఇప్పుడు మనం ఎవరినైనా స్ఫూర్తిగా తీసుకుంటున్నామంటే వాళ్లు ఎన్నో దెబ్బలు తిన్నారు.. త్యాగాలు చేశారు. వాళ్ల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి. మీ అందరినీ విపరీతమైన త్యాగాలు చేయమని నేను చెప్పడం లేదు. నేను కోరుకునేదేమిటంటే మార్పుకోసం మీ బ్రెయిన్‌లో చెడును తీసేయండి. మార్పు జరగాలంటే ఆలోచన రావాలి. బయటకు వచ్చి నినాదాలు చేయక్కర్లేదు. గొడవలు పెట్టక్కర్లేదు. ఏమీ చేయొద్దు. మనలో మనం ఇది తప్పు. ఇది ఒప్పు. అని ఆలోచించుకోవాలి. మన తప్పులను మనమే పరిహరించుకోకపోతే మనకే నష్టం. అందుకే నన్ను నేను కూడా వెనకేసుకురాను. తప్పయితే తప్పని చెబుతా. క్షమాపణ కోరతా. తప్పు చేస్తే సరిదిద్దుకుంటా. పొరపాట్లు జరగవచ్చు. కానీ, కావాలని తప్పులు చేయను. మున్ముందు ఏదైనా జరిగితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమే. మీరంతా కష్టపడి వచ్చారు. ఇప్పుడు అందరూ హెచ్1–బీ వీసా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదీ లెక్క చేయకుండా నా కోసం వచ్చారు. మీ దీవెనలు చాలు. రాష్ట్ర అభివృద్ధికి మీరు నిర్మాణాత్మకంగా ఉండాలి. పగలు రాత్రి అయినట్లు, రాత్రి పగలైనట్లు మార్పు కూడా సహజంగా జరగాలి. గొడవలు పెట్టుకుని, విప్లవం చాలా ప్రత్యేక పరిస్థితుల్లో రావాలి. మనిషి విజ్ఞత ఏంటంటే అక్కడవరకూ తీసుకెళ్లకపోవడమే. మనిషి స్వభావ రీత్యా మంచివాడు. స్వతహాగా మంచితనం ఉంటుంది. ఎప్పటికైనా మారతారని నమ్మకం. అందుకే నేను మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడతా. ఇక వీళ్లు మారరు అన్నప్పుడే చాలా బలంగా మాట్లాడతా. అప్పుడు నేను భయపడను. మీరు ఉన్న చోట నుంచి మీకు ఎంత కుదురుతుందో అంతే



చేయండి. ప్రవాసులకు ప్రత్యేక సంబంధాలు ఉంటాయి. ఉద్దానం సమస్యకు హార్వర్డ్ వైద్యులను ఇక్కడ చదువుకున్న ఓ విద్యార్థి కదిలించాడు. ప్రవాసులకు చాలా మంది స్నేహితులు ఉంటారు. చాలా మంది పెట్టుబడిదారులు ఉంటారు. మనవాళ్లకు ఉద్యోగాలు కావాలి. మీ పరిచయాలు కానీ, నెట్‌వర్క్ కానీ వారిని కదిలించవచ్చు. మనసులో మొదలైన ఆలోచనను నిర్మాణాత్మకంగా పట్టుకెళితే మార్పు జరుగుతుంది. నా చిన్నప్పుడు సమాజానికి నేను ఏవిధంగా పనికొస్తాను అనుకునేవాడిని. నేను స్కూల్‌కు వెళ్లి పెద్దగా చదువుకొన్నది లేదు. నేను కోరుకుంటున్నదానికి స్కూల్‌లో చెప్పే పాఠాలకు సంబంధం లేదు. ఈ సమాజం మారాలి అని ఒక ఆలోచన బలంగా పడితే ఒక్కరినైనా కదిలిస్తుంది.

రాజకీయాల్లో నాకు ఎవరిపైనా వ్యక్తిగతంగా కోపం లేదు. ఒక సత్యాన్ని ఆవిష్కరింపచేయడానికి ప్రయత్నించినప్పుడు కచ్చితంగా వారికి శత్రువునవుతా. అది తట్టుకుని నిలబడానికి చాలా ధైర్యం కావాలి. అందుకే సత్యమేవ జయతే అంటే సత్యం గెలుస్తుందని కాదు.. సత్యం మాత్రమే గెలుస్తుందని. ఇది మనదేశంలో మాత్రమే ఉంది. ఏ దేశంలోనూ లేదు. ఒక రాజకీయ నాయకుడి క్యారెక్టర్‌ను ఇక్కడి వివాదాస్పద రాజకీయ నాయకులు మార్చేశారు. మనందరం వాళ్లకు ఊడిగం చేయాలి. వాళ్లు మనల్ని దోచుకుంటారు. మనం పన్నులు కడతాం. వాళ్లు ఒక్కరు కూడా కట్టరు. ఏదైనా అంటే దాడులు చేస్తున్నారు అంటారు. 60, 70లవరకూ ఒక ఆలోచనా విధానం ఉండేది. ఆ తర్వాత కుల ప్రాతిపదికన రాజకీయాలు వచ్చేశాయి. సమాజాన్ని సమగ్రంగా చూసే ఆలోచనా విధానం లేదు. భవిష్యత్‌లో నేను తప్పు చేస్తే నన్ను వెనకేసుకురావొద్దు. చట్టానికి దొరక్కుండా పనిచేయగలం అనుకుంటారు. చట్టానికి దొరక్కపోవచ్చు. ధర్మానికి దొరికిపోతారు. దాని నుంచి తప్పించుకోలేరు. ఎవరైనా సరే ఐదేళ్లు తప్పించుకోవచ్చు.. పదేళ్లు తప్పించుకోవచ్చు.. తప్పులు చేసినవాళ్లు ఎప్పటికైనా దొరికిపోతారు. దేశానికి ఉన్న శక్తి అది. పదిమంది దోచుకుంటే ఒక్కడైనా పీడిత పక్షాన నిలబడతాడు. నేను మిమ్మల్ని కోరేదేంటంటే మీరు ఏ స్థాయిలో పనిచేయగలరో చూసుకోండి. ఓట్ల ద్వారా నేను అడిగేది సామాజిక మార్పు.

ఆత్మగౌరవం ఉండాలి. తిరిగి మీరు ఇక్కడికి వస్తే ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతి, ఆఫీస్‌కు వెళ్లడానికి ఇబ్బంది పడకూడదు. అలాంటి పరిపాలనా విధానం మనదేశంలో రావాలని పవన్‌కల్యాణ్ అన్నారు.

ఫ్రంట్ పేరుతో కేటీఆర్ స్టంట్

కాంగ్రెస్ నేత జైపాల్‌రెడ్డి



న్యూ ఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణలో కేసీఆర్ నియంతృత్వ ధోరణి విలయ తాండవం చేస్తోందన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధుల సభ్యత్వాలను రద్దు చేయడానికి మీరు ఎవరు? అంటూ ప్రభుత్వంపై జైపాల్ రెడ్డి నిప్పులుచెరిగారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో బలహీనం అయినందునే కొత్త ఫ్రంట్ పేరుతో కేసీఆర్ స్టంట్ చేస్తున్నా రని విమర్శించారు. కాంగ్రెస్ సభ్యులు గవర్నర్ ప్రసంగంలోని అంశాలపైన మాత్రమే నిరసన వ్యక్తం చేశారని జైపాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొంత పరిమితి మించి ప్రవర్తించినా.. ఎవరినీ గాయ పరిచే స్థాయిలో ప్రవర్తించలేదన్నారు.


హవ్వా... ఆంధ్రోళ్లకు కాంట్రాక్టులా?

సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మిషన్ కాకతీయ, భగీరథ కాంట్రాక్టులను ఆంధ్రా వ్యక్తులకు కట్టబెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ద్రోహి అని సీఎల్పీ ఉపనేత జీవన్ రెడ్డి విమర్శించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 1999కి ముందు కేసీఆర్ అసలు తెలంగాణ అన్న పదం ఉచ్చరించలేదన్నారు. రాష్ట్ర మంత్రిగా అనేక శాఖలు నిర్వహించిన ఆయనకు మంత్రిపదవి దక్కనందుకే తెలంగాణ వాదాన్ని వినిపించారని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్ల పాలనలో రూ. 70వేల కోట్ల అప్పు అయితే, తెలంగాణ ఆవిర్భావ అనంతరం కేవలం మూడేళ్లలోనే రూ. 70వేల కోట్లు అప్పు చేసిన ఘనత కేసీఆర్‌దని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్ల అమలులోను అలసత్వం వహించారన్నారు. మైనారిటీల హక్కులను కాపాడేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే జీవన్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో టీఆర్ఎస్ బలం కేవలం మూడు శాతం మాత్రమేనని, మోదీ డైరెక్షన్‌లోనే కేసీఆర్ మూడో కూటమి తెరపైకి తెచ్చారని విమర్శించారు. మంత్రులు తలసాని శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వర రావు, మహేందర్ రెడ్డిలు ఎప్పుడైనా తెలంగాణ కోసం పోరాటాలు చేశారా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్షం లేకుండా శాసనసభ నడపడం కేసీఆర్‌కి మాత్రమే చెల్లుతుందని ఆయన ఎద్దేవా చేశారు.

మొదటి పేజీ తరువాయి

కేసిఆర్‌ను గద్దె దించుతాం



తెలంగాణ సమాజం అంటే గిట్టదన్నారు. తాను ప్రాతినిధ్యం వహి స్తున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు చచ్చి పోతున్నా ఏ నాడు పట్టించుకోని కేసీఆర్, నల్గొండకు వచ్చి పోటీ చేయాలని ప్రయత్నిస్తున్నట్టు ప్రచారం జరుగుతుందన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ ముఖం చెల్లకనే ఆయన నల్గొండలో పోటీ చేస్తానని అంటున్నారు. నల్గొండలో కేసీఆర్‌పై పోటీ చేసేందుకు సిద్ధమని చెప్పారు. తాను ఇటీవల గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించానన్నారు.

అప్పటి నుంచి తనపై కేసీఆర్ కక్ష కట్టారని కోమటిరెడ్డి పేర్కొన్నారు. రానున్నా ఎన్నికల్లో గజ్వేల్ నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని అధిష్టానా న్ని కోరానని, ఓటమి భయంతోనే తనపై కక్ష పెంచుకున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రజాస్వామ్యం పాతర వేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా తమపై కక్ష కట్టి బహిష్కరించారన్నారు. ఒక సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలన్న మూడు సార్లు నోటీసులు ఇస్తారని అలాంటిది ఎలాంటి నోటీసులు ఇవకుండానే ఎలా బహిష్కరిస్తారని కోమటిరెడ్డి ప్రశ్నించారు. తామన్నా తెలంగాణ ప్రజలన్నా కేసీఆర్‌కు భయమని అందుకే తమను రాజకీయంగా అంతమొందించేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో దళితులు, రెడ్డిలు, బీసీలంటే కేసీఆర్‌కు భయం పట్టుకుందని అందుకే వారి పట్ల విపరీత ధోరణితో ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గతంలో తమ పార్టీలో చేరాలని అనేక సార్లు తనపై వత్తిడి తెచ్చారన్నారు. డబ్బులు ఇస్తామని, రాజకీయ ఫిరాయింపుల కేసులను ఉపసంహరించుకోవాలని, టిఆర్ ఎస్‌లో చేరాలని కోట్ల రూపాయలు ఆఫర్ ఇచ్చారని తెలిపారు. అయినా తాను వినకపోవడంతో తన భార్య ఉద్యోగంపై విచారణ చేయించారన్నారు. తమ తమ్ముడు చేస్తున్న కాంట్రాక్టులను రద్దు చేశారని, అయినా వినకపోవడంతో ఇప్పుడు ఇలా బహిష్కరించారని సంపత్‌కుమార్ తెలిపారు.

కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎడమ చేయితో హెడ్ ఫోన్ విసురుతున్న విజువల్స్ ఉన్నాయని మరి నాపై ఎలాంటి ఆధారాలు లేకున్నా ఎందుకు బహిష్కరించారని సంపత్ ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగం తరువాత స్వామిగౌడ్ ఎంతో ఉత్సాహంగా కోటు వేసుకొని అటు ఇటు తిరిగి సందడి చేశారని, అంతలోనే కేసీఆర్ చెప్పే సరికి కంటికి గాయమైనట్టు నటిస్తూ ఆసుపత్రిలో చేరారన్నారు. దాన్ని ఆసరా చేసుకొని తమను బహిష్కరించడం దారుణమని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనంత దుర్మార్గమైన రాజకీయాలకు కేసీఆర్ ఒడిగడుతున్నారని ఇది సహించలేదని హెచ్చరించారు.

ఇలాంటి రాజకీయాలతో మనుగడ సాధించలేరని విమర్శించారు. తాను ప్రాణమున్నంత వరకు కాంగ్రెస్‌లోనే ఉంటానని, తాను మరణిస్తే కాంగ్రెస్ జెండా కప్పాలని కోరకుంటున్ననున్నానని సంపత్ భావోద్వేగంతో చెప్పారు.

ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి, మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ, కార్య నిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి, పద్మావతి రెడ్డి, దొంతి మాధవరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చిన్నారెడ్డి,

వంశీచందర్ రెడ్డి, కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్, మాజీ ఎం.పి మల్లు రవి తదతరులు పాల్గొన్నారు.

నేడు కేంద్రంపై అవిశ్వాసం



పార్టీ శుక్రవారం కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం పెట్టనున్న విషయం తెలిసిందే. కాగా, ఆ పార్టీ ఎంపీలు గురువారం కూడా పార్లమెంటు ఆవరణలో నిరసన తెలియజేశారు. గురువారం పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్లమెంట్ భవనం మొదటి అంతస్తు ఎక్కి, ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని నినదిస్తూ తాము ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానానికి టీడీపీ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. టీడీపీ నేతలు ఏపీ ప్రజల సమస్యలను కేంద్ర సర్కార్ దృష్టికి తీసుకువెళ్లడం లేదని ఆయన అన్నారు.

జనాకర్షకం

రాష్ట్రం ఎగ్ బాస్కెట్ ఆఫ్ ఇండియా మారింది. కోళ్ల పరిశ్రమలో దేశంలోనే అగ్రగామిగా ఉన్నాం. ప్రభుత్వానికి, రైతులకు మధ్య రైతు సమన్వయ సమితి సంధానకర్తగా వ్యవహరిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. మిషన్ కాకతీయ ద్వారా జల వనరులు అభివృద్ధి చేస్తున్నాం. ప్రతి ఇంటికి సంక్షేమం.. ప్రతి ముఖంలో సంతోషం మా లక్ష్యం. నిస్సహాయులకు పింఛను అందిస్తున్నాం. బోదకాలు బాధితులకు రూ.వెయ్యి పింఛను ఇవ్వనున్నామని ఈటెల తెలిపారు. అలాగే ఈ ఏడాది నుంచి ఎకరాకు రూ.8వేల పెట్టుబడి పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.12వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే రైతుకు 'బీమా' పథకాన్ని సైతం కొత్తగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులకు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టును వచ్చే రెండేళ్లలోగాపూర్తి చేస్తాం అని ఈటల స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పెద్దపీట

బడ్జెట్‌లో అణగారిన వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రత్యేక ప్రగతి నిధిని ఏర్పాటు చేసింది



ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో అత్యధికంగా నిధులు అధికంగా కేటాయించింది. ఈ బడ్జెట్‌లో ఎస్సీల ప్రగతి నిధికి రూ. 16,453 కోట్లు, ఎస్టీల ప్రగతి నిధికి రూ. 9,693 కోట్లు ప్రతిపాదించింది. అదే విధంగా ఎస్సీల సంక్షేమ కోసం రూ. 12,709 కోట్లు, ఎస్టీల సంక్షేమం కోసం రూ. 8,063 కోట్లు కేటాయించారు. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ కోసం రూ. 1,469 కోట్లు ప్రతిపాదించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 45 నెలల సమయంలో 4,939 మంది దళితులకు 12,745 ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లు మంత్రి వివరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎస్సీల కోసం 104, ఎస్టీల కోసం 53 గురుకుల పాఠశాలలు స్థాపించారు. ఎస్సీ, ఎస్టీ అమ్మాయిలు పడుతున్న అవస్థలు గమనించిన ప్రభుత్వం, వారి కోసం పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కాలేజీలకు ఏర్పాటు చేసింది. తొలి దశలో ఎస్సీల కోసం 30, ఎస్టీల కోసం 22 గురుకుల డిగ్రీ కాలేజీలను ప్రారంభించింది. ఎస్సీ గురుకులాలకు రూ. 1,221 కోట్లు, ఎస్టీ రెసిడెన్షియల్ సంస్థలకు రూ. 401 కోట్లు కేటాయించారు.

సంక్షేమానికి నిధుల వరద

సంక్షేమ రంగానికి మంచి ప్రాధాన్యం దక్కింది. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఈటెల నిధులు కేటాయించారు. మహిళా, శిశు సంక్షేమానికి రూ.1799 కోట్లు, ఎంబీసీ సంక్షేమం కోసం వెయ్యి కోట్లు, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.250 కోట్లు, మైనార్టీ శాఖకు రూ.2 వేల కోట్లు, గర్భిణీ సంక్షేమానికి రూ.561 కోట్లు, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.250 కోట్లు, ముస్లిం అనాథ పిల్లల భవణ నిర్మాణం కోసం రూ.20 కోట్లు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబార్ పథకాల కోసం రూ.1450 కోట్లు, డబుల బెడ్‌రూమ్ ఇళ్ల కోసం రూ.2643 కోట్లు, జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.75 కోట్లు కేటాయించారు. ఇక ఎస్సీల సంక్షేమానికి రూ.12,709 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.8063 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.5920 కోట్లు, దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ కోసం రూ.1469 కోట్లు, ఎస్సీ సబ్‌పాలన్ నిధికి రూ.16453కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రూ.9693 కోట్ల కేటాయింపులు నెరపడం గమనార్హం.

బాబుది మోసపూరిత వైఖరి



అయ్యిందిప్పుడు. గుంటూరు జిల్లా పొన్నూరు వద్ద జగన్ పాదయాత్ర 1,500 కిలోమీటర్ల దూరాన్ని అందుకుంది. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జగన్ చేత ప్రత్యేకంగా కేక్ కట్ చేయించారు. ఇప్పటి వరకూ జగన్ పాదయాత్ర ఆరు జిల్లాల్లో పూర్తి అయ్యింది. ఏడో జిల్లాగా గుంటూరులో సాగుతోంది.

ప్రజాసంకల్ప యాత్ర పేరిట విపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్ర గురువారం నాటికి 113వ రోజుకు చేరింది. ఆయన నిర్వహిస్తున్న పాదయాత్ర గుంటూరు జిల్లాలోని పొన్నూరు నియోజకవర్గంలో జరిగింది. కసుకుర్రు, వల్లభరావుపురం మీదుగా జగన్ పాదయాత్ర జరిగింది. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు దాదాపు 3వేల కిలోమీటర్లు, ఆరునెలలపాటు జగన్ పాదయాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.



అభివృద్ధికి చిరునామాగా తెలంగాణ : మంత్రి కెటిఆర్

కరీంనగర్‌-సూర్యప్రతినిధి : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి భాటన పయనిస్తు అభివృద్ధికి చిరునామాగా మారిందని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో రూ.కోటి 64లక్షల 55వేల రూపాయాలతో నిర్మించిన కమ్యూనిటి హాళ్లు, రెండు చిల్డ్రన్ పార్కులను మంత్రి ప్రారంభిచారు. రూ. 30లక్షల వ్యయంతో పట్టణంను పరిశుభ్రంగా ఉంచేందుకు కొనుగోలు చేసిన ఊడ్చే యంత్రంను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కె. తారాక రామారావు మాట్లాడుతు కొత్తగా ఏర్ప డిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృ త్వంలో సుమారు నాలుగేండ్లలో అపూర్వ ప్రగతి పాధించి దేశానికి తలమానికికగా నిలిచిందని అన్నారు. అభివృద్ధి పరంపరన్న మరింత వేగంగా కొన సాగిం చేందుకు గురు వారం శాసన సభలో ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉపకరించిందన్నారు. పట్టణాలలో మౌలిక వసతుల కల్పన, పౌరసదుపాయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మరోవైపు పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ చౌకను అభివృద్ధికి పరిచి పర్యటన ప్రదేశంగా తీర్చిదిద్దాలని మంత్రి కేటీఆర్ జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ కు సూచించారు. కార్గిల్‌చౌక్ చుట్టు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న కలెక్టరేటు భవనం పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మేన్ కొండూరి రవిందర్, సెస్ చైర్మేన్ దోర్నాల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, మున్సిపల్‌చైర్‌పర్సన్ సామల పావని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ అగునూరి శంకరయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డ నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ రమణాచారిలు పాల్గోన్నారు.

ఆదరణ పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు

- గుంటూరు వైద్యాధికారులపై సీఎం ఫైర్
- రేపో, ఎల్లుండో అన్నీ బయటపెడతా

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదరణ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చేతి వృత్తుల వారికి ఆధునిక పనిముట్లు అందజేశారు. ఆదరణ పథకానికి రూ.750 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. 2 లక్షల మందికి ఆధునిక పనిముట్లు అందజేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కేఈ కృష్ణమూర్తి, దేవినేని ఉమ, అచ్చెన్నాయుడు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫైర్ అయ్యారు. అతిసారవ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోదని మండిపడ్డారు. బుధవారం జనసేన అధినేత పవన్ గుంటూరు జిల్లాలోని అతిసారవ్యాధిని ఉటంకిస్తూ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు వైద్యాధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. పరిస్థితిని సమీక్షించాల్సిందిగా మంత్రులు నక్కా ఆనందబాబు, పుల్లారావు, నారాయణను సీఎం ఆదేశించడంతో వారు గుంటూరుకు వెళ్లారు. సీఎం చంద్రబాబునాయుడు శుక్రవారం గుంటూరు వెళ్లి, క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు.


రేపో, ఎల్లుండో అన్నీ బయటపెడతా

కొత్త వ్యక్తులు, పార్టీలు లాలూచీ పడి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా



వ్యవహరిస్తున్నారని, వారి బండారం త్వరలోనే బయటపెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలు మంచివి కాదని హితవు పలికారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఎవరు అవిశ్వాస తీర్మానం పెట్టినా, సహకరిస్తామని అసెంబ్లీలో స్పష్టం చేశారు. చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా శాసనసభలో అభినందన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మనోభావాలతో ఆడుకోవడం సరికాదు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ప్రజల తరఫున కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నా. ప్రత్యేక హోదా విషయంలో రాజీలేదు. ఇవ్వాల్సిందే. కొన్ని రాజకీయ పార్టీలు, వ్యక్తులు లాలూచీ పడి మాట్లాడుతున్నారు. రేపో, ఎల్లుండో అన్నీ బయట పెడతా. ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం ఎంతవరకైనా వెళ్తాం. లాలూచీ పడి రాష్ట్ర హక్కులను తాకట్టు పెడితే చరిత్రహీనులుగా మిగిలిపోతారు. అవిశ్వాసానికి తెదేపా పూర్తిగా సహకరిస్తుంది. రాష్ట్రంలో ఉండే అన్ని పార్టీలకూ చెబుతున్నా.. నేను కేంద్రంపై పోరాడుతున్నా. నాలుగేళ్లలో 29 సార్లు దిల్లీకి వెళ్లి హామీలు నెరవేర్చాలని కేంద్రాన్ని కోరా. పరిష్కారంకాలేని సమయంలో నేనే పోరాడుతున్నా. పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీలు పోరాటం చేస్తున్నారు. నాపై విమర్శలు చేసే వ్యక్తులు ఆలోచించుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న నన్ను బలపరచాలి తప్ప బలహీనపరిస్తే లాభం ఉండదు. నాది బలహీనత అని చాలామంది అంటున్నారు. కాదు నాది ధర్మం. మిత్ర ధర్మం కోసం 29 సార్లు ఢిల్లీకి వెళ్లాను. ఏపీకి న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదు. ప్రజల మనోభావాలే మాకు ముఖ్యం. నిజం నిప్పులాంటిది. దాంతో చెలగాటమాడటం మంచిది కాదు. ఎవరెన్ని కుట్రలు పన్నినా మనోధైర్యంతో ముందుకెళ్తా. హేతుబద్ధత లేని విభజన చేసిన కాంగ్రెస్‌కు జీవితంలో కోలుకోలేని దెబ్బ తగిలింది. తెలుగు జాతికి న్యాయం జరుగుతుంది. జరిగేవరకు మా పోరాటం ఆగదు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో చెబుతున్నా. మనుషులు ముఖ్యం కాదు. దేశం, రాష్ట్రం ముఖ్యం అని సీఎం అన్నారు.

సీఎంకు రఘువీరా ఐదు లేఖలు



విజయవాడ, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి గురువారం వివిధ అంశాలకు సంబంధించి ఐదు లేఖలు రాశారు. విభజన నేపథ్యంలో అన్యాయానికి గురై ఇబ్బందులు పడుతున్న "తెలంగాణ స్థానికేతర ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని, 2018 సంవత్సరంలో డీఎస్సీ పిఈటి పోస్టుల పెంపుదల చేయాలని, రజక వత్తిదారులకు సామాజిక భద్రత కల్పించాలని, వారి సంక్షేమానికి రజక ఫెడరేషన్‌కు బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని, సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులరైజ్ చేయాలని, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ రఘువీరా లేఖలు రాశారు. ఈ సందర్భంగా ఆయా అంశాల గురించి పరిష్కారంతో పాటు పలు సూచనలు చేస్తూ సీఎంకి రాసిన లేఖల్లో రఘువీరా వివరించారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్‌పై ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



విజయవాడ, సూర్య బ్యూరో : ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తామని ప్రజల కు ఆశ కల్పించి తద్వారా ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత ఆ సమస్యను గాలికి వదిలేయడం అన్యాయమని బిజెపి నగర అధ్యక్షులు చిన్నపురెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. పార్టీకార్యా లయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ కృష్ణలంక 24వ డివిజన్‌లో అనేక మంది పేద, మధ్య తరగతి ప్రజలు నివశిస్తున్నారని వీరందరూ కూలీ పనులు చేసుకుంటూ అనేక సంవత్సరాలు తరబడి అదే ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్నారని అప్పటి ప్రభుత్వం బిఫారం పట్టాలను మంజూరు చేసింది. ప్రభుత్వం పన్నులు అన్ని వసూలు చేస్తుందని రిజిస్ట్రేషన్ లేకపోవడంవల్ల బ్యాంకులోన్లు రాక తదితర అవసరాలకు లోన్లు మంజూరుకాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చి, దీనిపై అసెంబ్లీలో ప్రస్తావించకుండా జాప్యం చేయడం తగదని, దీనిపై ప్రజల రాబోయే ఎన్నికల్లో సమాధానం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసా పల్లప రాజు, పోతిరెడ్డి వెంకట్, నామాల కోటేశ్వరరావు, మాచర్ల శ్రీనివాసరావు గుంజా బాబూలాల్‌లు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణాలు డొల్లతనమా

విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ నగరంలో కొన్ని చోట్ల నిర్మించిన రోడ్లు నాణ్యతా ప్రమాణాలు పాటించలేదనే అభియోగంతో విజయవాడ నగరంలో ఏకంగా ఎసిబి అధికారులు రంగంలోకి దిగి సాంకేతికంగా అవినీతిని నిరూపించడానికి పలుచోట్ల రోడ్డునిర్మాణం శాంపిల్స్‌ను తీసుకున్నారు. గురువారం భవానీపురంలోని హెచ్‌బికాలనీ ప్రాంతంలో పలుచోట్ల సిమెంటు రోడ్లు నిర్మాణాలకు సంబంధించి శాంపిల్స్ సేకరించారు. నగరంలో గత నాలుగేళ్ళుగా రూ. 2200 కోట్లుతో 200 పైగా పనులు జరగ్గా అందులో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని అవినీతి జరిగిందని అవినీతి నిరోధక శాఖ డిజి ఆర్‌పి ఠాకూర్‌కి ఫిర్యాదులు అందగా ఆయన విజయవాడ నగరంలోని అవినీతి శాఖ డిఎస్‌పికి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దాంతో డిఎస్‌పి, ఎస్.వి.వి. ప్రసాదరావు పర్యవేక్షణలో సిఐ ఎస్.వెంకటేశ్వర రావు బృందం ఈ తనిఖీలు నిర్వహించారు. ముందుగా పాతబస్తీలోని మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ వన్ కార్యాలయంలో రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. రికార్డులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించనున్నారు. అలాగే భవానీపురంలోని 28వ డివిజన్‌లో నిర్మాణాలుపై అనుమానంతో ఆ ప్రాంతంలో శాంపిల్స్ నిర్వహించారు. అలాగే భవానీపురంలోని 28వ డివిజన్‌లో నిర్మాణాలపై అనుమానంతో ఆ ప్రాంతంలో శాంపిల్స్ నిర్వహించారు. అలాగే 30వ

శాంపిల్స్ సేకరించిన ఎసిబి అధికారులు

డివిజన్‌లోని రోడ్డు నిర్మాణాలను తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక మిషన్ సాయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన మూడు శాంపిల్స్ దిమ్మలను సేకరించారు. రోడ్లు మరియు భవనాల శాఖ డి.ఇ. వై.వి.కిషోర్‌బాబ్జి, ఎఇఇలు డివిఎన్.భూషణం శ్రీకాంత్‌లు, సర్కిల్ వన్ ఇఇ కోటేశ్వరరావు, ఎసిబి సిఐ ఎస్.వెంకటేశ్వరరావులు శాంపిల్స్‌పై తమతమ సంతకాలు, తేదీని రాశారు. పక్కారోడ్డు నిర్మాణాలు చేపట్టామని, నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని దాని కోసం కోట్లాది రూపాయలు వెచ్చించామని చంకలు గుద్దుకున్న పాలకులకు, స్థానిక ప్రజా ప్రతనిధులకు ఈ తనిఖీలు దడవుట్టిస్తున్నాయి. పర్సెంటీజీల కోసం కాంట్రాక్టరులను పీడించిన కార్పొరేటర్‌ల లిస్టు కూడా తయారవుతుందని విశ్వసనీయ సమాచారం. కాగా పనుల్లో పూర్తిగా డొల్లతనం వుందని అధికారులు, కార్పొరేటర్లు, కాంట్రాంక్టర్లు కుమ్మకై నాంయతా ప్రమాణాలకు తిలోదకాలిచ్చారనే ఆరోపణలతో ఏకంగా అన్ని శాఖల అధికారులు రంగంలోకి దిగడంతో విజయవాడ నగరంలో చాలా మందికి కంటిమీద కునుకులేకుండా పోతుందనే ప్రచారం జరుగుతుంది. శాంపిల్స్ దిమ్మలు ప్రత్యేకంగా సాంకేతికంగా పరీక్షించాక వీరందరి బండారం బయట పడు



తుందని పలువురు ఎదురుచూస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు నిర్ధారించ డానికి అధికారులు కెడిఎం ఇంజినీర్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్గని రంగంలోకి దించారు. ఆ కంపెనీ కాంక్రీట్ డివిజన్ హెడ్ ఇ. చంద్రశేఖరగుప్తా ఆధ్వర్యంలో శాంపిల్స్‌ని సేకరించారు. అధికారులు శాంపిల్స్ సేకరించడం చర్చనీయాంశమైంది.

ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యానికి కుట్ర

ఏఐటీయూసీ



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రభుత్వరంగ సంస్థల్ని నిర్వీర్యం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా పెద్దఎత్తున ఉద్యమించాల్సిన అవసరముందని ఏఐటీ యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు కార్మిక వర్గాలకు పిలువునిచ్చారు. అఖిల భారత కార్మిక సంఘాల దేశ వ్యాప్త పిలువులో భాగంగా గురువారం నగరంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, వైఎస్‌ఆర్ ట్రేడ్ యూనియన్, ఇఫ్ట్యూ, ఐఎన్‌టీ యూసీ, యూటీయూసీ, హెచ్‌ఎంఎస్, టీయూసీసీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యాన మానవహారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక వర్గాలపై కేంద్రం దూకుడుగా వ్యవహరిస్తోందని, కార్మిక రంగ చట్టాల నిర్వీర్యానికి పాల్పడుతోందని విమ ర్శించారు. దేశానికి కీలకమైన రక్షణశాఖను ప్రైవేటీకరణకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రక్షణశాఖ రంగాల కార్మికులు చేపట్టిన ఆందోళనకు కార్మిక సంఘాల సంపూర్ణ మద్ధతు వుంటుందని చెప్పా రు. కాంట్రాక్టు కార్మికుల హక్కుల్ని కాలరాసేందుకు ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయని మండిపడ్డారు. నూతన మోటారు వాహన చట్టంతో ఆటోరంగ కార్మికులను జీవనాన్ని ఛిద్రం చేస్తున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖరరావు, ఎ. అజయ్ కుమార్, సిహెచ్. కోటేశ్వరరావు, చలసాని వెంకట రామారావు, కె. స్వరూప రాణి వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పొలాలలో ఏనుగులు బీభత్సాన్ని అరికట్టేందుకు చర్యలు

విజయవాడ, సూర్య బ్యూరో : పంట పొలాలలో ఏనుగులు బీభత్సం చేయకుండా ఉండడంతో పాటు రాష్ట్రంలో ఏనుగుల సంరక్షణకు అటవీశాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నదని అటవీశాఖా అధికారి పి. మల్లిఖార్జునరావు (పి.సి.సి.ఎఫ్) తెలిపారు. గురువారం అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్యప్రాణులను కాపాడడంతో పాటు జంతువుల వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు ఆదేశాలు జారిచేశారు. ముఖ్యంగా గ్రామాలలో ఏనుగులు సంచరించడంవల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవడమే కాకుండా పంట పొలాలు కూడా నష్టపోతున్నారని దీనికి విరుగుడుగా అటవీశాఖ పలు చర్యలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఏనుగులకు ఆహారం, త్రాగునీరు దొరకని సమయంలో మ్రామే అడవులను వదిలి బయటకు వెళుతున్నాయని అధికారులు గుర్తించారు. దీంతో అటవీ ప్రాంతాలలో ఖాళీ ప్రదేశాలను



గుర్తించి వాటిని గ్రీన్‌కవర్‌తో నింపాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అదేవిధంగా అడవులలో నీటి కొరత లేకుండా సోలార్ పంప్ సెట్‌ల ద్వారా నీటి నిల్వలను ఎప్పటికవుడు నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏనుగులు ఎక్కువగా సంచరించే చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలలో అధికారులు ఎప్పటికవుడు మానిటర్ చేసి లాగ్‌బుక్ మెయిన్‌టెన్ చేయాలని, ఎక్కువగా రాకపోకలు సంచరించే సమయాలను సమీప గ్రామాల ప్రజలకు ఎప్పటికవుడు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటక, తమిళనాడు అడవుల నుంచి మన అడవులలోకి ఏనుగులు ఎక్కువగా రాకపోకలు ఉన్నాయని అవి దారితప్పి గ్రామాలు, పంటలపైకి ఎగబడుతున్నాయని. గ్రీన్‌కవర్ పెంచితే ఇలాంటి పరిణామాలు చాలావరకు తగ్గించవచ్చని అన్నారు. ఎలిఫెంట్ కారిడార్స్‌ను పెంచాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో సీనియర్ అటవీశాఖ అధికారులు ఎకే మౌర్య, ఎకె ఝా, కౌశిక్, రిజ్వి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో ఆనంద తాండవం

గిన్నిస్ రికార్డు సాధించిన చిన్నారులతో మంత్రి అఖిలప్రియ



విజయవాడ, సూర్య బ్యూరో : కూచిపూడి నత్యం అద్భుతమైనదని, దానిని చిన్న వయసు నుంచే నేర్చుకుంటే బాగా రాణిస్తారని పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను దశదిశలా చాటే కూచిపూడి నత్య రీతిని మరింతగా ప్రోత్సహించాలన్నారు. కూచిపూడి నత్యంలో గిన్నిస్ రికార్డు సాధించిన చిన్నారులను మంత్రి అఖిలప్రియ అభినందించారు. వెలగపూడి సచివాలయంలో గురువారం మంత్రి అఖిల ప్రియను పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు చెందిన నత్య కళాకారుల బందం కలిసింది. శ్రీ లలితా కామేశ్వరి నత్య సదనంలో శిక్షణ పొందుతున్న చిన్నారులు డి. నేహా, పి.వర్షిణి, వై.వెన్నెల గిన్నిస్ రికార్డు సాధించడం గర్వకారణమని మంత్రి అభినందించారు. ఈ చిన్నారులు ఇటీవల జరిగిన సిలికాన్ ఆంధ్రలో గంటపాటు నిరాఘాటంగా ఆనంద తాండవం చేసి ఈ గిన్నిస్ రికార్డులను సాధించారు. ఈ సందర్భంగా నత్య సదనం టీచర్ జివివి అలివేలు ఉష, చిన్నారుల తల్లితండ్రులను మంత్రి అభినందించారు.

నిరాధారమైన ఆరోపణలు మానుకో

- చంద్రబాబుపై పవన్ విమర్శలు బాధాకరం
- రాష్ట్రాభివృద్ధి జనసేనకు కనిపించడం లేదా?
- రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడుతున్న టిడిపిపై విమర్శలు సరికాదు
- మోడీకి కొమ్ము కాస్తున్న పవన్ కల్యాణ్
- చంద్రబాబు సారథ్యంలో ఆదర్శాంధ్రగా నవ్యాంధ్ర : రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు

సూర్యప్రతినిధి, అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జనసేనానికి కనపడకపోవడం దురదృష్టకరమని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. నాలుగేళ్ల మౌన మునిఆ ఉండి, ప్రత్యేక హోదా సాధనకై 5 కోట్ల ఆంధ్రులు ఏకమై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తడి తెచ్చి ఉద్యమం చేస్తుంటే పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక హోదా ఉద్యమాన్ని నీరు కార్చే విధంగా ఉందని మంత్రి శిద్ధా దుయ్యబట్టారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో హోదా ఇవ్వాల్సిన మోడీని పవన్ పలెత్తుమాట అనలేదని, నీరవ్ మోడి, లలిత్ మోడి, జగన్మోహన్‌రెడ్డిల అవినీతిపై దృష్టి సారించకుండా అవినీతికి వ్యతిరేఖంగా పోరాడుతున్న ముఖ్యమంత్రి మీద నిరాధార నిందారోపణలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఎవ్వరి ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి మీద అవినీతి



ఆరోపణలు చేస్తున్నారో ప్రజలకు తెలుసు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ విధి, విధానా లను ప్రజలకు వివరించకుండా నిరాధార నిందారోపణలేమిటని అని నిల దీశారు. అవినీతిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం నుంచి 2015 నాటికే 13వ స్థానానికి తగ్గిందని ఎన్ సీఏఈఆర్ నివేదిక ప్రకటించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రేషన్‌లో బయోమెట్రిక్ ప్రవేశపెట్టి 1000 కోట్ల ప్రజా ధనాన్ని కాపాడాం, గృహ నిర్మాణంలో జియో ట్యాగింగ్ పెట్టి అవినీతినరి అరికట్టడంతో పాటుగా ఎర్ర చందనం స్లగ్మర్లపై ఉక్కుపాదం మోపి వారిని అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందన్నారు. ఎర్రచందనం స్మగ్లర్ ఆస్తులను జప్తు చేయడానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. పార దర్శకంగా అంతర్జాతీయ టెండర్లను పిలిచి (2014-2018) 5252.837 మెట్రిక్ టన్నుల ఎర్ర చందనం విక్రయం ద్వారా రూ 1231.409 కోట్ల ఆదాయం ఆర్జించడం జరిగిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో (2004-2011) వరకు 3816 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం ద్వారా వచ్చిన ఆదాయం కేవలం రూ 69.7 కోట్ల రూపాయల మాత్రమేనని తెలిపారు. ఎర్ర చందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న 12,474 మందిని అరెస్టు చేసి వారి మీద కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 2014 నుంచి 2.3.2018 వరకు 2,101 మెట్రిక్ టన్నుల ఎర్ర చందనం దుంగలను స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, 2,844 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో లభించే ఎర్ర చందనాన్ని పరిరక్షించ డానికి, స్మగ్లర్ల బారి నుంచి కాపాడటానికి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ఎర్ర చందనం స్మగ్లింగ్‌కు పాల్పడే వారికి ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఉన్నత విద్యను అభ్యసించి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చిన నారా లోకేష్ అవినీతికి పాల్పడాల్సిన అవసరం లేద న్నారు. పవన్ 5 కోట్ల మంది ఆంధ్రుల వైపా, మోడీ వైకా స్పష్టం చేయాల్సిన సమయెచ్చిందని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు, ప్రత్యేక హోదాపై కేంద్రం స్పందించాలి : ఎపిఎంఆర్పీఎస్



విజయవాడ, సూర్య బ్యూరో : దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూవుతున్న వివక్షతపై ఇప్ప టికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడటం హర్షించదగ్గ పరిణామమని, ఎస్సీ వర్గీకరణపై కేంద్రం ఎన్ని అడ్డంకులు సృష్టించినా కేంద్రాన్ని ఒప్పించి తెచ్చే బాధ్యత నాదేనని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మాదిగలకు ఇచ్చిన భరోసాకు ఎపిఎంఆర్పీఎస్ నాయకులు పేరుపోగు వెంకటేశ్వరరావు, మేదరసురేష్‌లు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక హోదా విభజన హామీలపై కేంద్రంతో తలపడు తున్న చంద్రబాబు ఎస్సీ వర్గీకరణపై కూడా గళంవిప్పితే మాదిగలు ఆయన వెంటే వుంటారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వందరోజులలోనే వర్గీక రణ బిల్లు పార్లమెంట్‌లో పెడతామని కేంద్ర మంత్రి వెంకయ్యానాయుడు ఇచ్చిన హామీని నాలుగు సంవత్సరాలు గడిచినా వర్గీకరణపై నిర్లక్ష్యం వహిస్తున్న విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులు, క్రైస్తవు లు, ముస్లీం మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతల కల్పించి, ప్రత్యేక హోదా వెంకటనే ప్రకటించాలని డిమాండ్చేశారు. ఈనెల 22వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ముందు ఎపిఎంఆర్పీఎస్ మహాధర్నా చేపట్టి ధర్నాచౌక్‌లో జరిగే ధర్నాకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు అధికసంఖ్యలో రావాలని పిలువు నిచ్చారు. ఈ సమావేశంలో బూదాల శ్రీను, సింగంపల్లి శ్రీను, చుక్క సురేష్, మందా నాగమల్లేశ్వరరావు, జమ్మలమూడి మార్క్ తదితరులు పాల్గొన్నారు.

పవన్‌ను కలిసిన ఏపీయూడబ్ల్యుజే నేతలు



విజయవాడ, సూర్య ప్రతినిధి : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను గురు వారం ఏపీయు డబ్ల్యుజే నేతలు కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు.

ఏపీయుడబ్ల్యూజే బృందం ఉద్యమానికి మద్దతు పలికి, మన సమస్యల పై జనసేన అభిప్రాయం తెలిపేందుకు శుక్ర వారం విజయవాడలో జరిగే సామూహిక నిరాహారదీక్షకు హాజరువుతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్‌ను కలిసిన యూనియన్ బృందంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. వి.సుబ్బారావు, ఉప ప్రధాన కార్యదర్శి జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా జర్న లిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు చందు జనార్దన్, ఉపాధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి తదితరులు ఉన్నారు.

పోటీలో ఉంటా

టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణ

(కరీంనగర్-సూర్యప్రతినిధి): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పోలిట్‌బ్యూరో ఆదేశాల ప్రకారం సూచించిన నియోజకవర్గంలో ఎన్నికల బరిలో దిగుతానని టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి నిరంకుశ పాలనను ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసేందుకు చేసే కుట్రలో భాగమే సభ్యుల సస్పెన్షన్ అని, ప్రతిపక్షాల నిర్మాణాత్మక సూచనలను కెసిఆర్ బేఖాతర్ చేస్తూ పరిపాలన సాగిస్తున్నాడని ఆయన విమర్శించారు. సచివాలయం నుండి కాకుండా ఇంటి నుండి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి దేశంలో కెసిఆర్ ఒక్కరేనని ఆయన ఎద్దేవా చేశారు. లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యమం నడిపించి తెలంగాణాను కెసిఆర్ చేతిలో పెడితే తన నలుగురు కుటుంబ సభ్యులకు రాజకీయ ఉపాధి కల్పించుకుని నిరుద్యోగులకు మొండి చేయి చూపించారని రమణ ఆరోపించారు. హైద్రాబాద్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నగరం నాలుగు దిక్కులా




నాలుగు మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలు అని తప్పుడు మాటలు చెప్పి హైద్రాబాద్ ప్రజలను మోసం చేసి జిహెచ్ఎంసి ఎన్నికల్లో లబ్ది పొందారని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలు ఎక్కడ నిర్మించారో చూపించాలని సవాల్ విసిరారు. పార్టీని అన్నివర్గాల ప్రజల వద్దకు తీసుకు పోతామయని, రాబోయే ఎన్నికల్లో టిడిపి తెలంగాణా రాష్ట్రంలో భావసారూప్యత కలిగిన పార్టీలతో నే పొత్తు ఉంటుందని ఎల్.రమణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, నాయకులు భోగ వెంకటేశం, మాంకాళి రాజన్న, వనమాల నిరంజన్, కోరుకంటి రాము, బోరగల్ల శంకర్, నవ్వోతు రవీందర్, పొట్టవత్తిని చక్రపాణి, బాలె శంకర్, వొల్లెం మల్లేషం, హనుమల్ల జయశ్రీరఘు, దయాల మల్లారెడ్డి, మారుతీ, రఘు తదితరులున్నారు.

నేటి రాజకీయాల్లో చంద్రబాబులాంటి నేతల్లేరు : యనమల

అమరావతి, సూర్య ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో అడుగుపెట్టి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనను అభినందిస్తూ శాసనసభలో మంత్రి యనమల రామకృష్ణుడు తీర్మానం ప్రవేశపెట్టారు. రాజకీయ నాయకుడిగా జీవితం ప్రారంభించి ఇన్నేళ్లు ఉండటం గొప్ప విషయమని యనమల అన్నారు. సీఎంగా చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన తీర్చి దిద్దుతున్నారని కొనియాడారు. తెలుగు జాతి చరిత్రలో చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోతారని, వర్తమాన రాజకీయ జీవితంలో చంద్రబాబు వంటి వ్యక్తులు లేరన్నారు. భావితరాల శ్రేయస్సు కోసం చంద్ర బాబు నిరంతరం ప్రణాళికలు చేశారన్నారు. దేశ రాజకీయాల్లోనే ప్రత్యేక ముద్ర వేశారని, నమ్మిన సిద్ధాంతం కోసం రాత్రంబవళ్లు కష్టపడి పనిచేసే వ్యక్తి ఆయనేనన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి నిరంతరం పోరాడే వ్యక్తి చంద్రబాబేనన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, సాంకేతిక వినియోగంలో కొత్త ఒరవడి సృష్టించారని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారని ప్రశంసించారు. జాతీయ రాజకీయా లను సైతం చంద్రబాబు ఎంతగానో ప్రభావితంచేశా రన్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్సేతర పార్టీలను ఏకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. 2004లో ప్రతిపక్ష నేతగా అనేక పోరాటాలు చేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యల్ని తెలుసుకొని ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబేనన్నారు. యనమల ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని ఆమోదిస్తూ పలువురు మంత్రులు చంద్రబాబు తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రజాసేవకు పునరంకితమైన సందర్భాలను గుర్తుచేసుకున్నారు.



ఏపీని బలహీనపరిచేందుకు కుట్ర




- కుట్రలో భాగంగానే నాపై, లోకేష్‌పై నిందలు
- ఇతరుల కుట్రలో పవన్ పావు కావడం బాధాకరం
- తనకు ఎవరు తిట్టినా, తిట్టించినా ఆశీర్వాదాలే
- పవన్‌పై ఎవరూ వ్యక్తిగత విమర్శలు చేయవద్దు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, సూర్య ప్రధానప్రతినిధి : తమిళనాడు తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌ను రాజకీయంగా బలహీనపరిచేందుకు తెరవెనుక కుట్ర జరుగు తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. బలమైన నాయకత్వం ఉన్న చోట బలహీన పరిచేలా కొందరు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రాన్ని, తెలుగుదేశం పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని, టీడీపీ ఇలాంటి కుట్రలన్నింటినీ దాటుకుని వచ్చిందని చంద్రబాబు అన్నారు. గురువారం పార్టీ ఎంపీలు, సమన్వయ కమిటీ సభ్యులతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐదుకోట్ల మంది తమ హక్కుల కోసం ముక్తకంఠంతో పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఏవైనా విమర్శలుంటే ఎన్నికలప్పుడు చేయాలి గానీ, ఇది సమయం కాదన్నారు. బాధ్యత గల వ్యక్తిగా పవన్ రాష్ట్రం హక్కుల కోసం పోరాడాలని, ముఖ్యమంత్రిని బలహీన పరచడం తగదని సీఎం అభిప్రాయపడ్డారు. పవన్‌కల్యాణ్‌పై ఎవరూ వ్యక్తిగత విమర్శలు చేయవద్దని ఎంపీలు, ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. విమర్శలు హుందాగానే ఉండాలని, తనను ఎవరు తిట్టినా, తిట్టించినా అవి తనకు ఆశీర్వాదాలే చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరూ ఆవేశకావేశాలకు లోనుకారాదని, ఇది కీలక సమయమని, అందరి లక్ష్యం రాష్ట్ర ప్రయోజనాల మీదే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. ఆయాశాఖల మంత్రులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం మధ్యాహ్నం తన చాంబర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. కాగా పవన్ కల్యాణ్ సభ తర్వాత రాష్ట్రంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. అలాగే వైసీపీ అవిశ్వాస తీర్మానం చర్చలో పాల్గొనటం ద్వారా వైసీపీ, బీజేపీ కుట్రను బయటపెట్టాలని టీడీపీ భావిస్తున్నట్లు సమాచారం. అంతేగాక ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విశ్వాసం ఉందంటూనే కేంద్రంపై అవిశ్వాసం పెట్టడం లాంటి వైసీపీ ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేయాలని టీడీపీ యోచిస్తున్నట్లు సమాచారం. ఇక ఎన్డీఏ నుంచి బయటికి వస్తే జరిగే పరిణామాలపైనా మంత్రులతో సీఎం చర్చించారు.

ఈ సమయంలో ఇలాంటి విమర్శలా

కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిన కీలక సమయం. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతిఒక్కరూ పనిచేయాల్సిన తరుణం. ఇలాంటి సమయంలో ఇటువంటి విమర్శలా? అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రశ్నించారు. గురువారం ఉదయం పార్లమెంటు సభ్యులు, అసెంబ్లీ వ్యూహ కమిటీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇతరుల కుట్రలో పవన్ కల్యాణ్ పావు కావడం బాధాకరంగా ఉందన్నారు.

ఆ కుట్రలో భాగంగానే తనపై, లోకేష్‌పై నిందలు వేస్తున్నారని, అంతేగాక రాష్ట్ర ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తు న్నారని చంద్రబాబు చెప్పారు. టీడీపీని బలహీనపరిస్తే ఎవరికి లాభం? ముఖ్యమంత్రిని విమర్శిస్తే ఎవరికి ప్రయోజనం? ఈ విమర్శల వల్ల రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం కలుగుతుందా? అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి రాజకీయ కుట్రలను ప్రజలు అర్థం చేసుకుంటారని, వాళ్లే తగిన బుద్ధి చెబుతారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మన లక్ష్యాన్ని మనవాళ్లే దెబ్బ తీయడం బాధాకరంగా ఉందని, రాష్ట్రం హక్కుల కోసం ప్రతిఒక్కరూ పోరాడాలని, సీఎంను బలహీన పర్చడం తగదని చంద్రబాబు హితవుపలికారు.



టీడీపీ పొలిట్‌బ్యూరో భేటీ నేడు

టీడీపీ పొలిట్‌బ్యూరో శుక్రవారం అత్యవసర సమావేశం కానుంది. ఈ భేటీలో ప్రధానంగా ఎన్డీయే నుంచి బయటకు రావడంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. తమకు వ్యతిరేకంగా అనేక శక్తులను ప్రోత్సహించడంపై టీడీపీ ఆగ్రహంగా ఉంది. తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా రాష్ట్రంలో మహాకుట్ర జరుగుతోందని, ఈ కుట్రలో భాగంగానే నిన్న పవన్ కల్యాణ్ మాట్లాడారని టీడీపీ గట్టిగా భావిస్తోంది. ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. పవన్ వెనుక బీజేపీ ఉందని ప్రచారం ఉధృతంగా జరుగుతున్న తరుణంలో బీజేపీ తమకు వ్యతిరేకంగా కుట్ర చేస్తోందని, అటువంటప్పుడు కేంద్రంలో సంకీర్ణంలో ఉండాల్సిన అవసరం ఏంటని టీడీపీలో కొంతమంది నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

పవన్‌పై పరోక్షంగా స్పందించిన బాబు: లాలూచీ పడినవారికి ప్రజలే గుణపాఠం చెబుతారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మనోభావాలతో ఆడుకోవడం సరికాదని ఆయన సూచించారు. ప్రజలు ఎంత ఎమోషనల్‌గా ఉంటారో, అంతే సెంటిమెంట్‌గా ఉంటారని, ఎవరెవరు ఎక్కడ లాలూచీ పడు తున్నారో త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. ఏపీ హక్కుల కోసం పోరాడితే సహకరిస్తామని, అవసరమైతే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తామన్నారు. లాలూచీ పడితే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని చంద్రబాబు హెచ్చరించారు.

తెర వెనుక కుట్రతోనే పవన్ అలా మాట్లాడారు

- చంద్రబాబు రాత్రికి రాత్రి చెడ్డోడు అయ్యారా?
- లోకేశ్ ఎదుగుదల చూసి ఓర్వలేకే అవినీతి ఆరోపణలు
- పవన్ వ్యాఖ్యలపై భగ్గుమన్న టీడీపీ నేతలు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : హోదా కోసం పోరాడుతున్న తమ పార్టీపై పవన్‌కల్యాణ్ రాళ్లు వేయడం ఎవరికి మేలు చేయడానికని తెలుగుదేశంపార్టీ నిలదీసింది. పవన్‌కళ్యాణ్ ఆరోపణలు హోదా ఉద్యమాన్ని నీరుగార్చేలా ఉన్నాయని టీడీపీ నేతలు ఎదురుదాడికి దిగారు. బీజేపీ తెరవెనుక చేస్తున్న కుట్రలో భాగంగా సాక్షి స్క్రిప్ట్‌ను పవన్‌కళ్యాణ్ వల్లించాడని ఆక్షేపించారు. తెలుగుదేశాన్ని దెబ్బతీసేందుకే ఈ మహా కుట్ర జరుగుతోందంటూ ఆరోపణాస్త్రాలు ఎక్కుపెట్టారు.

ఉద్యమాన్ని నీరు గార్చేందుకే : కళా వెంకట్రావు

హక్కుల సాధన ఉద్యమాన్ని నీరు గార్చటం కోసమే పవన్ ప్రయత్నిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావ్ అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఏం చేస్తారో పవన్ చెప్పలేదని, ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదివి వినిపించారన్నారు. తెరవెనుక కుట్రలో భాగంగానే పవన్ ఆ విధంగా మాట్లాడాడని మండిపడ్డారు. హోదా కోసం ఇద్దరు మంత్రులు కేంద్రంలో రాజీనామా చేసి పోరాడుతుంటే పవన్‌కు కనపడటంలేదా? అని కళా ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్ధికి కలసి కట్టుగా వెళ్లే తరుణంలో పవన్ ఇలా మాట్లాడటం దేనికి సంకేతమని నిలదీశారు. రాష్ట్రంలో జరుగుతున్న చర్చ ఏమిటి, పవన్ మాట్లాడిదేమిటంటూ మండిపడ్డారు. శేఖర్‌రెడ్డితో లోకేశ్‌కు ఎలాంటి సంబంధాలు లేవని, నాటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత సిఫార్సుతో అతనికి టీటీడీ బోర్డులో స్థానం కల్పించినట్లు చెప్పారు. ఎన్నికలు వచ్చే సమయంలో కొన్ని పార్టీలను తయారు చేయడం కొందరికి అలవాటని ఎద్దేవా చేశారు. లోకేష్ తన పని తాను చేసుకుంటుంటే లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. కష్టానికి చంద్రబాబు మారు పేరని కళా వెంకట్రావ్ అన్నారు.



డబ్బు తీసుకుని ఓటేయమంటే ఎలా : చినరాజప్ప: రానున్న రోజుల్లో లోకేశ్ పెద్ద నాయకుడు అవుతాడన్న అక్కసుతోనే పవన్ ఆయన్ని టార్గెట్ చేశారని ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప మండిపడ్డారు. నిజాయితీ గురించి మాట్లాడుతున్న పవన్ డబ్బు తీసుకుని ఓటు వేయండని ప్రజలకు ఎలా చెప్పారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను దెబ్బతీసేందుకు బీజేపీ పవన్, వైసీపీని ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్రం కోసం కేంద్రంలో పదవులు కూడా వదులుకుని తెలుగుదేశం పోరాడుతుంటే అదే సమయంలో పవన్ బీజేపీతో కుమ్మక్కై చంద్రబాబు, లోకేశ్‌పై అవినీతి ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు.

పవన్ వ్యాఖ్యల వెనుక బీజేపీ హస్తం : పల్లె రఘునాథరెడ్డి



రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంతో పోరాడాల్సిన తరుణంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి తప్పుపట్టారు. పవన్‌కళ్యాణ్ టీడీపీ నేతలపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పవన్‌కళ్యాణ్ ఆరోపణల వెనుక బీజేపీ హస్తం ఉన్నట్లుగా అనిపిస్తోందని అనుమానం వ్యక్తంచేశారు. పవన్ బీజేపీ చేతిలో పావుగా మారాడని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి ఒక్క రాజధానిలోనే జరుగుతోందంటూ పవన్ అవగాహన లేకుండా మాట్లాడుతు న్నారని విమర్శించారు. లోకేశ్‌పై ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేశారని వాటిని వెంటనే పవన్ ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

రాత్రికి రాత్రి చెడ్డవారయ్యారా : మంత్రి అయ్యన్నపాత్రుడు



నిన్నటి వరకు పవన్‌కు మంచిగా కనిపించిన చంద్రబాబు రాత్రికి రాత్రి చెడ్డోడు అయ్యాడా అని మంత్రి అయ్యన్న పాత్రుడు ప్రశ్నించారు. ప్రజల అండ ఉన్నంతకాలం పవనే కాదు ఎలాంటి వాళ్ళు వచ్చిన టీడీపీకి ఇబ్బంది లేదని టీడీపీ ఎమ్మెల్యే బికె పార్థసారధి అన్నారు. అజ్ఞాత వాసి సినిమా ఫ్లాప్ కావడంతో పవన్‌కు మతిభ్రమించిందని, అందుకే ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడం లేదన్నారు.

నాలుగేళ్ల తరువాత మాట్లాడతారా : ఎమ్మెల్సీ అన్నం సతీష్

కేంద్రంపై పోరాడాల్సిన తరుణంలో రాష్ట్రాన్ని అస్థిర పరిచేలా పవన్‌కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ధ్వజమెత్తారు. కేంద్రాన్ని ఏమీ అనకుండా రాష్ట్రం ప్రభుత్వంపైనే ఆరోపణలు చేయడంపై తమకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో అవినీతి జరుగుతోందంటూ నాలుగేళ్ల తరువాత మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్ మాటకు తెలుగుదేశం పార్టీ చాలా విలువ ఇచ్చిందని, ప్రభుత్వంలో తప్పులు జరుగుతున్నాయని తెలిసినప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా లోకేశ్‌పై ఆరోపణలు చేశారని, పవన్ ప్రసంగం సాక్షి పత్రిక చదివి మాట్లాడినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా మంచి సూచనలు ఇస్తే ప్రభుత్వం స్వీకరిస్తుందని, అసత్య ఆరోపణలు చేస్తే ఆయన విలువే తగ్గిపోతుందని వ్యాఖ్యానించారు.

ప్రత్యేక హోదా కోసం పవన్‌తో కలసి పనిచేస్తాం

- వామపక్షాల నిర్ణయం ● 19న రౌండ్‌టేబుల్ సమావేశం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన సహా పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీతో కలసి పనిచేయాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి.

ప్రజా సమస్యలపై కలిసి పనిచేద్దామన్న పవన్ విజ్ఞప్తి మేరకు తామీ నిర్ణయం తీసుకున్నట్టు సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు మధు, రామకృష్ణ తెలిపారు. సీపీఎం, సీపీఐ నేతలతో విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ విడివిడిగా భేటీ అయ్యారు. సీపీఎం నుంచి రాష్ట్ర కార్యదర్శి మధు, వై. వెంకటేశ్వరరావు (వైవీ), ఎంఏ గఫూర్ పాల్గొనగా సీపీఐ నుంచి రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. పవన్ ఆహ్వానం



మేరకే సమావేశమైనట్టు వారు వెల్లడించారు. ప్రత్యేక హోదాపై కేంద్రం చేసిన మోసం సహా హామీల అమలు చేయించడంలో టీడీపీ వైఫల్యంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. హోదా సహా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేయాలన్న పవన్ ప్రతిపాదనను అంగీకరించినట్లు తెలిపారు. మరోసారి సమావేశమై పోరాటంపై కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నట్లు తెలిపారు.

జనసేన, వామపక్షాలు, ప్రత్యేక హోదా సాధన సమితితో కలిసి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ నెల 19న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని, పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యే అవకాశం ఉన్నట్టు తెలిపారు. ఎన్నికల అంశాలు, పొత్తులపై భేటీలో చర్చించలేదని వామపక్షాల నేతలు స్పష్టంచేశారు.

రైతుల ఆదాయం పెంచుతాం

ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మంగళగిరి, సూర్య ప్రతినిధి : రైతుల ఆదాయం పెంచుతామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మంగళగిరి లోని హ్యాపీ రిసార్ట్స్ క్లబ్‌లో జరిగిన రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ల శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొని, రాష్ట్రంలో రైతుల ఆదాయాన్ని పెంచి మరింత గిట్టుబాటు ధర కల్పించడానికి అనేక చర్యల ఫలితంగా వ్యవసాయ విభాగంలో 2017-18 మొదటి సంవత్సరానికి 17.3 శాతం, హార్టికల్చర్‌లో 18.62శాతం వృద్ధి రేటు సాధించటం జరిగిందని మంత్రి సోమిరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో వృద్ధి రేటు 2శాతం మాత్రమే నమోదుకాగా మన రాష్ట్రంలో మొదటి అర్ధ సంవత్సరంలో 25.6శాతం వృద్ధి నమోదయిందన్నారు.

రైతుల కోసం భూసార పరీక్షలు: 1.48 లక్షల మట్టినమునాలను సేకరించి 54 లక్షల రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ పూర్తి చేశామని, భూసార ఫలితలాదారంగా ఆయా పంటల సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి రైతులకు ఉచితంగా సరఫరా చేయటం వలన సాలీనా రు. 60-70 కోట్లు ఖర్చు చేస్తామని సోమిరెడ్డి వెల్లడించారు.

విత్తనాల కోసం మెగా సీడ్ పార్క్: కర్నూలులోని తంగడెంచ గ్రామంలోని 650 ఎకరాలలో అమెరికాలోని యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అత్యంత నాణ్యత గల విత్తనాలు అందించటానికి పరిశోదన మరియు సీడ్ ప్రాసెసింగ్ సదుపాయాల కల్పనకు రు. 650 కోట్లు ఖర్చు చేయటానికి నిర్ణయించటమైనది.

మద్దతు ధర అందించేందుకు చర్యలు: రాష్ట్ర ప్రభుత్వం పంట దిగుబడులు పెంచటానికి దృష్టి సారించటమే కుకుండా, రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టిందని 2016-17 సంవత్సరంలో 89 వేల మెట్రిక్ టన్నుల కంది, 5175 మెట్రిక్ టన్నుల మినుములు, పెసలు కనీస మద్దతు ధరతో రైతుల నుండి కొనుగోలు చేయటం మూలంగా 2017-18 సంవత్స రంలో అపరాలు ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. ఇదే విధంగా మొక్క జొన్న, వేరుశనగ, వరి పంటలను కూడా రైతుల నుండి కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవటం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం వాణిజ్య పంటలైన మిర్చి, పసువు పంటలకు కూడా ధర విషయం లో రైతులను ఆదుకునేందుకు రు. 305 కోట్లు తో 48000 మెట్రిక్ టన్నుల పసువుని అలానే మిర్చి రైతులకు క్వింటాల్ కు రు. 1500 చొప్పున ఒకొక్క రైతుకు గరిష్టంగా రు. 30 చెల్లించి ఆదుకోవడం ద్వార రు. 138 కోట్ల ఖర్చు చేశామన్నారు. ఉద్యానవన పంటలలో రైతులు అధిక ఆదాయం పొందటానికి వీలు ఎక్కువగా ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు ప్రత్యేకంగా రాయలసీమ జిల్లాలను ఒక హార్టికల్చర్ హబ్‌గా రూపొందిచటానికి అనేక రకమైన రాయితీలను ఇచ్చి ప్రోత్సహించటం జరిగింది.దీనిలో బాగంగానే 2017-18 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం పరికరాలను అమర్చుకునేందుకు 425 కోట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం మరో 700 కోట్లు జోడించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాయితీ పరిమితి కంటేఎక్కువరాయితీని కల్పించి మొత్తం రు.1125 కోట్ల రూపాయలు మరియు ఖర్చు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారా యణరెడ్డి, ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ కన్వీనర్ వి.వి.వి. చౌదరి, గుంటూరు మిర్చియార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు, వివిధ మార్కెట్ కమిటీల చైర్మన్లు పాల్గొన్నారు.

సీఎంను అభినందిస్తూ అసెంబ్లీలో తీర్మానం



అమరావతి, సూర్య ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభలో అడుగుపెట్టి 40 ఏళ్లయిన సందర్భంగా అసెంబ్లీలో అభినందన తీర్మానం పెట్టారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిస్తే చంద్రబాబు ఆత్మవిశ్వాసానికి ప్రతీగా నిలిచారని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలతో ఉమ్మడి ఏపీని అగ్రరంగంలో నిలిపారని, హైదరాబాద్‌లో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేశారని మంత్రి యనమల పేర్కొన్నారు.

చంద్రబాబుకు ఓర్పు, సహనం ఎక్కువ


ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి



వెలగపూడి, సూర్య ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఓర్పు, సహనం ఎక్కువ అని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీలో అడుగుపెట్టి 40 ఏళ్లయిన సందర్భంగా గురువారం అసెంబ్లీలో సీఎంను అభినందిస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేఈ చంద్రబాబుతో తనకున్న సాన్నిహిత్యాన్ని వెల్లడించారు. చంద్రబాబుతో కలిసి సుదీర్ఘంగా పయనించానని, 1972లో ఇద్దరం ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యామని చెప్పారు. బాబుకు ఓర్పు, సహనం ఎక్కువన్నారు. చంద్రబాబు ప్రోత్సాహంతో విజయభాస్కర్‌రెడ్డిని ఓడించానని చెప్పారు. పాదయాత్రలో ఆయన పాదాలు వాచిపోవడం చూసి చలించిపోయానన్నారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి లోకేశ్



అమరావతి, సూర్య ప్రతినిధి : శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా గ్రామాల్లో సురక్షిత తాగునీరు, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపే తంపై మంత్రి లోకేశ్ సమాధాన మిచ్చారు. గ్రామాల్లో సురక్షిత తాగునీరు అందించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఓవర్ హెడ్ ట్యాంక్స్ శుభ్రం చేయడం, క్లోరినేషన్ క్రమం తప్పకుండా జరుగుతుందని తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ శాఖల అనుసంధానంద్వారా గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాని లోకేశ్ తెలిపారు. సీసీ రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, పంట కుంటలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం 10 స్టార్ రేటింగ్ ఇస్తున్నా మని, ఈ రేటింగ్‌లో ప్రతి కుటుంబానికి నెలకి 10 వేల ఆదాయం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు.


ఏ అత్తింటికి వెళ్లాలో పవన్‌కు తెలియడం లేదు

ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి



అమరావతి, సూర్య ప్రతినిధి : జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ పవన్‌కు రాజకీయం ఒక సరదా అని అన్నారు. పవన్ రాజకీయా లంటే సినిమా అనుకుంటున్నారని విమర్శించారు. పవన్‌కు అత్తారింటికి దారెటో తెలియదు.. లోకేష్ గురించి పవన్‌కు ఏం తెలుసని మాట్లాడుతున్నారని ప్రశ్నిస్తూ ఆ వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మంత్రి ఆదినారాయణరెడ్డి డిమాండ్ చేశారు.

ఎన్‌ఆర్‌ఐల సహాయం ఎంతో అవసరం



విజయవాడ, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్ఆర్ ఐల సహాయం ఎంతో అవసరమని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. గురువారం విజయవాడలో ఎన్ఆర్ఐ వింగ్‌తో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమావేశం నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఐలను పార్టీకి నిధుల బ్యాంక్ గా చూడబోమని జనసేనాని అన్నారు. పార్టీ నెట్ వర్కింగ్‌లో సహాయపడాలని కోరారు. ఈ సందర్భం గా పవన్‌తో భేటీ అయిన ఎన్ఆర్ ఐలు మాట్లాడుతూ అందరం కలిసి ప్రజల సమస్యలపై పోరాటం చేద్దామని పవన్ చెప్పారని, అంతకు మించి ఇంకా ఎలాంటి సహాయం అవసరం లేదని అన్నారని, ప్రజా ఉద్యమాన్ని ప్రజల కోసం ఉపయోగిద్దామని చెప్పారని అన్నారు. పవన్ ఐడయాలజీని తాము ముందుకు తీసుకువెళతామని, అదే విషయం పవన్‌కు చెప్పామని ఎన్‌ఆర్‌ఐలు తెలిపారు. జనసేన ఎన్‌ఆర్ఐ వింగ్‌తో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు.

'నీకావిషయం మోడీ చెప్పారా?'

పవన్‌పై ఎమ్మెల్యే బోండా ఉమ ఫైర్



విజయవాడ, సూర్య ప్రతినిధి : మంత్రి లోకేష్ అవినీతికి పాల్పడ్డారంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడారని, శేఖర్‌రెడ్డికి, లోకేష్‌కు సంబంధం ఉందా? దానికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఉన్నాయా? అని టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమ ప్రశ్నించారు. శేఖర్ రెడ్డి కేసులో లోకేష్ ముద్దాయని, అందుకే ప్రధాని మోదీ సహాయం చేయడం లేదని పవన్ వ్యాఖ్యలు చేశారని, ఆ విషయం మోదీ చెప్పారా? లేక అమిత్ షా చెప్పారా? అని పవన్‌ను బోండా ఉమ నిలదీశారు. ఆ విషయం ఎవరు చెప్పారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మోకాలుకు, బోడిగుండుకు లింక్ పెట్టాలని చూస్తే ఏపీ ప్రజలు అమాయకులు కాదని, ఈ విషయం పవన్ తెలుసుకోవాలన్నారు. పవన్ వ్యాఖ్యలు చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నాయని అన్నారు.


పవన్ వెనుక లేం.. పవన్‌తోనే ఉన్నాం

బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్



అమరావతి, సూర్య ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ లాబీలో టీడీపీ నేత పయ్యావుల కేశవ్, బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ మధ్య చిట్‌చాట్ జరిగింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని పయ్యావుల అన్నారు. దానిపై స్పందించిన మాధవ్ పవన్ కళ్యాణ్ వెనుక లేమని, పవన్‌తోనే ఉన్నా మని అన్నారు. ప్రస్తుతం ఏపీలో ప్రధానంగా టీడీపీ, వైసీపీ పార్టీలే ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో పొత్తులు ఉండకపోవచ్చునని మాధవ్ వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని ఆయన అన్నారు.

రాజ్యసభ సభ్యునిగా పత్రం అందుకున్న వేమిరెడ్డి



వెలగపూడి, సూర్య ప్రతినిధి : రాజ్యసభ సభ్యునిగా అసెంబ్లీ కార్యదర్శి నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురువారం అసెంబ్లీ ప్రాంగణంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఆయన వెంట పలువురు వైఎస్ ఆర్‌సీపీనేతలు ఉన్నారు.

మళ్లీ కిరీటం అందుకున్న విద్యాదేవి





మహిళల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన సీనియర్ కమ్యూనిస్టు నేత విద్యాదేవి భండారి నేపాల్ తొలి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. శతాబ్దాల రాజరిక వ్యవస్థకు తెరదించిన అనంతరం ప్రజాస్వామిక బాటలో పయనిస్తున్న నేపాల్‌కు ఎన్నికైన రెండో అధ్యక్షురాలు విద్యాదేవి మరో పర్యాయం ఆ దేశ అధ్యక్ష పీఠాన్ని దక్కించుకుని సంచలనం సృష్టించారు. నేపాల్ విప్లవోద్యమంలో కీలక పాత్రధారిగా విద్యాదేవీ భండారి. మహిళా గెరిల్లా దళాలను నడిపించటంతో పాటు మహిళా రైతు కూలీల హక్కుల కోసం పోరాటాల వరకూ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (యునిఫైడ్ మార్క్సిస్ట్, లెనినిస్టు) పార్టీ ఇచ్చిన అన్ని బాధ్యతల్ని సమర్ధవంతంగా నిర్వర్తించిన వ్యక్తి ఆమె. భారత్ తరహాలోనే నేపాల్లో కూడా దేశాధ్యక్ష పదవి నామమాత్రపు అధికారాలతో అలంకార ప్రాయంగానే వున్నప్పటికీ అధికార సంకీర్ణ కూటమి ఉపనేతగా వ్యవహరించడం ఆమెకు కలసి వచ్చింది. రాజ్యాంగానికి మార్పులు చేసాక తొలిసారి పదవి అందుకున్న ఆమె, ఇటీవల జరిగిన ఎన్నికలలోనూ మెజారిటీ సాధించి, మరోమారు అధ్యక్షపీఠం దక్కించుకుని తన సత్తా చాటుకున్నారు. జన సేవలతో తన ప్రత్యేకతను మరో మారు నిలుపుకునే అవకాశం వచ్చిందన్నారామె

నేపాల్... చిన్న దేశం. భారత దేశానికి ఉత్తరాన.. ఆకాశాన్ని తాకుతున్నట్లనిపించే హిమాలయాల పాదాల చెంత సుమారు 1.5 లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో విస్తరించిన దేశం నేపాల్. ఆ దేశ భూభాగం మొత్తంలో వ్యవ సాయానికి పనికొచ్చే భూమి కేవలం 20 శాతం! జనాభా చూస్తే దాదావు 3 కోట్లు! అందరికీ అన్ని సౌకర్యాల మాట అటుంచితే, కనీసం తిండి గింజలైనా దొరకని పరిస్థితి. మరోవైపు ప్రజల్ని పీక్కుతినే రాజరికం. 2006 నేపాల్ ప్రజాస్వామ్య ఉద్యమానికి పూర్వం ప్రపంచంలోని ఏకైక హిందూ రాజ్యము. ఇది దక్షిణ ఆసియాలో చైనా, టిబెట్, భాం˘తదేశాల సరిహద్దులతో పర్యాటకంగానూ పేరెన్నికగన్నది. 1948వ సంవత్సరము వరకూ రాణాలు వారసత్వ ప్రధాన మంత్రులుగా నేపాలును పాలించగా భారత దేశానికి స్వాతంత్ర్యం రాగానే త్రిభువన్ అనే క్రొత్త రాజు నేపాలు పాలనకు రావడానికి సహాకారం అందింది. ఆపై ఆతని కుమారుడు మహేంద్ర, తదుపరి బీరేంద్రల పాలన సాగినా 1991 మే నెలలో దాదావు యాభై సంవత్సరాల తరువాత నేపాలలో ఎన్నికలు జరిగాయి. నేపాలీ కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలకు ఎక్కువ ఓట్లు దక్కాయి. ఏ పార్టీ కూడా రెండు సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం పరిపాలించలేక పోయింది. ఫిబ్రవరి 1996 లో మావోయిస్టు పార్టీ ప్రజాస్వామ్యాన్ని మార్చి, సామ్యవాదాన్ని స్థాపించడం కోసం విప్లవాత్మక ధోరణిని ఎంచుకొని ప్రజా యుద్ధాన్ని ప్రారంభించింది. అదే ఆ తర్వాత అంతర్యుద్ధంగా మారి 10 వేల మంది మరణానికి దారితీసింది. నేపా లు ప్రభుత్వ రికార్డుల ప్రకారం 2001, జూన్ 1 నాడు సింహాసన వారసుడు దీపేంద్ర తన ప్రేమను ఒప్పుకోలేదని రాజభవనంలో రాజు బీరేంద్రను, రాణి ఐశ్వర్యను, తమ్ముడిని, చెల్లెల్ని, ఇద్దరు బాబాయిలను, ముగ్గురు పినతల్లులనూ కాల్చి చంపేశాడు. తర్వాత తనూ కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడు కోమాలో ఉన్నా, సాంప్రదాయం ప్రకారం అతడిని వైద్యశాల పడక పైనే రాజుగా ప్రకటించారు. అతడు మూడు రోజుల తరువాత మరణించాడు. అతని మరణం తరువాత బీరేంద్ర తమ్ముడు అయిన జ్ఞానేంద్రను జూన్ 4న రాజుగా ప్రకటించారు. వెంటనే అతను రాజ్యంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించి ప్రభుత్వాన్ని రద్దు చేశాడు.

ఈనేపథ్యంలో ఎన్నో ఏళ్లుగా అనుభవించిన పీడన నుంచి విప్లవం జనించింది.దీనికి అక్కడి కమ్యూనిస్టు పార్టీలు సారథ్యం వహించాయి. ఆ ఎరుపులో నుంచి వికసించిన వేగు చుక్కే.. విద్యాభండారి! 2006లో విజయవంతమైన నేపాల్ విప్లవోద్యమంలో కీలక పాత్రధారి విద్యాదేవీ భండారి. మహిళా గెరిల్లాల దళాలను నడిపించడం దగ్గర్నుంచి మహిళా రైతు కూలీలకు హక్కులకు పాతాలు నూరిపోయడం వరకు అన్ని బాధ్యతలు ఆమెవే. నిజానికి ఆమె భర్త మదన్ భండారీ.. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యునిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్) కార్యదర్శిగా పనిచేసేవాడు. 1993లో ఆయన అను మానాస్పద రీతిలో మరణించారు. భర్త మరణంతో కుంగిపోకుండా.. ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసింది విద్యాదేవి. (నిజానికి విద్యార్థి దశలోనే ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఆమె.. మదన్ భండారీతో పెళ్లి తర్వాత కొన్నేళ్లు రాజకీయాలకు దూరంగా ఉన్నారు.) అయితే భర్త మరణానికి కొద్ది ఏళ్ల ముందే రాజకీయాలలోకి వచ్చిన ఆమె అధికార పగ్గాలు చేపట్టిన సంకీర్ణ కూటమి ఉపనేతగా వ్యవహరిరచారు. ఆమె అధికార సీపీఎన్-యూఎంఎల్ పార్టీ ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పార్లమెంట్ ఆమోదముద్ర వేసిన కొత్త రాజ్యాంగ ప్రకారం దేశానికి కొత్త అధ్యక్ష ఎన్నిక అవసరమెన దశలో కొత్త అధ్యక్షుణ్ని ఎన్నుకోవడం అనివార్యమైంది. అధ్యక్ష పదవి కోసం రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యునిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్) దృష్టి విద్యాదేవిపై పడింది. నేపాల్ మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలిగా విద్యాదేవీ భండారి పేరును ఖరారు చేసి ప్రపంచం దృష్టిని ఆకర్శించింది. విద్యాదేవికి తన సొంత పార్టీ సీపీఎన్-యుఎంఎల్ తో పాటు 14 పార్టీలు మద్దతు తెలిపాయి. అధ్యక్ష ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి ఆ దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది ఆమె. సమీప ప్రత్యర్ధి నేపాల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖుల్ బహదూర్ గురుంగ్ పై 100కుపైగా ఓట్ల మెజారిటీతో తొలిసారి విజయం సాధించారు. ఈ అధ్యక్ష ఎన్నికల్లో విద్యాదేవి భండారికి నేపాల్ పార్లమెంటులోని మొత్తం 549 ఓట్లలో విద్యాదేవికి 327 ఓట్లు వచ్చాయి. నేపాలీ కాంగ్రెస్ కు చెందిన ప్రత్యర్థి కుల్ బహదూర్ గురుంగ్ కు 214 ఓట్లు పోలయ్యాయి. 47 మంది ఓటింగ్ కు గైర్హాజరు కాగా, 8 ఓట్లు చెల్లలేదు. ఒక సభ్యుడు సస్పెండ్ అయిన విషయం విదితమే. కాగా నేపాల్ తొలి మహిళా అధ్యక్షురాలిగా కొనసాగుతున్న... ఆమె పదవీ కాలం పూర్తి కావటంతో మరోసారి అధ్యక్ష పీఠం వైపు దృష్టినిలపిన అధికార వామపక్ష కూటమి తరఫున... బరిలో నిలిచారు విద్యాధరి భండారీ. ఆమె తన సమీప నేపాలీ కాంగ్రెస్ నాయకురాలు కుమారి లక్ష్మీరాయ్‌పై భారీ మెజారిటీతో ఎన్ని కయ్యారు. మొత్తంగా 2/3వంతు కంటే అధిక మెజారిటీ సాధించి జయకేతనం ఎగురవేశారు. భండారికి 39,275 ఓట్లు రాగా, లక్ష్మీరాయ్‌కి 11,730 ఓట్లు దక్కాయి. అధికార వామపక్ష కూటమి భాగస్వా ములతో పాటూ....ఇతర పలు పార్టీలు బిద్యాదేవి అభ్యర్థిత్వానికి మొదటి నుంచీ మద్దతుగా నిలచాయి. తాజాగా జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఆమె రెండోసారి అధ్యక్షురాలిగా... మొత్తంగా నేపాల్ 3వ అధ్యక్షురాలిగా నిలిచింది. రాచరికం అంతమైన తర్వాత 2008లో జరిగిన మొట్టమొదటి ప్రజాస్వామ్యయిత ఎన్నికల్లో నేపాల్ అధ్యక్షుడిగా రామ్ భరణ్ యాదవ్ ఎన్నికయిన సంగతి తెలిసిందే.



భారత పూర్వ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో



భారత ప్రధాని మోడీతో...



భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్‌తో



ఎన్నికలలో విజయానంతరం



దేశ అధ్యక్షురాలిగా ప్రమాణం చేస్తూ..



సైరా సెకండ్ షెడ్యూల్



మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్ ప్లే చేస్తున్న 'సైరా' సెకండ్ షెడ్యూల్ హైద్రాబాద్‌లో మొదలు కానుంది. ఇటీవలే ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో రామ్‌చరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రం చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతుండడం తెలిసిందే.

ఈ షెడ్యూల్‌లో నయనతార కూడా పాల్గొననుందని, చిరంజీవి–నయనతారల నడుమ కొన్ని సన్నివేశాలతోపాటు.. వీరిద్దరిపై ఒక పాట చిత్రీకరించేందుకు సురేందర్ రెడ్డి సన్నాహాలు చేసుకుంటున్నారని సమాచారం!!

కనక మహాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్



ప్రభుదేవా, ఐశ్వర్య రాజేష్ తారాగణంగా ప్రమోద్ ఫిలింస్, ట్రైడెంట్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై విజయ్ దర్శకత్వంలో ప్రతీక్ చక్రవర్తి, శృతి నల్లప్ప, ఆర్.రవీంద్రన్ నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'లక్ష్మి' ఈ సినిమా పాత్రికేయుల సమావేశం గురువారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది. ప్రభుదేవా మాట్లాడుతూ.. 'దర్శకుడు విజయ్ నాకు సోదరుడితో సమానం. తనతో 'అభినేత్రి' సినిమా చేయడం గొప్ప అనుభవం. తర్వాత మా కాంబినేషన్‌లో అభినేత్రి–2 చేద్దామని కూడా అనుకున్నాం. ఆ సమయంలో ఈ స్క్రిప్ట్ విన్నాను. చాలా బాగా నచ్చింది. మంచి డాన్స్ మూవీ వచ్చి చాలా రోజులయ్యాయి. ఈ సినిమాలో నటించిన పిల్లలందరూ చాలా బాగా చేశారు. నేను అన్నట్లుగానే సినిమా ఓ రేంజ్‌లో ఉంటుంది. ఇండియా మొత్తం నుండి పిల్లలను ఎంపిక చేశారు. ఈ పిల్లలతో చేయడం మంచి ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది' అన్నారు.

గురువుకే పంగనామాలు పెడుతోంది!

రాంగోపాల్‌వర్మను రిటైరవ్వమంటున్న రాధిక



తెలుగులో రాధిక ఆప్టేను పరిచయం చేసింది రాంగోపాల్‌వర్మ అన్న విషయం తెలిసిందే. మరి సహవాస దోషమో ఏమో కానీ.. వర్మ తరహాలోనే రాధిక కూడా ఎప్పుడూ ఏదో రకంగా వార్తల్లో ఉండేలా ప్లాన్ చేసుకుంటోంది!

బీచ్‌కి వెళ్లినప్పుడు బికినీ వేసుకోకుండా, నిండుగా పట్టుచీర కట్టుకోమంటారా? అని ప్రశ్నించడం కానీ, చిత్ర పరిశ్రమలో అవకాశాల కోసం హీరోయిన్లు కాంప్రమైజ్ అవుతుంటారని ఒకసారి, నేను మాత్రం అలాంటి ఒత్తిళ్లకు లొంగే రకం కాదని ఒకసారి, ఒక హీరో నన్ను గోకాలని చూస్తే, లాగి పెట్టి కొట్టానని ఇంకోసారి.. ఎప్పటికప్పుడు రకరకాలుగా హాట్‌హాట్‌గా స్టేట్‌మెంట్స్ ఇస్తూ ఎప్పుడూ ఏదోలా వార్తల్లో ఉండే రాధిక ఆప్టే తాజాగా తన గురువుకే పంగనామాలు పెట్టేలా మాట్లాడుతోంది!

ఒకప్పుడు అద్భుతమైన సినిమాలు తీసిన రాంగోపాల్‌వర్మ ఇప్పుడు చాలా చెత్త సినిమాలు తీస్తున్నాడని, కాబట్టి అతను రిటైరైతే మంచిదని రాధిక ప్రకటించింది. ఈ ప్రకటన విన్నవారు, చదివినవారు.. గురువుకి పంగనామాలు పెట్టడమంటే ఇదేనని వ్యాఖ్యానిస్తున్నారు!!



రాజకీయాలకు సమంత సై అనేనా?

ఇప్పుడున్న హీరోయిన్లందరిలో సమంత చాలా తెలివైనదన్న విషయం అందరికీ తెలిసిందే. పెళ్లయ్యాక కూడా హీరోయిన్‌గా తన స్థానానికి ఢోకా లేకుండా చూసుకోవడంలోనే సమంతా తెలివితేటలు మనకు అర్థమవుతాయి!

హీరోయిన్‌గా బిజీగా ఉన్న సమంతా.. తెలంగాణలో చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండడం తెలిసిందే. అలాగే ప్రత్యూష పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి.. పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న అక్కినేనివారి కోడలు.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి తరపున నేరుగా పోటీ చేయడం కానీ, లేక ఆ పార్టీ తరపున ఏదైనా నామినేటెడ్ పదవి పొంది, ఎన్నికల ప్రచారం నిర్వహించడం కానీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది!!



తనదైన వాణి వినిపిస్తోంది

బాలీవుడ్ భామ వాణికపూర్ మన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. 'తను వెడ్స్ మను' తెలుగు రీమేక్‌గా రూపొందిన 'ఆహా కళ్యాణం'లో నానీకి జోడీగా నటించింది. హిందీలో 'శుద్ద్ దేశీ రొమాన్స్' చిత్రం ద్వారా పరిచయమైన ఈ భామ అందానికి తగిన విజయాలు ఇంకా రాలేదు!

రణవీర్ సింగ్‌తో వాణి కపూర్ నటించగా ఆమధ్య విడుదలైన 'బేఫికర్' కూడా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. దాంతో అడిగిన మ్యాగజైన్స్ అన్నిటికీ హాట్ హాట్‌గా ఫోజులిస్తూ తన ఉనికిని కాపాడుకుంటోంది వాణి కపూర్!

'నిజమే.. సరైన సక్సెస్ కోసం నేను చాలా ఆత్రంగా ఎదురు చూస్తున్నాను. అయితే దాని కోసం నేను చాలా ఫ్రస్ట్రేటడ్‌గా ఉన్నాను.. డిస్పరేట్‌గా ఉన్నాననడం కరెక్ట్ కాదు. ఒక మంచి సక్సెస్‌తో సమీకరణాలన్నీ ఆటోమేటిక్ మారిపోతాయని నాకు తెలుసు. అందుకే దాని కోసం ఓపిగ్గా ఎదురు చూస్తున్నాను. అంతే' అంటోంది ఈ అమ్మడు!!

భరత్‌కు భారీ స్పందన



శ్రీమంతుడు' అనంతరం కొరటాల శివ దర్శకత్వంలో మహేష్‌బాబు నటిస్తున్న 'భరత్ అనే నేను' టీజర్ ఇటీవల విడుదల కావడం తెలిసిందే. విడుదలైన 19 గంటల్లోనే 10 మిలియన్ (కోటి) వ్యూస్ సాధించిన ఈ చిత్రం ఇప్పుడు మరో రకంగానూ రికార్డు క్రియేట్ చేస్తోంది!

ఈ చిత్రం టీజర్‌కి 5 లక్షల లైక్స్ రావడం అందరికీ ఆశ్చర్యాన్ని గొలుపుతోంది. ఓ తెలుగు సినిమాకనే కాదు.. ఓ ఇండియన్ మూవీకి, చాలా తక్కువ వ్యవధిలో ఈ రేంజ్‌లో లైక్స్ రావడం విశేషంగా చెబుతున్నారుజ మహేష్ సరసన కైరా అద్వానీ నటిస్తున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తుండగా, దేవిశ్రీప్రసాద్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ఏప్రిల్ 20న చంద్రబాబు జన్మదిన కానుకగా ఈ చిత్రం విడుదల కానుంది!!

ఊహాతీతమైన వాస్తవికతకు అద్దం పడుతూ..



రాజరథం' చిత్రబృందం మరో పాటని విడుదల చేశారు. 'నిన్ను నేను ప్రేమించానంటూ' అంటూ సాగే ఈ యుగళగీతం వినసొంపుగా ఉండడమే గాక, అద్భుతమైన దృశ్యాలతో కనువిందు చేయనుంది. ఊహ, వాస్తవాల కలయికగా ఒక భారీ సెట్‌లో ఎంతో అందంగా తీర్చిదిద్దారు. ఊటీ అడవుల్లో చిత్రీకరణ జరుపుకున్న ఈ పాట కోసం అడవుల్లోనే భారీ సెట్ నిర్మించారు.

ప్రముఖ నటుడు రవి శంకర్ 'రాజరథం'లో 'చల్ చల్ గుర్రం' అని సాగే పాటని పాడిన విషయం తెలిసిందే.

'రాజరథం' గా రానా దగ్గుబాటి గాత్రంతో తీర్చిదిద్దిన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మార్చ్ 23 న విడుదల చేయడానికి నిర్మాణ సంస్థ 'జాలీ హిట్స్' సన్నాహాలు చేస్తోంది!!

ఇంత లేటు వయసులో ఎంత ఘాటు ప్రేమయో



ఆన్ స్క్రీన్ రొమాన్స్ పండించడంలో అమీర్ ఖాన్ ఎంతటి సిద్ధహస్తుడో అందరికీ తెలిసిందే. 'ఖయామత్ సే ఖయామత్, దిల్, జో జీతా వహీ సికిందర్' వంటి చిత్రాల్లోనే కాదు.. '3 ఇడియట్స్, పి.కె' వంటి రీసెంట్ చిత్రాల్లోనూ అమీర్ యమా రొమాంటిక్‌గా నటించాడు!

అయితే తాను ఆన్ స్క్రీన్ మాత్రమే కాదు.. ఆఫ్ స్క్రీన్ కూడా తాను చాలా రొమాంటిక్ అని తాజాగా పబ్లిక్‌గా నిరూపిస్తున్నాడు బాలీవుడ్ సూపర్‌స్టార్ అమీర్‌ఖాన్!

తన రెండో భార్య కిరణ్‌రావును పబ్లిక్‌గా, అది కూడా యమ ఘాటుగా ముద్దు పెట్టుకోవడం ద్వారా మిస్టర్ పర్ఫెక్ట్‌గా పేరు పడ్డ అమీర్‌ఖాన్ అందర్నీ ఆశ్చర్యపరిచాడు. కిరణ్‌రావు కూడా పబ్లిక్ ప్లేస్‌లో పచ్చిగా తనను ముద్దు పెట్టుకుంటున్న భర్తను వారించకుండా తను కూడా అంతే తమకంతో అమీర్‌కి సహకరించడం చర్చనీయాంశమవుతోంది!

అమీర్‌ఖాన్ తన సరసన నటించే హీరోయిన్లతో ఎఫైర్స్ పెట్టుకుంటాడో లేదో తెలియదు కానీ.. అందుకు సంబంధించిన వార్తలు బయటకు రాకుండా మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకుంటాడు. అందుకే ఇన్నేళ్ల కెరీర్‌లో అమీర్‌పై గాసిప్స్ ఎప్పుడూ రాలేదు!

అలాంటిది పబ్లిక్ ప్లేస్‌లో తన భార్యను అంత గట్టిగా ముద్దాడడం వెనుక అమీర్‌ఖాన్ ఆంతర్యం ఏమిటన్నది ప్రస్తుతానికైతే ఎవరికీ అంతుబట్టడం లేదు!!



ఆ ఛాన్స్ ఈ సొగసరి సొంతమయ్యిందా?

నిఖిల్ నటిస్తోన్న కనితన్ రీమేక్ షూటింగ్ ఇటీవల మొదలయ్యింది. ఠాగూర్ మధు నిర్మిస్తోన్న ఈ సినిమాను తమిళ్ డైరెక్టర్ సంతోష్ దర్శకత్వం వహిస్తున్నాడు. రిపోర్టర్ పాత్రలో నిఖిల్ ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. తాజా సమాచారం మేరకు ఈ సినిమాలో సురభి హీరోయిన్‌గా నటించబోతోంది. విద్యా వ్యవస్థలోని లోపాలను వేలెత్తి చూపిస్తూ ఇన్వెస్టిగేటివ్ తరహాలో ఆద్యంతం ఆసక్తిగా ఈ సినిమా సాగబోతోంది. ముద్ర అనే టైటిల్‌ను ఠాగూర్ మధు ఈ చిత్రం కోసం రిజిస్టర్ చేయించారని తెలుస్తోంది!!

శరద్ పవార్‌తో రాహుల్ మంతనాలు



న్యూఢిల్లీ : 2019 లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిపక్షాలను ఏకం చేసే పనిలో ఉంది. దీనిలో భాగంగా ఇటీవల 19 ప్రతిపక్షాల నేతలకు సోనియా గాంధీ తన నివాసంలో ప్రత్యేక విందు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల అనంతరం గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో ప్రత్యేక మంతనాలు జరిపినట్లు సమాచారం. బుధవారం వెలువడిన ఉత్తర్ ప్రదేశ్, బీహార్ ఉప ఎన్నిక ఫలితాలపైనా ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అదేవిధంగా 2019లో ఎన్నికలలో బీజేపీకి వ్యతిరేకంగా ఒక కూటమిని ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ త్వరలోనే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరపనున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల28న ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నేతృత్వంలో ప్రతిపక్ష నాయకులతో ఒక సమావేశం కూడా జరగనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సమావేశానికి మమత బెనర్జీ కూడా హాజరు కానున్నట్లు తెలిసింది.



బీజేపీ కలిసిరాని ఉప పోరు

• ప్రతిష్ఠాత్మక గోరఖ్‌పూర్ స్థానాన్ని కోల్పోవడంతో కలవరం • ఇటీవలి కాలంలో వరుస వైఫల్యాలు • యోగి ఆదిత్యనాథ్ కంచుకోటలో ఓటమి



న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో అసాధారణ ఫలితాలతో 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఆపై జరిగిన ఉప ఎన్నికల్లో మాత్రం అధికంగా ఓటమిలను చవి చూస్తోంది. 2014 నుంచి ఇప్పటి వరకూ దేశ వ్యాప్తంగా 23 లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా కేవలం నాలుగింటినే బీజేపీ కైవసం చేసుకుంది. కాగా, కాంగ్రెస్ పార్టీ 5 స్థానాలను గెలుచుకుని ఉప ఎన్నికల ఫలితాల్లో బీజేపీ కంటే మెరుగ్గా ఉంది. తృణమూల్ కాంగ్రెస్ నాలుగు స్థానాలు గెలిచి తన సత్తా చాటింది.

ఈ 23 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ సిట్టింగ్ స్థానాలు 10. ప్రధాని నరేంద్ర మోదీ హవా కొనసాగిన 2014లో రెండు స్థానాల్లో, 2016లో మరి రెండు సీట్లను మాత్రమే గెలుచుకున్న బీజేపీ మిగతా ఆరింటిని కోల్పోయింది. అయితే 2014లో ఉప ఎన్నికలు జరిగిన 5 లోక్‌సభ స్థానాలను ఆయా పార్టీలు తిరిగి చేజిక్కించుకోవడం గమనార్హం. 2016లో ఉప ఎన్నికల ఫలితాల్లో బీజేపీ పరవాలేదనిపించింది. లఖింపూర్ (అసోం), శాహోల్ (మధ్య ప్రదేశ్) లోక్‌సభ స్థానాలను తిరిగి నిలబెట్టుకుంది.

కంచుకోటలో కలవరం

గత ఏడాది బీజేపీకి ఏమాత్రం కలిసిరాలేదు. పంజాబ్‌లోని అమృత్‌సర్, గురుదాస్‌పూర్ లోక్‌సభ స్థానాల ఉప ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైంది. కాంగ్రెస్ అమృత్‌సర్ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకుంది. అయితే వరసగా 4 సార్లు గురుదాస్‌పూర్ లో గెలుపు బావుటా ఎగరేసిన బీజేపీ ఆ స్థానాన్ని కోల్పోవడం గమనార్హం. కేరళలోని మలప్పురం, జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ స్థానాల్లోనూ బీజేపీకి పరాభవం తప్పలేదు.

ముఖ్యమంత్రి స్థానంలోనూ అపజయమే

2018లో బీజేపీ పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. రాజస్థాన్‌లోని అజ్మీర్, అల్వార్ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో రెండింటినీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అంతకు ముందు ఆ రెండు స్థానాలు బీజేపీవే. పశ్చిమ బెంగాల్‌లోని ఉలుబెరియా స్థానంలో ఓటమి పాలైన బీజేపీ బీహార్‌లోనూ అదే పంథా కొనసాగించింది. బీజేపీకి అఖండ విజయాన్ని అందించిన కేంద్రంలో అధికారంలో నిలిపిన ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ఫూల్పూర్ స్థానాలను సైతం బీజేపీ కాపాడుకోలేక పోయింది. విశేషమేమంటే, ఆ రెండూ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య రాజీనామా చేసిన స్థానాలు కావడం. గత ఏడాది సీఎం, డిప్యూటీ సీఎంలుగా వారు యూపీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కావడంతో ఆ స్థానాలు ఖాళీ అయ్యాయి. తాజాగా గోరఖ్‌పూర్, ఫూల్పూర్ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థులు గెలుపొందిన విషయం తెలిసిందే. యోగి ఆదిత్యనాథ్ వరుసగా 5 సార్లు విజయ భేరి మోగించిన తన కంచుకోట గోరఖ్‌పూర్‌లో బీజేపీ ఓటమి పాలవడం పార్టీకి మింగుడు పడడం లేదు.




ఉత్తర ప్రదేశ్ మొత్తం నిషాద్‌పైనే చర్చ!

• 29 ఏళ్లుగా గోరఖ్‌పూర్‌లో తిరుగులేని బీజేపీ
• 1998 నుంచి ఎంపీగా ఎన్నికవుతున్న ఆదిత్యనాథ్ • 29 ఏళ్ళ అప్రతిహత పాలనకు చరమగీతం పాడిన ప్రవీణ్ కుమార్ నిషాద్



ఉత్తర ప్రదేశ్‌లో ప్రవీణ్ కుమార్ నిషాద్ గురించి తీవ్రమైన చర్చ జరుగుతోంది. 29 ఏళ్లుగా బీజేపీకి తిరుగులేని గోరఖ్‌పూర్ స్థానాన్ని గెలుచుకుని బీజేపీకి షాక్ ఇచ్చిన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీయే ప్రవీణ్ కుమార్ నిషాద్. గోరఖ్‌పూర్‌లో 29 ఏళ్ల చరిత్ర బీజేపీ సొంతం, అంతే కాకుండా అది సీఎం ఆదిత్యనాథ్ సొంత నియోజకవర్గం. ఆయన సీఎం కావడంతో ఖాళీ అయిన పార్లమెంటు స్థానం, దీనికి తోడు అక్కడ సుదీర్ఘ కాలంగా గోరఖ్‌నాథ్ మఠంలోని పూజారులే గెలుస్తూ వస్తున్నారు. అలాంటి స్థానంలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన 29 ఏళ్ల నిషాద్ విజయం సాధించడం బీజేపీకి మింగుడుపడడం లేదు. నిషాద్ అక్కడ ఎవరికీ పెద్దగా తెలియదు, ఒక రకంగా అనామకుడు. 1998 నుంచి ఆదిత్యనాథ్ కంచుకోటగా మారిన గోరఖ్‌పూర్‌లో విజయంపై సమాజ్‌వాదీ పార్టీ కూడా పెద్దగా అంచనాలు పెట్టుకోలేదు. అయితే, ఎవరూ ఊహించని విధంగా నిషాద్ విజయం సాధించాడు. పోనీ అతను ఏమన్నా బాగా డబ్బున్నవాడా? అంటే అతని ఆస్తులు 11 లక్షల రూపాయలేనని తెలుస్తోంది. అలాంటి వ్యక్తి విజయం సాధించడం ఆశ్చర్యకరమని యూపీ వాసులు పేర్కొంటున్నారు.

గరిష్ఠ వేగాన్ని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ : ఇక నగరాల్లోని రహదారులపైనా వాహనాలు మరింత వేగంగా దూసుకువెళ్లేందుకు అనుమతి ఇస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. నగరాల్లో కనీస వేగ పరిమితిని 70 కిలో మీటర్లుగా మారుస్తూ, రోడ్డు, రవాణా మంత్రిత్వశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. రవాణా వాహనాలు గంటకు 60 కి.మీ. వేగంతో వెళ్లవచ్చని, టూ వీలర్లు 50 కి.మీ. వేగంగా పోవచ్చని సూచించింది. అయితే, స్థానికంగా ఉండే రహదారుల నాణ్యత, భద్రత మొదలైన అంశాలను దృష్టిలో ఉంచుకుని వేగ పరిమితిని తగ్గించుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నామని వెల్లడించింది. దేశవ్యాప్తంగా మెరుగైన రహదారులు ఏర్పడడం, రింగ్ రోడ్లు, ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం సాగడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఎక్స్‌ప్రెస్‌వేలపై గంటకు 120 కి.మీ. వేగంతో వెళ్లేందుకు అనుమతించినట్టు కేంద్ర రవాణ శాఖ సంయుక్త కార్యదర్శి అభయ్ దామ్లే పేర్కొన్నారు. అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలను రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదించినట్టు వెల్లడించారు. కాగా, ప్రస్తుతం నగరాల్లో వాహనాల వేగ పరిమితి 40 నుంచి 50 కిలో మీటర్ల మధ్య ఉందన్న సంగతి తెలిసిందే.

సోషల్ మీడియాలో మోడీ మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ బహిర్గతం



వారణాసి : అత్యంత గోప్యంగా ఉండాల్సిన ప్రధాని పర్యటన వివరాలను సోషల్ మీడియా వేదికగా బహిర్గతం చేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన ఉత్తర ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. వారణాసికి చెందిన అనూప్ పాండే అనే యువకుడు ప్రధాని నరేంద్ర మోడీ సోషల్ మీడియా టీమ్‌లో రెండేళ్ల క్రితం పని చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ ట్విట్టర్ ద్వారా ఫాలో అవుతున్న 1932 మందిలో అనూప్ పాండే ఒకరు కావడం విశేషం. అనారోగ్య కారణాలతో ఆయన తిరిగి వారణాసి చేరుకున్నారు. తాజాగా ప్రధాని వారణాసి పర్యటన మినిట్-టు-మినిట్ వివరాలను ఆయన ఫేస్‌బుక్ ద్వారా బహిర్గతం చేశారు. దీనిపై ఎస్పీజీ పోలీసులు ఉత్తర ప్రదేశ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు ఆయనను అరెస్టు చేశారు.

పదో తరగతి విద్యార్థినిపై ప్రిన్సిపాల్ అత్యాచారం



చండీగఢ్ : పదో తరగతి వార్షిక పరీక్షలను వేరే విద్యార్థితో రాయించి పాస్ చేయిస్తానని నమ్మించి ఓ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడో ప్రబుద్ధుడు. హర్యానాలోని సోనిపట్ జిల్లా గొహనా పట్టణంలో జరిగింది ఈ ఘటన. బాలికను నమ్మించి అత్యాచారానికి ఒడిగట్టిన స్కూలు ప్రిన్సిపాల్ సహా అతడికి సహకరించిన ఇద్దరు మహిళలపై పోలీసులు పోస్కో చట్టం కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం వారు ముగ్గురూ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. బాధిత బాలిక తండ్రి మాట్లాడుతూ తన కుమార్తెను పరీక్షల్లో ఉత్తీర్ణత చేసేందుకు ప్రిన్సిపాల్‌తో రూ. 10 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నట్టు చెప్పారు. ఈ నెల 8న ప్రిన్సిపాల్ తనకు ఫోన్ చేసి కుమార్తెతో కలసి రావాల్సిందిగా కోరారని, అక్కడికి వెళ్లిన తరువాత ఆమె పరీక్షలు రాయాల్సి ఉంది కాబట్టి తనను వెళ్లవలసిందని కోరారని బాలిక తండ్రి పోలీసులకు తెలిపారు. పరీక్ష రాసిన తరువాత ఇంటికి వచ్చిన కుమార్తె ప్రిన్సిపాల్ తనను రేప్ చేశాడని చెప్పిందని, ఇద్దరు మహిళలు తనను ఒప్పించారని చెప్పినట్టు బాలిక తండ్రి తెలిపారు. బాలిక వాఙ్మూలం అనంతరం పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు. కాగా, రెండు నెలల్లో ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారి.

నోబెల్ గ్రహీత రోడ్డుపై సాయం కోసం అర్థిస్తూ...

ఇల్లినాయిస్ : ప్రఖ్యాత నోబెల్ పురస్కారం పొందిన శాస్త్రవేత్త ఐయిచి నెగిషి ప్రమాదానికి గురై సాయం కోసం రోడ్డుపై అటూ ఇటూ తిరుగుతూ అర్థించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జపాన్‌కు చెందిన 82 ఏళ్ల ఐయిచి నెగిషి 2010లో రసాయన శాస్త్రంలో మరి ఇద్దరితో కలసి నోబెల్ పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన భార్య సుమైరా నెగిషి దుర్మరణం పాలవగా వృద్ధాప్యంలో ఉన్న ఆయన గాయాలతో సహాయం కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆయన అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటున్నారు. సోమవారం ఇంటి నుంచి కారులో బయలుదేరిన నెగిషి దంపతులు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. మంగళవారం వారిని ఇంటి నుంచి దాదాపు 320 కిలో మీటర్ల దూరంలో గుర్తించారు. కారు అదుపు తప్పి గుంతలోకి పడిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదంలో ఆయన భార్య సుమైర్ నెగిషి (80) ప్రాణాలు కోల్పోగా ఆయన గాయాలపాలయ్యారు. సోమవారం విమానాశ్రయానికి బయలుదేరిన ఐయిచి దంపతుల ఆచూకీ తెలియకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. అయితే, పోలీసులు గాలింపు చేపట్టగా మంగళవారం ఓ అడ్వాన్స్‌డ్ డిస్పోజల్ కంపెనీకి చెందిన ప్రదేశంలో ఐయిచిని గుర్తించారు. వృద్ధుడైన ఆయన గాయాలతో సహాయం కోసం అర్థిస్తూ రోడ్డుపై అటూ ఇటూ తిరుగుతూ పోలీసులు కంట పడ్డారు. దీంతో పోలీసులు ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన కనిపించిన ప్రదేశానికి సమీపంలోని ఓ గుంతలో వారి కారు పడిపోయి ఉంది. ఆయన భార్య సుమైరా కారు వద్ద చనిపోయి కనిపించారు. కారు ప్రమాదానికి గురై ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో కుట్ర ఏమీ లేకపోవచ్చని భావిస్తున్నామని తెలిపారు. వారు వెళ్లాలనుకున్న రాక్‌ఫోర్డ్ విమానాశ్రయం ఘటన స్థలానికి 13 కిలో మీటర్ల దూరంలో ఉంది. జపాన్‌కు చెందిన నెగిషి 1960లో స్కాలర్‌షిప్‌పై అమెరికాకు వచ్చారు. ప్రస్తుతం ఇండియానాలోని పర్డ్యూ విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు.



పేపర్ లీక్ కాలేదు



న్యూఢిల్లీ : ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం కామర్స్ పేపర్ లీకైందంటూ వస్తున్న వార్తల్ని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ) ఖండించింది. పరీక్ష కేంద్రాలకు పంపిన ఏ ప్రశ్న పత్రాల కట్టలను పరీక్షలకు ముందు తెరవలేదని బోర్డు అధికారులు తెలిపారు. ఈ మేరకు అన్ని కేంద్రాల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించామన్నారు. ఇలాంటి వార్తల ద్వారా ప్రజలను, విద్యార్థులను ఆందోళనకు గురి చేయడం సబబు కాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ వార్తలు ఎక్కడి నుంచి మొదలయ్యాయి. దీనికి కారకులెవరో తెలుసుకుని వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ మేరకు ఇప్పటికే ఈ నకిలీ వార్తల పట్ల అప్రమత్తమయ్యామని అధికారులు తెలిపారు. విద్యార్థులు అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. దీనిపై ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మాట్లాడుతూ, 'సీబీఎస్‌ఈ పన్నెండో తరగతి అకౌంటెన్సీ పేపర్ లీక్ అయిందని ఇప్పటికే ఎన్నో ఫిర్యాదులు అందాయి. ఈ విషయంపై విచారణకు ఆదేశించాం. వాట్సాప్‌లో వచ్చిన ప్రశ్న పత్రం, సాధారణ ప్రశ్న పత్రం రెండు కాపీలు మా కార్యాలయానికి చేరాయి. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదు' అని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు విద్యా శాఖ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న సిసోడియా ఆదేశాలు జారీ చేశారు. బీఎస్‌సీ నిర్లక్ష్యం వల్ల కష్టపడి చదివే విద్యార్థులు ఆందోళనకు గురి కాకూడదని ఆయన ట్వీట్ చేశారు.

సీబీఎస్‌ఈ 12వ తరగతి ప్రశ్న పత్రం లీక్

సీబీఎస్‌ఈ 12వ తరగతి అకౌంటెన్సీ పరీక్ష ప్రశ్న పత్రం లీకైంది. సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్ వాట్సాప్ ద్వారా ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో తొలుత పేపర్ బయటకు వచ్చింది. అకౌంటెన్సీ పరీక్ష రెండో సెట్ ప్రశ్న పత్రంతో లీకైన పేపర్ మ్యాచ్ అవుతున్నట్లు సమాచారం. పేపర్ లీక్ ఎలా జరిగిందో గుర్తించేందుకు నిపుణులతో కూడిన కమిటీ దర్యాప్తు చేస్తోందని సీబీఎస్‌ఈ వెల్లడించింది. పేపర్ లీకైనట్లు తెలియగానే సీబీఎస్‌ఈ వెంటనే సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీంతో పరీక్ష రద్దు చేయాల్సిన అవసరముందా? అని అధికారులు పరిశీలిస్తున్నారు. గురువారం అకౌంటెన్సీ పరీక్ష కాగా బుధవారమే పేపర్ బయటకు వచ్చినట్లు తెలుస్తోంది.

యాక్సిడెంట్‌లో క్రింద పడి రక్తమోడుతుంటే

వీడియోలు తీసుకున్నారు!



• రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి • 20 నిమిషాల పాటు రోడ్డుపై రక్తమోడుతున్నా కరగని మనసులు • వీడియోలు తీసుకుని వెళ్లిన ప్రయాణికులు

బెంగళూరు : ప్రమాదం జరిగి కాలు నుజ్జునుజ్జయి రోడ్డుపై పడిన యువకుడు రక్షించవలసిందిగా ఆర్తనాదాలు చేస్తుంటే అందరూ వచ్చి వీడియో తీసుకుని వెళుతున్నారే తప్ప ఒక్కరంటే ఒక్కరు కూడా అతడికి సాయం చేసేందుకు ముందుకు రాలేదు. బెంగళూరులోని మైసూరు రోడ్డులో జరిగింది ఈ అమానుష ఘటన. రోడ్డుపై వెళుతున్న మదన్‌లాల్ (34)ని వేగంగా వచ్చిన ట్రక్కు ఢీకొట్టింది. ఓ కాలు నలిగిపోగా, మరో కాలు విరిగిపోయింది. రోడ్డుపై కుప్పకూలి సాయం కోసం అర్థిస్తున్న యువకుడిని ఒక్కరంటే ఒక్కరు కూడా పట్టించుకోలేదు. తీవ్ర రక్తస్రావమవుతున్నా ఒక్కరిలోనూ జాలి కలగలేదు. పైపెచ్చు దగ్గరికి వచ్చి వీడియోలు, ఫోటోలు తీసుకుని వెళ్లారు.

20 నిమిషాల పాటు మదన్‌లాల్ బాధతో విలవిల్లాడినా ఒక్కరి మనసూ కరగలేదు. చివరికి ఓ పోలీస్ కానిస్టేబుల్ స్పందించి అతడిని ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. ఆసుపత్రిలో బాధితుడి నుజ్జునుజ్జు అయిన కాలును తొలగించారు.

మోడీ పంపిన లేఖకు స్పందించిన నటి కాజల్ అగర్వాల్

• ప్రభుత్వ కార్యక్రమాలకు జేజేలు
• ప్రేమతో కూడిన మీ శుభాకాంక్షలకు ధన్యవాదాలు
• మహిళల సాధికారతకు సంపూర్ణ సహకారం అందిస్తా
• ట్విట్టర్లో స్పందించిన నటీమణి

హైదరాబాద్ : బహు భాషా నటి కాజల్ అగర్వాల్ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ తనకు పంపించిన శుభాకాంక్షల సందేశంపై స్పందించారు. 'ఎంతో సమాచారంతో కూడిన మీ లేఖకు, ప్రేమతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినందుకు ధన్యవాదాలు. భేటీ బచావో భేటీ పఢావో (బీబీబీపీ), జాతీయ పోషకాహార కార్యక్రమం (ఎన్ఎన్ఎం) ఫలితాల పట్ల నిజంగా అభినందిస్తున్నాను. మహిళా సాధికారతకు నా శాయశక్తుల సహకారం అందిస్తాను. ప్రభుత్వ బిల్లులు, పథకాలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి. అవి మన వ్యవస్థ నిర్వహణ మెరుగుపరచడంలో పెద్ద మార్పు తీసుకురాగలవని నమ్ముతున్నాను' అని కాజల్ అగర్వాల్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో శక్తి సామర్థ్యాలు చాటిన మహిళలను అభినందిస్తూ ప్రధాని మోడీ శుభాకాంక్షలను లేఖలో రూపంలో పంపించారు.




రేపిస్ట్‌కు లొంగిపోయి తరువాత కేసు పెట్టుకోవడం నయం... ప్రాణాలైనా దక్కుతాయి



బెంగళూరు : కర్నాటక మాజీ డీజీపీ సంగ్లియానా సంచలన వ్యాఖ్యలతో వివాదంలో చిక్కుకున్నారు. ఢిల్లీలో 16 ఏళ్ల యువతిపై అత్యంత పాశవికంగా జరిగిన అత్యాచారం, హత్య గుర్తు ఉండే ఉంటాయి. ఆమెనే నిర్భయగా పిలుచుకుంటున్నాం. తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై బాధితురాలి తల్లి ఆశాదేవి న్యాయస్థానాల్లో అలుపెరుగని పోరాటం చేశారు. ఆమెతో పాటు మరికొందరి సేవలను గుర్తిస్తూ బెంగళూరులో అవార్డుల ప్రదాన కార్యక్రమం ఒకటి జరిగింది. దీనికి సంగ్లియానా హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగానే ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నిర్భయ తల్లి ఆశాదేవి చక్కని శారీరక ఆకృతితో ఉన్నారంటూ సంగ్లియానా నోరు జారారు. ఆమె కుమార్తె ఎంత అందంగా ఉండేదో తాను ఇప్పుడు ఊహించుకుంటున్నానన్నారు. అలాగే, అత్యాచారాలపై మాట్లాడుతూ, 'మీరు పోరాడ లేకుంటే సరెండర్ అయిపోవాలి. తరువాత కేసు వేసుకోవాలి. ఆ విధంగానే మనం సురక్షితంగా బయటపడగలం, ప్రాణాలను కాపాడుకోగలం' అని సంగ్లియానా సూచించారు. ఈ వ్యాఖ్యలతో కార్యక్రమానికి హాజరైన వారు షాక్‌కు గురయ్యారు. ఈ మేరకు 'బెంగళూరు మిర్రర్' ఓ కథనాన్ని ప్రచురించింది.

తమిళనాడులో మరో కొత్త పార్టీ

అమ్మ మక్కళ్ మున్నేట్ర కళగం



మదురై : తమిళనాడులో మరో కొత్త పార్టీ అవతరించింది. అన్నా డీఎంకే సీనియర్ నాయకుడు టీటీవీ దినకరన్ ఆ పార్టీతో తెగతెంపులు చేసుకున్నారు. 'అమ్మ మక్కళ్ మున్నేట్ర కళగం' పేరుతో సొంత పార్టీ ఏర్పాటు చేశారు. మదురైలో గురువారం జరిగిన సభలో ఈ మేరకు ప్రకటించారు. ఎంజీ రామచంద్రన్, జయలలిత, శశికళ ఫోటోలకు పార్టీ బ్యానర్‌పై చోటు కల్పించారు. దివంగత జయలలిత మరణంతో ఖాళీ అయిన ఆర్కే నగర్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికల్లో ఇటీవలే దినకరన్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. తన పార్టీలో అమ్మ పేరు చేర్చడం ద్వారా ఆయన వ్యూహాత్మకంగా అడుగు వేశారు. కొత్త పార్టీ, జెండాతో వచ్చే అన్ని ఎన్నికల్లోనూ తాము విజయం సాధిస్తామని దినకరన్ ధీమా వ్యక్తం చేశారు. రెండు ఆకుల గుర్తు సాధించుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయని ఆయన చెప్పారు. అప్పటి వరకు కుక్కర్ గుర్తుపైనే పోటీ చేస్తామని దినకరన్ ప్రకటించారు.

కాంగ్రెస్‌తో సంబంధాలు బాగున్నాయి

• బీఎస్పీ, ఎస్పీ చీఫ్‌ల తొలి భేటీ • యూపీ ఎన్నికల్లో ఉమ్మడి విజయమే భేటీకి ఆధారం • బీఎస్పీ మద్దతు వల్లే రెండు లోక్ సభ స్థానాల్లో ఎస్పీ విజయం • మాయావతికి అఖిలేష్ అభినందనలు



లక్నో : ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ (ఈవీఎం)లో సమస్యలు తలెత్తకపోయి ఉంటే ఇంకా ఎక్కువ మెజారిటీ వోట్లను పొందగలిగే వాళ్లమని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన లక్నోలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'ఈవీఎంలు సక్రమంగా పని చేసి ఉంటే ఎస్పీ అభ్యర్థులు మరిన్ని వోట్లను గెలుచుకునే వారు. కొన్ని ఈవీఎంలలో ముందుగానే వోట్లు వేశారు. ఈవీఎం యంత్రాల ద్వారా కాకుండా బ్యాలట్ పేపర్ల ద్వారా వోటింగ్ నిర్వహిస్తే బాగుంటుంది. అప్పుడు ప్రజలు వోట్ల ద్వారా తమ ఆగ్రహాన్ని చూపించగలుగుతారు' అని అఖిలేశ్ పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్‌తో పొత్తు గురించి మీడియా ప్రతినిధులు అఖిలేశ్‌ను అడగగా ఆ పార్టీతో సత్సంబంధాలనే కలిగి ఉన్నట్లు తెలిపారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఎస్పీ కాంగ్రెస్ కలిసే పోటీ చేస్తాయనే దానిపై వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. 'భవిష్యత్ ఎలా ఉంటుందనేది ఎవరికీ తెలియదు. దాని గురించి ఇప్పుడేమీ మాట్లాడను. కాంగ్రెస్‌తో మా సంబంధాలు బాగున్నాయి' అని ఆయన చెప్పారు. బుధవారం వెలువడిన గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో ఎస్పీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే.

అఖిలేష్ కోసం మెర్సిడెస్ బెంజ్ కారు పంపిన మాయావతి

బీజేపీపై వ్యతిరేకత, పోరాటం ఈ రెండు అంశాలు ఉత్తర ప్రదేశ్‌లో చిరకాల ప్రత్యర్థులైన ఎస్పీ, బీఎస్పీలను ఏకం చేశాయి. ఫలితంగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఖాళీ చేసిన గోరఖ్‌పూర్, ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ఖాళీ చేసిన ఫూల్పూర్ లోక్ సభ స్థానాల ఉప ఎన్నికల్లో ఎస్పీ ఘన విజయం సాధించింది. ఇక్కడ ఎస్పీ అభ్యర్థులకు బీఎస్పీ మద్దతు పలకడమే బీజేపీ ఓటమికి దారి తీసింది. ఈ విజయం బీఎస్పీ అధినేత్రి మాయావతి, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌లకు ఎంతో ఉత్సాహాన్ని, నైతిక స్థైర్యాన్ని ఇచ్చాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే, బుధవారం రెండు లోక్ సభ ఉప ఎన్నికల ఫలితాల తరువాత మాయావతి స్వయంగా మెర్సిడెస్ బెంజ్ కారును అఖిలేష్‌కు పంపగా, ఆ కారులో అఖిలేష్ ఆమె నివాసానికి వెళ్లి భేటీ కావడం ఆసక్తికరం.



ఇది అప్పటికప్పుడు చోటు చేసుకున్న పరిణామం. ఫలితాల అనంతరం అఖిలేష్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగానే బీఎస్పీకి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బీఎస్పీ సీనియర్ నాయకుడు ఒకరు అఖిలేష్‌కు కాల్ చేసి శుభకాంక్షలు తెలిపారు. మాయావతి మీతో భేటీ అవ్వాలనుకుంటున్నట్టు చెప్పారు. దాంతో అఖిలేష్ బీఎస్పీ అధినేత్రితో ఫోన్‌లో మాట్లాడి కలుస్తానని చెప్పడం, ఆమె కారు పంపడం జరిగిపోయాయి. సాయంత్రం 7 గంటల సమయంలో ఇద్దరు అగ్ర నేతల సమావేశం గంట సేపు జరిగింది.

నటుడు కార్తీక్‌పై దాడి : తప్పుడు కేసే

బెంగళూరు : కన్నడ నటుడు విక్రమ్ కార్తీక్ తనపై దాడి జరిగినట్టు తప్పుడు దోపిడీ కేసు పెట్టి, పోలీసులను తప్పుదారి పట్టించారని పోలీసులు తేల్చారు. కార్తీక్ పెట్టిన కేసుపై విచారణ జరిపిన పోలీసులు వివరాలను వెల్లడిస్తూ, బసవేశ్వర నగర్‌లో నివసిస్తున్న ఆయన తనపై ఆరుగురు దాడి చేశారని ఫిర్యాదు ఇవ్వడంతో విచారించామని తెలిపారు. కార్తీక్ తన కారును అతి వేగంతో నడిపిస్తూ, రోడ్డు పక్కనే నిలిపి ఉన్న మరో కారును ఢీకొట్టాడని, సదరు వాహనం యజమాని కార్తీక్‌ను నిలువరిస్తే కారుకు అయ్యే మరమ్మతు డబ్బులు తాను ఇస్తానని చెప్పాడని పోలీసులు తెలిపారు. డబ్బు తెచ్చేంత వరకూ కారును, మొబైల్ ఫోన్‌నూ ష్యూరిటీగా ఉంచుకోవాలని నమ్మబలికి, వాటిని ఇచ్చి వెళ్లాడని, ఆపై స్టేషన్‌కు వచ్చి తనపై దాడి జరిగినట్టు తప్పుడు కేసు పెట్టాడని తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేయనున్నట్టు అధికారులు వెల్లడించారు.

నటుడు కార్తీక్ పై దాడి: తీవ్ర గాయాలు

తొలి వార్తల ప్రకారం, బుధవారం అర్ధరాత్రి కన్నడ హీరో విక్రమ్ కార్తీక్‌పై గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. ఈ దాడిలో ఆయన తలకు, చెవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయమై పోలీసులకు కార్తీక్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని అధికారులు తెలిపారు.

కరాటే నుంచి జిమ్నాస్టిక్స్ వైపు : అరుణ



న్యూఢిల్లీ : ఐదేళ్ల వయసులో కరాటేలో అడుగు పెట్టిన అరుణ మూడేళ్లపాటు అదే క్రీడలో కొనసాగింది. ఈ దశలో అరుణ శరీరాకృతి జిమ్నాస్టిక్స్‌కు అనువుగా ఉందని ఆమె కరాటే మాస్టర్ సలహా ఇచ్చారు. దాంతో ఆమె కరాటేను వదిలి జిమ్నాస్టిక్స్ వైపు మళ్లింది. హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో కోచ్ బ్రిజ్ కిశోర్ వద్ద పదేళ్లుగా శిక్షణ పొందుతోన్న అరుణ ఒక్కో అడుగు ముందుకేస్తూ నేడు అంతర్జాతీయ జిమ్నాస్ట్‌గా ఎదిగింది. ఇప్పుడు ప్రపంచకప్‌లో అరుణారెడ్డి ప్రదర్శనకు సంబంధించి వీడియో వెలుగులోకి వచ్చింది. ఇటీవల జరిగిన ప్రతిష్ఠాత్మక ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ టోర్నమెంట్‌లో తెలుగమ్మాయి బుద్దా అరుణ రెడ్డి కొత్త చరిత్ర లిఖించిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన ఈ మెగా ఈవెంట్‌లో అరుణ మహిళల వాల్ట్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించింది. తద్వారా ప్రపంచకప్ చరిత్రలో పతకం నెగ్గిన తొలి భారతీయ జిమ్నాస్ట్‌గా ఈ హైదరాబాద్ అమ్మాయి రికార్డు నెలకొల్పింది. కాంస్య పతకం సాధించే వరకూ ప్రపంచానికి పెద్దగా పరిచయం లేని అరుణారెడ్డి ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది.

రెండో వన్డేలోనూ భారత్ ఓటమి

2-0తో సిరీస్ కైవసం చేసుకున్న ఆసీస్



వడోదర : మరో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత మహిళల జట్టు సిరీస్ చేజార్చుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-ఆసీస్ మధ్య ఈ రో జు రెండో వన్డే జరిగింది. ఈ వన్డేలో భారత్ 60పరుగుల తేడాతో ఓటమి పాలవ్వడంతో పాటు సిరీస్‌పై ఆశలు నిలుపుకోలేకపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ఓపెన ర్లు శుభారంభాన్ని ఇచ్చారు. ఓపెనర్ బోల్టన్(84), పెర్రి(70, నాటౌట్), మూ నీ(56) రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసింది. భారత బౌలర్ ఏక్తా బిస్త్‌కు 3, పూనమ్ యాదవ్‌కు 2 వికెట్లు దక్కాయి. ఆ తర్వాత 288 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ తడబడింది. 88 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయిన భారత్ ఆ తర్వాత స్వల్ప వ్యవధిలోనే వికెట్లు కోల్పోతూ వచ్చింది. ఓపెనర్ స్మృతి మంధాన(67) తప్ప మిగతా వారెవ్వరూ ఆశించిన స్థాయిలో రాణించలేకపో యారు. ఫిట్‌నెస్ సాధించి తిరిగి జట్టులోకి వచ్చిన మిథాలీ రాజ్(15) కూడా నిరాశ పరిచింది. ఆసీస్ బౌలర్ల ధాటికి భారత్ విలవిల్లాడింది. 49.2 ఓవర్లలో 227 పరుగులకే భారత్ కుప్పకూలింది. దీంతో 60 పరుగుల తేడాతో విజయం సాధించిన ఆసీస్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును బోల్టన్ అందుకుంది. ఇక సిరీస్‌లో నామ మాత్రమైన మూడో వన్డే ఆదివారం జరగనుంది.

*భారత్ లక్ష్యం **288***

భారత మహిళల జట్టుతో జరుగుతోన్న రెండో వన్డే లో ఆసీస్ 288 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మూడు వన్డేల సిరీస్‌లో భా గంగా ఈ రోజు ఇరు జట్ల మధ్య రెండో వన్డే జరుగు తోంది. టాస్ గెలిచిన భార త్ తొలుత ఆసీస్‌ను బ్యాటింగ్ కు ఆహ్వానించిం ది. ఓపెనర్లు బోల్టన్-హీలీ ఆసీస్‌కు శుభారంభాన్ని ఇచ్చారు. 13వ ఓవర్లో వీరి జోడీని పూనమ్ యాదవ్ విడగొట్టింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన లానింగ్ ఆశించిన స్థాయిలో రాణించలేదు. మరోవైపు దూకుడుగా ఆడుతోన్న బోల్టన్ అర్ధశతకం సాధిం చింది. ఆ తర్వాత మరింత దూకుడు పెంచిన బోల్టన్(84)ఏక్తా బిస్త్ బౌలిం గ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగింది. ఆ తర్వాత వచ్చిన పెర్రీ, మూనీ వికెట్ల మధ్య పరుగులు తీస్తూ స్కోరు బోర్డును కదిలించారు. ఈ క్రమంలో ఇద్దరూ అర్ధశతకాలు పూర్తి చేశారు. దీంతో ఆ జట్టు భారీ స్కోరు దిశగా సాగింది. నిర్ణీత 50 ఓవర్లలో ఆసీస్ 9 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. భారత బౌలర్లు శిఖా పాండే 3, పూనమ్ యాదవ్ 2, ఏక్తా బిస్త్, హర్మన్‌ప్రీత్ కౌర్‌కు చెరో వికెట్ దక్కాయి. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఈ వన్డేలో భారత్ తప్పనిసరిగా విజయం సాధించాలి. తొలి వన్డేలో ఆసీస్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే.



సుందర్ మాయ చేశాడు: రోహిత్ శర్మ

కొలంబో : యువ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌పై రోహిత్ శర్మ ప్రశంసల వర్షం కురిపించాడు. ముక్కోణపు టోర్నీలో భాగంగా బుధవారం భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సుందర్ 22 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం రోహిత్ శర్మ మాట్లాడుతూ.. వాషింగ్టన్ సుందర్ స్పిన్‌తో మాయ చేసి భారత్‌కు విజయాన్ని అందించాడు. కొత్త బంతితో బౌలింగ్ చేయడం స్పిన్నర్లకు అంత సులువు కాదు. కానీ, సుందర్ కొత్త బంతితో రాణించాడు. అతనికి బౌలింగ్‌కు పిలిచే ముందు నేను కొంత ఆందోళన చెందాను. అయితే తన వ్యూహాలను సరిగ్గా అమలు చేసి విజయం సాధించాడు. ఫీల్డింగ్ ఎలా సెట్ చేసుకోవాలో బౌలర్‌కు తెలుసు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌ల్లోనూ అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడు. సుందర్‌తో పాటు మిగతా బౌలర్లు కూడా తమ ప్రణాళికలను బాగా అమలు చేశారు అని చెప్పాడు రోహిత్. ఈ పిచ్‌పై త్వరగా పరుగులు చేయడం సాధ్యం కాదు. అందుకే మైదానంలో కాస్త నిలదొక్కుకున్న తర్వాత పరుగులు రాబట్టాలనుకున్నాను. అలాగే చేశాను అని తెలిపాడు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సొంతం చేసుకున్న రోహిత్ శర్మ. సిరీస్‌లో భాగంగా శుక్రవారం శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో ఎవరు విజయం సాధిస్తే వారు ఆదివారం భారత్‌తో జరిగే ఫైనల్‌లో తలపడతారు.

ముందే పెళ్లయ్యిందని చెప్పలేదు : షమి



కోల్‌కతా : టీమిండియా పేసర్ మహమ్మద్ షమి, ఆయన భార్య హసీన్ జహాన్ గురించి రోజుకో కొత్త వార్త బయటకు వస్తూనే ఉంది. షమిపై నిత్యం హసీన్ సంచలన వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో షమి స్పందించాడు. హసీన్‌కు ముందే మరో వ్యక్తితో పెళ్లి అయిన విషయాన్ని తన వద్ద దాచిందని తెలిపాడు. నేను హసీన్‌ను పెళ్లి చేసుకునేటప్పటికే ఆమెకు మరొకరితో పెళ్లి అయ్యింది. అప్పటికే ఇద్దరు ఆడ పిల్లలు కూడా ఉన్నారు. కానీ, ఈ విషయం నా దగ్గర దాచి పెట్టింది. ఈ పిల్లలు ఎవరు అని నేను అడిగితే.. చనిపోయిన తన సోదరి పిల్లలు అని చెప్పింది. గుడ్డిగా నమ్మిన నేను హసీన్‌ను పెళ్లి చేసుకున్నాను. ఆ తర్వాత కొంత కాలానికి హసీన్ అసలు విషయం చెప్పింది. అప్పటికే తనకు షఫీయుద్దీన్ అనే వ్యక్తితో పెళ్లి అయ్యిందని, ఆ పిల్లలు తన పిల్లలే అంది. నేను షాక్‌కు గురయ్యాను అని షమి తెలిపాడు. 2002లో హసీన్.. షఫీయుద్దీన్ అనే వ్యక్తిని పెళ్లాడింది. ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత విభేదాలు తలెత్తడంతో 2010లో అతనితో విడిపోయింది. 2012లో షమికి హసీన్‌తో పరిచయమైంది. ఆ తర్వాత 2014లో వీరిద్దరూ పెళ్లి చేసుకోగా ప్రస్తుతం వీరికొక పాప. హసీన్ ఫిర్యాదు మేరకు గృహహింస, హత్యాయత్నం కింద షమిపై కేసులు నమోదు చేసిన కోల్‌కతా పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించిన సంగతి తెలిసిందే.

తప్పు చేసినట్లు తేలితే ఉరి తీయండి

బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం చేపట్టిన విచారణలో నాది తప్పు అని తేలితే నన్ను ఉరి తీయండి అంటూ గద్గద స్వరంతో చెప్పాడు టీమిండియా పేసర్ మహమ్మద్ షమి. ఒక మ్యాచ్‌ను ఫిక్స్ చేసేందుకు ఒక పాకిస్థాన్ అమ్మాయి ద్వారా షమి డబ్బు తీసుకున్నట్లు షమి భార్య హసీన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై దృష్టి సారించిన బీసీసీఐ పాలకుల కమిటీ ఈ ఆరోపణలపై విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం చీఫ్ నీరజ్ కుమార్‌ను ఆదేశించింది. దీనిపై తాజాగా స్పందించిన షమి భారత క్రికెట్ బోర్డు నా వార్షిక కాంట్రాక్టును రద్దు చేసింది. నేను ఎలాంటి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడలేదు. ఇన్నాళ్లు నా గేమ్‌ను ఎలాంటి ఒత్తిడి లేకుండా ఎంతో నిజాయితీగా ఆడాను. బీసీసీఐ చేపట్టిన విచారణలో నాది తప్పు అని తేలితే నన్ను ఉరితీయండి అని షమి అన్నాడు.

మ్యాచ్ మధ్యలో బంతులు విసురుకున్నారు

దుబాయ్ : పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పరుగుల వరద పారడం, రికార్డుల మీద రికార్డులు బద్దలై వార్తల్లో నిలవాల్సింది పోయి మైదానంలో ఆటగాళ్ల మధ్య చోటు చేసుకుంటున్న సంఘటనలతో ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. ఇటీవల అఫ్రిది ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను ఔట్ చేసి పెవిలియన్ అటు అంటూ చూపించి విమర్శలు ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత ట్విటర్ ద్వారా క్షమాపణలు కోరాడు. తాజాగా ఒకే జట్టు ఆటగాళ్లు కోపంతో ఒకరిపై ఒకరు బంతులు విసురుకోవడం ఇప్పుడు అభిమానుల మధ్య పెద్ద చర్చగా మారింది. టోర్నీలో భాగంగా బుధవారం క్వెట్టా గ్లాడియేటర్స్-లాహోర్ క్వాలాండర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆసక్తికరమైన సన్నివేశం చోటు చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన లాహోర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 186 పరుగులు చేసింది. అనంతరం క్వెట్టా బ్యాటింగ్ ప్రారంభించింది. 18 ఓవర్లు ముగిసే సరికి ఆ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. విజయానికి ఇంకా కావాల్సిన పరుగులు 34. ఇంకా రెండు ఓవర్లు మిగిలి ఉన్నాయి. 19వ ఓవర్ వేసేందుకు సోహైల్ ఖాన్ బంతని అందుకున్నాడు. తొలి బంతి వైడ్ కారణంగా ప్రత్యర్థి జట్టుకు ఒక పరుగు వచ్చేసింది. ఆ తర్వాత మూడు బంతులు వేసిన సోహైల్ నాలుగో బంతి కోసం ఫీల్డింగ్‌లో మార్పులు చేశాడు. ఈ క్రమంలో బౌండరీ లైన్ వద్ద ఉన్న యాసిర్ షాకు ఏదో సూచించాడు సోహైల్. ఆ క్రమంలో ఏం జరిగిందో తెలియదు గానీ సోహైల్ కోపంతో యాసిర్ వైపు బంతిని బలంగా విసిరాడు. అదృష్టవశాత్తూ అది ఆటగాడికి తగలలేదు. కానీ, యాసిర్‌కు పట్టరాని కోపం రావడంతో తిరిగి సోహైల్ వైపు బలంగా బంతిని విసిరాడు. ఇంతలో సహచర ఆటగాళ్లు సర్ది చెప్పడంతో యథావిధిగా ఆట కొనసాగింది. ఈ మ్యాచ్‌లో లాహోర్ జట్టు 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే, మైదానంలో ఒకే జట్టుకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు ఒకరిపై ఒకరు బంతులు విసురుకోవడానికి సంబంధించిన వీడియో మాత్రం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఆటగాళ్లలో క్రీడా స్ఫూర్తి లేదు.

ఆఖరు లీగ్ మ్యాచ్ కోసం జట్టులోకి షకిబ్ రాక!

కొలంబో : జనవరిలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో చేతి వేలికి గాయం కావడంతో బంగ్లాదేశ్ కెప్టెన్ షకిబ్ అల్ హసన్ ప్రస్తుతం జరుగుతున్న నిదహాస్ ట్రోఫీకి దూరమైన సంగతి తెలిసిందే. షకిబ్ గైర్హాజరుతో బంగ్లాదేశ్ మంచి కెప్టెన్‌తో పాటు, కీలక ఆల్‌రౌండర్‌ను కోల్పోయినట్లయింది. ప్రస్తుతం జరుగుతున్న నిదహాస్ ట్రోఫీలో ఓ మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంకను ఓడించినా, భారత్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ బంగ్లాదేశ్ ఓటమిపాలైంది. ముఖ్యంగా బుధవారం భారత్‌తో జరిగిన రెండో టీ20లో ఓడిపోవడంతో బంగ్లాదేశ్‌కు ఫైనల్ అవకాశాలు సంక్లిష్టమయ్యాయి. దీంతో బంగ్లాదేశ్ ఫైనల్‌కు చేరాలంటే శుక్రవారం శ్రీలంకతో జరిగే మ్యాచ్ తప్పక గెలవాల్సిందే. ఇప్పటివరకూ జరిగిన మ్యాచ్‌లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ కీలక ఇన్నింగ్స్ ఆడినా, ఆ జట్టుకు బౌలర్ల నుంచి అందిన సహకారం అంతంత మాత్రమే. వికెట్‌కీపర్ ముష్ఫికర్ రహీం చివరి రెండు మ్యాచ్‌లలో పోరాడినా, బౌలర్లు మాత్రం వికెట్లు తీయడంలో పూర్తిగా విఫలమయ్యారు. మరోవైపు షకిబ్ లేకపోవడంతో కెప్టెన్ బాధ్యతలు చేపట్టిన మహ్మదుల్లా కూడా అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. దీంతో బంగ్లాదేశ్ ఫైనల్ ఆశలు సజీవంగా ఉండా లంటే కచ్చితంగా ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ అవస రం జట్టుకు ఎంతో ఉందని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు భావించింది. ఈ క్రమంలో చేతివేలి గాయానికి శస్త్రచికిత్స పూర్తి చేసుకున్న షకిబ్ లీగ్‌లో చివరి మ్యాచ్‌కు జట్టులో చేరనున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. సాధ్యమైనంత మేరకు షకిబ్ గురువారం సాయంత్రంలోగా కొలంబో చేరుకునే అవకాశం ఉన్నట్లు బీసీబీ తెలిపింది. మరి ఆల్‌రౌండర్‌గా, సారథిగా షకిబ్ వచ్చి బంగ్లాదేశ్‌ను ఫైనల్‌కు చేర్చుతాడో, లేదో ఎదురుచూడాల్సిందే.



పదో తరగతిల్లో కోహ్లి గురించి అడిగారు



కోల్‌కతా : పదో తరగతి పరీక్షల్లో భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లి గురించి అడిగారట. ఔనండి. ఇది నిజం. ఇంతకీ ఎక్కడ అంటే పశ్చిమ బంగాలో. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. అందులో విరాట్ కోహ్లి గురించి రాయండి అని ఓ ప్రశ్న కనిపించిందట. అంతే, ఇక విద్యార్థుల ఆనందానికి అవధుల్లేవు. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతూ, ప్రతి రోజూ మాట్లాడుకునే కోహ్లి గురించి రాయమంటే ఎవరికి మాత్రం తెలియకుండా ఉంటుంది చెప్పండి. ప్రశ్నపత్రంలో కోహ్లిపై ప్రశ్న చూడగానే ఎంతో సంతోషం కలిగింది. ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా నాకు కోహ్లి గు రించి తెలిసిందంతా టకటకా రాసేశాను. ఇది పది మార్కుల ప్రశ్న. పదికి పది వచ్చేస్తాయి అని పట్టరాని సంతోషంతో చెబుతున్నాడు అలీ. అసలు కోహ్లి గురించి ప్రశ్న అడుగుతారని నేను ఊహించలేదు. అతను నా ఐడల్ అని మరో విద్యార్థి షమీ మ్ అక్తర్ తెలిపాడు. కోహ్లి గురించి పరీక్షల్లో అడగడం బాగుంది. ఇలాంటి ఆలోచన లకు మనం మద్దతు ఇవ్వాలి. భవిష్యత్తులో కూడా ఇలా క్రీడాకారుల మీద ప్రశ్నలు అడిగేలా చర్యలు తీసుకోవాలి అంటున్నాడు భారత మాజీ క్రికెటర్, లక్ష్మి రతన్ శుక్లా. ప్రస్తుతం ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకున్న కోహ్లి తన విలువైన సమయాన్ని కుటుంబసభ్యులతో గడుపుతున్న సంగతి తెలిసిందే. తిరిగి ఐపీఎల్‌లోనే మనం కోహ్లి బ్యాటింగ్‌ను చూడగలం. ఏప్రిల్ 7నుంచి ఈ ఏడాది ఐపీ ఎల్ సీజన్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

ఐపీఎల్ ప్రచార గీతం వచ్చేసింది

ముంబయి : అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తోన్న ఈ ఏడాది ఐపీఎల్ ప్రచార గీతాన్ని సోమవారం నిర్వాహకులు ఆవిష్కరించారు. బెస్ట్ వర్సెస్ బెస్ట్ పేరుతో విడుదలైన ఈ గీతం సామాజిక మాధ్యమాల్లో దూసుకుపోతోంది. ముంబయిలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ పాటను విడుదల చేశారు. ఏటా టోర్నీ ప్రారంభానికి ముందు విడుదలయ్యే ఈ ప్రచార గీతానికి అభిమానుల్లో విశేష ఆదరణ ఉన్న విషయం తెలిసిందే. 1957లో సూపర్ డూపర్ హిట్ అయిన బాలీవుడ్ సినిమా నయాదౌర్ సినిమాలోని యే దేశ్ హై వీర్ జవానో క పాటను స్ఫూర్తిగా తీసుకుని ఐపీఎల్ ప్రచార గీతాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పాటను హిందీ, తమిళ్, బెంగాలీ, కన్నడ, తెలుగు భాషల్లో విడుదల చేశారు. దక్షిణాఫ్రికాకు చెందిన ఫిల్మ్ మేకర్ డాన్ మేస్, ముంబయికి చెందిన మ్యూజిక్ డైరెక్టర్ రాజీవ్ వీ భల్లా, ప్రముఖ వాయిద్య కారుడు సిద్ధార్థ్ బస్రూర్ ఈ గీతానికి పని చేశారు. విడుదలైన 12గంటల్లోపే ఈ ప్రచార గీతాన్ని 2 కోట్లకు పైగా వీక్షించారు. ఐపీఎల్ ఫ్రాంఛైజీలు, ఆటగాళ్లు ఈ గీతాన్ని అభిమానులతో పంచుకుంటున్నారు. ఇందులో ధోనీ కూడా ఉన్నాడు. రెండేళ్ల నిషేధం ఎదుర్కొని చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తిరిగి ఈ ఏడాది టోర్నీలో ఆడుతున్న సంగతి తెలిసిందే. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఈ ప్రచార గీతాన్ని చూసేయ్యండి.

'హోదా'పై ఏం చెబుదాం



- అయోమయంలో ఏపీ బీజేపీ నేతలు
- పార్టీ సిద్ధాంతానికి కట్టుబడాలా?
- ఏపీ ప్రయోజనాలకు విలువ ఇవ్వాలా?
- ప్రజల్లోకి ఎలా వెళ్లాలన్న ఆలోజనలో బిజేపీ నేతలు
- కేంద్రం సూచనాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయం

హైదరాబాద్,సూర్యబ్యూరో: కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడి నుండి ఆంధ్ర ప్రదేశ్‌లో రాజకీయలు మలుపుతిరిగాయి. అన్ని పార్టీలు ముక్త కంఠంతో ఏపీ కి అన్యాయం జరిగిందని ధర్నాలు, నిరసనలకు దిగారు. ఈనేపద్యంలో ఏపీ బీజేపీ నేతలు మాత్రం కేంద్రప్రభుత్వం ఏపీకి న్యాయం చేసిందని చెబుతూ టీడీపీ ప్రభుత్వంపై విమర్శలకు దిగారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో భాగస్వాములుగా ఉన్న టీడీపీ బీజేపీలు తమ తమ మంత్రుల చేత రాజీనామాలు చేయించారు. ప్రత్యేక హోదా కోసం చంద్రబాబు ఆదేశాలతో టీడీపీ ఎంపీలకు పార్లమెంటులో గత వారం రోజులుగా నిరసనలు ధర్నాలు చేపట్టారు. దీంతో ప్రత్యేక హోదా ప్రజల్లో సెంటుమెంటుగా మారడంతో ఏపీ బీజేపీ నేతలు అయోమయంలో పడ్డారు. ప్రజల్లో ప్రత్యేక హోదా కావాలని బలంగా ఏర్పడంతో ఏపీ బీజేపీ నేతలు ప్రజల్లోకి ఏలా వెల్లాలి అంటూ ఇరకాటంలో పడినట్లు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని బీజేపీ నేతల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా మారింది. రాష్ట్రం మొత్తం ఒకవైపు ఉంటే వారు మాత్రం మరోవైపు ఉంటూ ప్రజాగ్రహానికి గురవుతున్నారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేసి రాష్ట్రానికి న్యాయం చేయాల్సిందిగా ప్రతిపక్షాలు సహా మేధావులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తుంటే తాము మాత్రం ఏపీకి ఇవ్వాల్సినవన్నీ ఇచ్చేశామని చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసినా తమను ఎంతవరకు నమ్ముతారని బీజేపీ నేతలు అంతర్మథనం చెందుతున్నట్లు సమాచారం. పొరుగు రాష్ట్రం తెలంగాణ కూడా ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, హామీలను నెరవేర్చాలని చెబుతుండడంతో బీజేపీ నేతలకు ఏం మాట్లాడాలో పాలుపోవడం లేదు. ఇప్పటి వరకు సినిమాలకే పరిమితమైన చిత్ర పరిశ్రమ కూడా ఏపీపై కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడుతోంది. బహిరంగ విమర్శలు చేస్తూ కేంద్రం తీరును తప్పుపడుతున్నారు. ఏపీకి చాలా ఇచ్చాం అని బీజేపీ నేతలు చెబుతున్నా వారి వాదన నిలబడడం లేదు. చట్టంలో పెట్టినవి, ఇస్తామని హామీ ఇచ్చిన వాటినే అడుగుతున్నామని టీడీపీ ప్రభుత్వం వాదిస్తోంది. ప్రత్యేక హోదాను పక్కనపెట్టి ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పినా ఇప్పటి వరకు రూపాయి ప్రయోజనం కూడా కలగలేదన్న టీడీపీ వాదన ప్రజల్లో కి బలంగా వెళ్లిపోయింది. ఈ విషయం వారికి కూడా తెలుసు కాబట్టే రాజధాని నిర్మాణానికి రూ.2500 కోట్లు ఇచ్చాం అని చెప్పడానికే పరిమితమవుతున్నారు. విభజన చట్టంలో పేర్కొన్న ఇతర హామీల గురించి మాట్లాడే ధైర్యం చేయలేకపోతున్నారు. అందరూ ఒకేసారి బీజేపీని దుమ్మెత్తి పోస్తుండడంతో ఏపీ బీజేపీ నేతల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. కేంద్రం ఎంతో చేసిందని నిన్నమొన్నటి వరకు టీడీపీపై దుమ్మెత్తి పోసిన ఏపీ బీజేపీ నేతలు నేడు తమ వాదనను సమర్థించుకోలేక అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అధిష్ఠానం వైఖరిని సమర్థించుకోలేక సతమతమవుతున్నారు. ఈనెల 7న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నుంచి సానుకూల ప్రకటన వెలువడుతుందని అందరూ భావించగా గతంలో చెప్పిన దానినే మళ్లీ చెప్పడంతో బీజేపీ నేతలకు మింగుడుపడలేదు. దీంతో పార్టీ సిద్ధాంతానికి, రాష్ట్ర ప్రయోజనాలకు మధ్య బీజేపీ నేతలు నలిగిపోతున్నట్లు అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రజా వ్యతిరేకతను అధిగమించి వారికి చేరువయ్యేందుకు ఉన్న మార్గాలను అన్వేషించాలంటూ బీజేపీ అధిష్ఠానం నుంచి కబురు అందినట్టు తెలుస్తోంది. దీంతో, ఏపీ బీజేపీ నేతలు విజయవాడలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రజల్లోకి వెళ్లి ఏం చెప్పాలి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. ఎంత చెప్పిన ప్రజలు నమ్మేపరిస్థితి లేదు అంటున్నారు. ఎందుకంటే ప్రత్యేక హోదా ఐదు కాదు, పదిసంవత్సరాలు కావాలంటూ వెంకయ్య నాయుడు ఆరోజు రాజ్య సభలో డిమాండ్ చేశారు. ఆరోజులు చెప్పిన మాటలు ఏమైయాయి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేక హోదా ఇస్తామన్నారు ఇవ్వండి లేక పోతే రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం తప్పదన్న ఆంధ్రప్రదేశ్ ప్రజానీయకం.







PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO 8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.